సాధన గ్రంథ మండలి - 80.

శ్రీ మహాత్రిపురసుందర్యై నమః

అమ్మతో ముచ్చటలు

కూర్పరి :

శ్రీ శ్రియానందనాథాపరనాముఁడు

ఈశ్వర సత్యనారాయణశర్మ

శ్రీకాకుళము.

ప్రకాశకులు :

సాధన గ్రంథ మండలి, తెనాలి.

 1960 [వెల రు. 1-

తొలి కూర్పు

* *
*

జానకిరాం ప్రెస్, తెనాలి.

పీఠిక

ఏతత్కృతికర్త శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారిని నేను స్వయముగా నెఱుఁగను. వారు శ్రీకాకుళమువారు, నేను నెల్లూరువాఁడను. మా యిర్వుర నడుమ 500 మైళ్లదూరము గలదు. దేశముంబట్టియేగాక, యోగ్యతంబట్టియు నటులే యంతరము గలదని నా నమ్మకము. వారు పాదుకాంతదీక్షఁ గొన్న శాక్తవిద్యాధురంధరులు. నేనో, శుద్ధాద్వైత విద్యాతత్పరుఁడనయ్యుఁ జాపలమున సౌందర్యలహరిం దెనిఁగింప దొరకొన్న సామాన్యుఁడను, వారు నా తెనిఁగింపును, నేను వారి 'సౌందర్యలహరి' తెనిఁగింపును ఒక నెలనాఁడు చూచుటయే మా సౌహృదయమునకు మూలము. ఈపాటి పరిచయమునకే వారు పరితుష్టులై యీ త్రిశతికి (తొలి కూర్పు) నన్నుఁ దొలిపలుకు వ్రాయుమని నిర్దేశించుట వారి యౌదార్య విశేషమే.

2. అదేమి చిత్రమో, నేను తొలుదొల్త నాంధ్రీకరించిన "లక్ష్మీశృంగార కుసుమమంజరి" యు యీ సంప్రదాయమునకుఁ జేరిన మహావిద్యానిధిదే. వారి దీక్షానామము 'పరిపూర్ణానందనాథుడు'. ఇఁక వీరో శ్రీ శ్రియానందనాథులు. ఈ ఆనందనాథసంప్రదాయము అత్యంత మాననీయమని నా మిత్రులు బ్రహ్మీభూతులు శ్రీమచ్చిదానందనాథులను దీక్షానామముగల శ్రీ చివుకుల వేంకటశాస్త్రిగారు పలుమారు చెప్పఁగా వింటిని.

3. "అమ్మతో ముచ్చటలు" అను పేరనే విశేషము గలదు. శ్రీదేవి యొక్క వివతంసునకుఁ బ్రత్యేకమేమో?

"(శ్రీ) మాతృసన్నిధానమును గల్పించుకొని యొక భక్తుండు వ్రాసిన పద్యము"లని వారన్నను, దేవినిరంతరము ధ్యానగోచర యగుటయు ఆ యానందార్ణవమున దాను స్వరూప విస్మృతిం గనుటయు శర్మగారు వర్ణించుకొనియున్నారు.

ఉ॥ ఏచిన ధ్యానవేళ నిను నెంతగఁ జూచిన దన్వి పోదు, క
న్వాచినయట్టులుండు నొకనాఁడు నినుం దలపోయకున్న; న
మ్మా! చితిరూపవౌచుఁ 'దిగమైలను' దోచుచునుందు; వింతయున్
జూచియె నిన్మహాత్రిపురసుందరి కందు రమందధీయుతుల్.

చ॥ నిను నెడలేక యెంచుకటె నీళులమూంచిన కుండనై జలం
బునఁబడు పంచదారనయి, ప్రొద్దువెలుంగున వెల్గుదివ్వెనై
యనలమునందుఁ గాలు నినుమై, పరమైక్యమునొందువేళ నా
యనుభవ మేరికిం దెలుపు టమ్మరో! యనన్యము లేమిఁబార్వతీ!

పద్యము లన్నియు నిట్లే గంభీరాశయగుంభితముగా నున్నవి. శర్మగారు కొన్నింట స్వీయచరిత్రముఁ జెప్పికొన్నారు. కొన్నింటఁ దమ యపూర్వానుభూతుల నుగ్గడించుకొని యున్నారు. కొన్నింట సృష్టి వైచిత్ర్యములు, దేవి పారమ్యమును అభివర్ణించియున్నారు. కొన్నింట శాక్తతత్త్వార్థముల నుపన్యసించియున్నారు.

ఏ విషయముం గూర్చినదైనను పద్య మొక్కొక్కటియు నేదేని యొక్క చమత్కారమున కెక్కుడై తలఁ యూపింపఁ జాలియున్నది.

"కిం కవేస్తస్య కావ్యేన కాండేన చ ధనుష్మతః
పరస్య హృదయే లగ్నం న ఘూర్ణయతి యచ్ఛిరః"

కొన్ని వ్యాఖ్యాన సాపేక్షములును గలవు. మచ్చునకు రెండు చూడుడు.

1. జననీ ! ద్వంద్వసమాసమందు మతిశిక్షావాక్కులన్ వద్దు మ్రొ
క్కిన నగ్రస్థితి నీది; వంద్యపదభిక్షుండైననుం దల్లికే
వినతుల్సేయక తప్ప; దీవిధము భావింపంగఁ బ్రాముఖ్యమున్
జననీసేవకె వేదమిచ్చె ననఁగా సందేహమా ? శాంభవీ !

2. అమవసచూడ్కినో చలన మందని పున్నమచూపులోనొ పా
డ్యమి కనుబాటునందొ నిను నారయలేని దినంబె దుర్దినం
బుమ ! సతిమూర్తిగానొ, యొక యుత్తమతేజముగానొ మంత్రరూ
పముగనొ, కానుపింపు మెడఁబాయక యన్నియవస్థలందునున్.

ఈ వీరి త్రిశతి సర్వథా శ్లాఘ్యయై శ్రీవిద్వాంసుల మెప్పింపఁజాలియున్నది. శర్మగారి తక్కు పద్యములును ముద్రితములై, ఇంకను మున్ముందు ఇతోధికముగ వెలువడి ఛాత్రులయు, మిత్రులయు, పాత్రులయు కరముల నలంకరించుగావుత మని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
సాహిత్యస్థాపకాచార్య, అభినవతిక్కన
దుర్భా సుబ్రహ్మణ్య శర్మ

నెల్లూరు
12—5—1951

—♦—

శ్రీమాత్రే నమః

రెండు మాటలు

అమ్మతో ముచ్చటలనెడి యీ కూర్పు పేరే, దీని కూర్పరి యాత్మవస్తువును మాతృబుద్ధితో నర్చించు నొక శాక్తబంధుఁడని చెప్పక చెప్పుచున్నది. నిర్గుణావస్థయందు నిరంజనము నిష్క్రియము బ్రహ్మము మున్నగు పేళ్ళతో వ్యవహరింపఁబడునదియే సగుణావస్థయందు మాయా మహా మాయా దుర్గా కాలీ త్రిపురసుందరీత్యాది నామములతో వ్యవహరింపఁబడు ననెడి విశ్వాసమే నిండుగాఁగల వీఁడు, పండితుఁడనిగాని కవియనిగాని చదువరులు భ్రమపడకుందురు గాక. అమ్మ బిడ్డనెయ్యపుంజవిని వేసారులు చవిచూచిన యొక వెఱ్ఱినాగమ్మ.

భావమయి యమ్మ (ఆత్మ) తాను శబ్దబ్రహ్మమయియై వెలువడునపుడు, అమ్మ తత్త్వము నడుగవచ్చిన తనవారికి నచ్చఁజెప్పునపుడు, తాత్కాలిక ద్వైతభావముతో శ్రీమాతను వేఁడుకొన్నపుడు, అమ్మ గొప్పతనము లోనుబుకునపుడు, జాగతికములగు కొన్నిముచ్చట లమ్మకు నివేదించునపుడు, తన గోడు తల్లితోఁ దడవికొనునపుడు, నమ్మ యే మాటల రూపున బయులయ్యెనో యామాటలను ఛందోబద్ధములుగాఁ జేయు ముచ్చటరూపున నమ్మయే వెలువడునపుడు, అమ్మ సాన్నిధ్యమును గల్పించుకొని యమ్మ చెప్పినటులు వ్రాసిన వ్రాతలే యీ ముచ్చటలు. వాగ్రూపమున నుచ్చరించు నమ్మ యంగములను బద్యరూపములను సాధకలోకమునకుఁ జూపు వేడుక చిన్నటఁగోలెఁగల వీనివొక తీరు తిక్క.

మొత్తముపై నీ తిక్కమాట లుపాసనానుభవములతో నిండియుండుటచే నవి యన్నియుఁ దన్నుఁబోలిన సాధకులకు బోధములుగాను నుపదేశములుగాను నుపచరింపఁ గలవియే.

వెనుకటినోములు వెల్తియగుటనేమో మాటలయాస్తి చాలని యీ పేదకూర్పరి, అమ్మకు బలువుగా నగలు పెట్టి నగల నాడెమందే చూపరుల బుద్ధులను గష్టపెట్టువాఁడు కాకుంటయే మేలయ్యెనని చదువరులు తన పేదటీకమునకే సంతసింతురని యాసించినవాఁడు.

ఇమ్ముచ్చటలందుఁ జుక్క గుర్తు గలవి పదియేండ్ల వెనుక వెలువడినవి. చేసాగకయు, శబ్దమయియైన యమ్మ మఱికొన్ని వేసములను లోకమునకు ముందుగాఁ జూపు ముచ్చటయుఁ గారణముగా మూలఁబడియున్న ముచ్చటలను మఱి మూఁడువందలనుమాత్రమే వెనుకటివానితోఁ జేర్చినాఁడు.

సాధనగ్రంథమండలి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారు సాధక జీవలోకసేవకై పడుపాటు పదేండ్లనుండి యెఱింగియు, నింతదాఁక నెట్టి యుడుతభక్తియుఁ జూపలేక యిపుడమ్మ పొడిచిచెప్పగాఁ, నీ దీనుఁడు మండలి కెట్టి సేవ చేయఁగల్గెనో శ్రీ శాస్త్రిగారివలననే తెలియఁ దగును.

ఇపుడీ ముచ్చటల కూర్పు సాధన గ్రంథమండలియందొక పూసగా నంగీకరించినందులకుఁ గృతజ్ఞుఁడనై సభ్యులకును, వ్యవస్థాపకులకును వందనములతోఁ దూగినంత వెచ్చముతో నచ్చుకొన్నాఁడు.

మండలి గ్రంథమాలయందుఁ జేరఁదగిన మేరుపుపూసల వంటివి "సిద్ధాన్తశిఖామణి" (వీరశైవ ప్రామాణిక గ్రంథరాజము), దుర్గా (చండీ) సప్తశతికి సమగ్రాధ్యాత్మిక వివరణము మున్నగున వెన్నో మాల మూల్గుచున్నవి.

భగవద్గీత అమ్మ మణిమందిరమునకుఁ బ్రాకారమనియు, అది మనోమయకోశ సాధన మనియు, దుర్గాసప్తశతి (చండీ పాఠము) అమ్మ మణిమందిరమే యనియు, నిది విజ్ఞానమయ కోశ సాధనమనియు నీతని "శాస్త్రసాధన" మనెడి మండలి ప్రచురణమందు సభ్యసాధకులు చూచియుందురు.

అమ్మ తన తత్త్వమును దనకే విసువెత్తునంతకుఁ జెప్పిన యాధ్యాత్మిక వివరణము జానియందే కలదు. అది బహు ద్రవ్యసాధ్యము. శాక్తశిశు వొక్కఁ డేమి చేయఁగలఁడు? దాని యావిష్కరణభాగ్యదినము చేరువ యగుటనే సాధన గ్రంథమండలి నాశ్రయింపుమయ్యా! యని పొడిచినది. ఇఁక దాని భారము మండలిదే.

తుంటరిబిడ్డలు దుమ్ము చిమ్ముచున్నను, జడివానలు తడుపుచున్నను, గొన్ని చక్రము లఱిగిపోయినను, దానే తన పనులు నెఱవేర్చికొనఁ బన్నుకొన్న యీ యంత్రముచే 75 ఏండ్లు పనిచేయించిన శ్రీమాతను మండలి సభ్యులెల్లరుఁ బ్రార్థించి యంత్రస్థితికై యాశీర్వదించినచో మఱికొన్నాళ్లు పనిచేయఁగలదని యాసించుచున్నాను.

* * *

కృ త జ్ఞ త

అమ్మతో ముచ్చటల తొలివంతునకు నవ్యాజప్రేమతో నాఁడు పీఠికవ్రాసిన అభినవతిక్కనాది బిరుదాంచితులు, స్వర్గీయ శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి పవిత్రాత్మ నిత్యవంద్యము.

"ఇపుడు రెండువంతులుగా వెలువడిన యీ ముచ్చటలకుఁ బండితాభిప్రాయము లక్కఱలేదా ?" యని ప్రకాశకులు సాధన గ్రంథమండలి వ్యవస్థాపకులు నన్నడుగునపుడు, ఈ లాంఛనము నెఱవేర్పఁదగువారిని మనసు వెదకికొనుచుండెను. నాఁడే "నీవు – నేను" అను నామము దిద్దుకొన్న యొక చిన్ని గ్రంథరత్నమును దనివితీఱ ననుశీలించుచుండ, "ఇపుడు నీ చేతి నగగా నున్న దీనికిం బలుకలు తీర్చిన సిద్ధహస్త శిల్పి, శ్రీ గోటేటి సత్యనారాయణమూర్తి (డి. యస్. పి.) గారే సుమా" యని బుద్ధిచెప్పివేసినది. తడయక ప్రకాశకుల కది వ్రాసి, యభ్యర్థి స్థానమున మీరె నిల్చి శ్రీవారికి నాపుస్తకముతో నతులందింపుఁడంటిని. వారును గాదనక కారుణ్యముతోఁ బ్రశంసాపద్యములను బ్రసాదించిరి.

ఇఁక దురూహమగు నమ్మ కరుణాప్రేరణముచే, శ్రీవారే, అమ్మ ముద్దుకొడుకట్లతోఁచు, శ్రీ పాతూరి మధుసూదనరాయ శాస్త్రిగారిని గోరి వ్రాయించిన యభిప్రాయము నాకుఁ జేర్చిరి. చూడఁగా (శ్రీ) శాస్త్రిగారి సూక్ష్మానుశీలన, విమర్శశక్తి, శ్రీ విద్యారహస్యవేత్తృత, గుణగ్రహణ వైభవముఁ దేటపడ "సీతమ్మ లిట్టెరు పలువురున్నారు సుమా" యని తెలుపుటకో, యమ్మ యిమ్మహాత్మునిని పరిచయలాభము నిమ్మాఁలమునఁ గలిగించినదని పొంగిపోతిని.

అమ్మ యానగా నిష్పాక్షికానుశీలనముం జరిపి, యీ ముచ్చటలకు ముచ్చట నెచ్చించి యమ్మ నలరించిన యీ సాధక జీవరత్నములను దలందాల్చుచున్నాను.

ఇటులు,

శ్రీకాకుళము
18—1—60

నిరంతరసాధక శుభచింతకుఁడు, శాక్తబంధుఁడు,
శ్రీ శ్రీయానందనాథుఁడు,
ఈశ్వర సత్యనారాయణశర్మ.

ప్రమోదము

భగవ దుపాసనా విధానము లనేకములు. చరాచరరూపమగు ఈ సృష్టియంతయు పరమేశ్వరినుండియే ఆవిర్భవించినది. భక్తుడు తన యుపాసనా బలముచే నిష్టదైవముతో ముచ్చటించుట, ఆ ముచ్చటలను సాధక భక్త లోకమున కందిచ్చుటయు పూర్వజన్మసుకృత విశేషము. పరమేశ్వరి కృపను పొంది ఆమెతో ముచ్చటలుజరుపుటలో శ్రీ శ్రీయానందనాథులు సిద్ధహస్తులు. వీరి పద్యములన్నియు విజ్ఞానరత్న పేటికలు. వ్యాఖ్యానసాపేక్షములు. సాధక భక్తలోకమునకు విజ్ఞానపథప్రదర్శక కరదీపికలు.

శ్రీ శ్రీయానందులవారి ఆధ్యాత్మిక విజ్ఞానప్రతిపాదిత గ్రంథములను లోకము చవిచూచియున్నది. సాధకలోకమున కుపకరించు విజ్ఞానమును సమకూర్చి, సాధకుల కరకమలముల కందివ్వ కుతూహలముతో, ప్రతిఫలాపేక్ష రహితముగ శ్రీవారు, గ్రంథములతోపాటు ప్రకటనవ్యయముగూడ యథావకాశముగా ననుగ్రహించుచు, మా మండలికృషికి తోడ్పడుచు సాధకులయెడ చూపు అభిమానము నిరుపమానము. ఇట్టి సదవకాశమును సద్వినియోగము చేసికొను భాగ్యము సాధకులది. కాన మా మండలి సభ్యులు, ఇతరులు మాకు సంపూర్ణసహకార మివ్వగలరని విశ్వసించుచున్నాను.

లోకోపకారములగు నిట్టి యాధ్యాత్మిక గ్రంథరత్నముల నితోధికముగా రచించుటకు శ్రీ శ్రీయానందులవారికి ఆయురారోగ్యముల నిచ్చుగాత యని శ్రీ జగన్మాతను సదా ప్రార్థించుచుంటిని.

వికారి - ఫాల్గుణము
తెనాలి

బులుసు సూర్యప్రకాశశాస్త్రి
వ్యవస్థాపకుడు : సాధన గ్రంథ మండలి.

శ్రీ శ్రియానందనాథాపరనాములగు

బ్ర.శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారి 'అమ్మతోముచ్చట'లపై

* ప్రశంస *

లలితపదప్రయోగమునఁ లాలనఁజేసెదు నమ్మవోలె న
మ్మలరిచి స్వాదుభావముల నంతలు నింతలు గోరుముద్దలై
తులుచన జీర్ణమౌటకుఁగదో యిటు ముచ్చట లాడుచుర్లు శ్రీ
లలితపరమ్మగా నుడివి లాభముగూర్తువు 'నాథ'వంశజా !

నీలో నీవిటు మాటలాడఁగ మనోనిర్మ్మలసంబౌట నీ
వాలోచించితివేమొకాని మణుల ట్లాయాయెడల్ వెల్గుచై
మాలక్ష్యంబున దీప్తిగూర్చి చను మామార్గంబు నిర్బాధమౌ
టాలోకింప సహాయమౌకద శ్రియాఖ్యానందనాథాభిధా !

ఆ తుది నేమి శేషమగు నంతట నేమగునే మొకాని యీ
మాతృపదాభివందనము మర్మము లేని నివేదనంబు లీ
రీతి ముఖాముఖిన్ నిలిచి ప్రేముడిమాటల నాడుకొంటయున్
బ్రాతికదే ! తదీయ సుఖభాక్కుల మమ్మొనరించితేకదే !

అవు, నటు మాతృదేవి ముఖమందున నిల్చి సుధాఘటంబె వా
స్తవముగఁ గ్రుమ్మరించినఁగదా యిటు పుంఖితభావమై మధు
స్రవమగు కైతలూరి యపరంజికిఁ దావులఁగూర్చు మాడ్కి శ్రీ
ప్రవిమలగాథలై దురలు భాగ్యము కల్గె ! నదెంతపుణ్యమో !!

జీవితలక్ష్యమై జనని చిన్మయరూపమునందు భక్తి సం
జీవిగ నుంటగాక, యిటుఁ జెల్లియు సప్తతి పీఁగకింత శ్రీ
దేవికి సేవగా నొరులఁ దెల్పుటఁ గైతయు వ్యాఖ్య జేయఁగా
జేవయె ? ఈశ్వరాన్వయుఁడ "జే"యనఁ జెల్లదె నీ ప్రసక్తికిన్.

తెనాలి
18-1-60 }

గోటేటి సత్యనారాయణమూర్తి

కవి, పండిత, హరికథకహంస

బ్రహ్మశ్రీ పాతూరి మధుసూదనరావుశాస్త్రిగారి

అభిప్రాయము

నేను శ్రీ గోటేటి సత్యనారాయణమూర్తి (D. S. P.) గారి ప్రేరేపణతో ఈ పవిత్రగ్రంథం చూచే భాగ్యం కలిగి అమందానందం పొందాను.

'అమ్మతో ముచ్చటలు' అనే ఈగ్రంథరత్నం శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు రచయితగా సానలుతీరింది. శ్రీకాకుళము వద్ద నాగలేటిఒడ్డున పుట్టిన ఈ కులకళారత్నం, నా హృదయానికి శ్రుతస్మృతితో జిగి గూర్చి అది ద్వాదశారములో నాకు కొంతసేపు విశ్రాంతి కలిగించింది, అంటే అతిశయోక్తి కాదు.

3 పద్యం – సర్వజగదంబా! అనే పిలుపుతో ప్రారంభమైన సరస్వతి, 52 లో సుమనోమార్గావలంబినియై, ఎడనెడ పూజాస్వీకారములతో సోమస్థానమున శివాంకారోహణముతో అవిరతసౌఖ్యస్వరూపిణియైనది.

64 – 'త్రినయనవిలసద్వక్త్ర, షడ్వక్త్రియుక్తాం' అనియు, మరియొకచోట 'తన్మధ్యే హాకినీసా శశిసమ మధురా వక్త్రి షట్కం దధానా' అనియు, ఉపాసకదృష్ట్యా ఉపాస్యరూపము వర్ణితమైనను శ్రీ శర్మగారిచే వికసద్బంధూకపుష్పగా రాజిల్లి, యా తల్లి ఫలప్రాపకశక్తి, హ – క్ష కళాపరిలసిత శరీరిణియై షడధ్వసింహాసనేశ్వరి యైనది.

శ్రీకవి, 83 – 'నిద్దురకాని నిద్దురలో ముద్దుగా సుద్దులు పల్కిన అమ్మముచ్చట పద్దులో వేసికొన్నాడు.'

97 – మనసు మాత్రంఫ్రీనిర్జేజనాబ్ధిలో మునిగి, చతుర్థ పాదమున నగణ్యాచింతాబ్ధిగా మారినా, అపూర్వ రత్నాన్వేష ణాతో ధన్యత ప్రాప్తించింది.

120 – పాదసంస్తుతితో 122 – మరల పుట్టుగిట్టులు లేని భవ్యనమస్కృతు లర్పించి, 151 – ఇసువురన్నలు అమ్మ యూరువుల నలంకరింప, హృదయాసన మభిన్న వాత్సల్యప్రసాదముగాఁ పరిగ్రహించుకొన్నాడు.

153 – దీనముగా వేడు పసిపాపను లోకసంస్కార రూపిణియైన అమ్మ నిర్నిద్రదీక్షతో శిక్షణమిచ్చి పుత్రునకు సాన్నిధ్యభాగ్యమిచ్చి రక్షించుటలో సంశయము లేదు.

178 – నవనాథులలో ఆనందనాథమూర్తి ప్రధానయై అనాథావనశీలయై నిరాధారాన్తరాభ్యర్చనాపరమానవనాథా కృతిదాల్చిన హృద్యవిద్యాసరస్వతి నవరాత్రార్చన చేయించుకొన్నది.

191–సృష్టేష్టాష్టమూర్తులు ఉపాధులుగా శివనిలయమై అసీమానందమును ఆత్మస్వామికిస్తూ అర్ధనారీశ్వరత్వం సార్థకం చేసుకొన్న అమ్మ, 194 – తన రూపమును రాత్రిందివములుగా సృష్టీకరించి కాళీప్రథతో వంద్యమైనది; కాదామటె!

207 – లోకనింద్యాసురపీడానాట్యమును దివ్యపరాక్రమ ప్రబల బల ఫల శాన్త రసప్రవాహంతో అపూర్వసుఖాలంబనముగా చేయటం అమ్మయొక్క ఆశ్చర్యలీల.

240 – అండమంతయు రసాత్మక నారమై నారాయణ మూర్తి అండమధ్యమున వటపత్రశయానుడౌటచేతనే, అమ్మ అనుగ్రహరూపానందంతో జగజ్జనయితృఖ్యాతిని చేత చిక్కించుకొన్నాడు.

290 – ఆ విధముగానే జగద్భోగము సుఖమయముగా భావించినవారు, నీరోగులూ నిరాగసులూ రాసవిలాసులూ అమ్మ ముచ్చటతో కావుటకు ఆశ్చర్యముంటుందా ?

337 – అది ద్వైతము కానిమ్ము, విశిష్టాద్వైతము కానిమ్ము, కేవలాద్వైతమే కానిమ్ము అన్నిటికీ ఆ రసస్వరూపమందే అన్వయము.

389 – అమ్మ ముచ్చటకు అర్హతనాపాదించే సూత్రము, ఆ సత్యమును గుర్తింపక వర్తించినచో ఉర్రితాటికన్న ఘోరముగా వర్తించటం సత్యశీలికి విజ్ఞాతమై పరితాపకరమౌతుంది. అది లోకానుగ్రహాకాంక్ష.

411–ఇంద్రియములు విషయములలోనూ, అవి మనస్సులోనూ, అవి బుద్ధిలోనూ, అది అహంవాచ్యములోనూ అది ఆత్మలోనూ కలిసినప్పుడే అమ్మతో ముచ్చటించుకొను యోగము అనిపించుకుంటుంది.

414 – అందుకొరకై యోర్పుతో యత్నించి విఘ్నములను నెట్టి కార్యకారణ వ్యాపారరహస్యము తెలిసి తాను సిద్ధుడగువరకూ చింతించి, చాతుర్వర్ణ్యమును వ్యవస్థాపన చేసుకొని ఆ యానందసిద్ధిలో సజాతీయ విజాతీయ స్వగతభేద శూన్యపరమా దేవీకృపను ఉపాసకుడు పొందగలుగును.

430 – ఇదంతా లోకము వ్యక్తమగుచున్నంతవరకూ లేదు, అవ్యక్తములోచేరి "లోకంబులు లోకేశులు లోకస్థులు తెగినఁ దుది నలోకంబగు పెంజీఁకటి కవ్వల......నేకాకృతి వెలుఁగు సచ్చిన్మయమహాశక్తి" అపుడు వ్యక్తమవుతుంది.

450 – అప్పుడది సార్థకదృష్టి. అప్పుడది అద్వైతదృష్టి, "అహం బ్రహ్మాస్మి" అనుదానికి పుష్టినిచ్చే అమృతదృష్టి కేవలానందానుభవము అని అమ్మముచ్చట.

475 – "మనసు నిలుచుచోట మారుతంబులు నిల్చు। మారుతంబు-నిల్వ మనసు నిల్చు। మనసు మారుతంబు మలఁగిన యాచోటఁ। దానె బ్రహ్మమగుచు దనరు" అను కూర్మ యోగి మాటయూ అమ్మముచ్చటవలె, అమ్మ కృపతోనే జరగాలి.

558 – నాదబిందుకళలలో ఏది ముందు ? ఏది వెనుక ? అనే వివాద మెంతయున్నా, ఈ త్రిపుటిలో అభిన్నత్వమూ అనంతత్వమూ అనే భేదము లేనివే. కం + లాతీతి కలా, అను వ్యుత్పత్తిచే 'జీవనిష్ఠం సర్వకర్తృత్వం యత్కించిత్కర్తృత్వేన సంకుచితం తదేవ కళాపదవాచ్యం అష్టమం తత్త్వం' అని ప్రథమ స్పందమునుండి 8 వ స్పందముగా చెప్పబడినా (పరశురామ కల్పసూత్రము) పరారూపమునందు అభిన్నదృష్టి అనివార్యమవుతుందని సుఖాపేక్షతో, కవి అంజలించుటలో సగుణమూర్తియైనది పరాంబిక.

563 – ప్రేమయూ భక్తియూ పరమములో ఏకీభవించుటతో 'ముక్తి' అను మధురపద మేర్పడి, కవి జీవితము బ్రహ్మజీవితమైనది.

584 – కనుకనే ఆయాసములేని కొలుపు. ఆ కొలుపునకు ఫలముగా కులపాలన జరిగి శ్రీకవి అకులవైభవమో నాకకుల వైభవమో సకలకులవైభవమో, అమ్మా! అని చండిక నర్థించి,

596 – ఆస, అసూయ, గబ్బు, దురహంకృతి, స్వార్థపరత్వము మొదలైనవి లేని తన హృత్కమల మందిరములో అమ్మను నివసింపజేసికొన్నారు, శ్రీ ఈ. స. శర్మగారు.

రచన భావపూర్ణశబ్దశక్తితో సిద్ధాన్తస్రవంతిగా ప్రవహించినది.

నాచే రచింపబడిన 'శ్రీ రాజేశ్వరీ శతకమున' మిక్కిలి సంగ్రహముగా నుండుటచే, శాక్తసిద్ధాంతమున 600 పద్యములతో పరిపూర్ణమైన 'అమ్మతో ముచ్చటలు' అనే పుస్తకము, ఆంధ్రులకు అపూర్వ అఖండ శాక్తసిద్ధాన్త రసపూర ఫలప్రదానం చేసింది.

ఈ గ్రంథరచయిత శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారికి ఒరిస్సానివాసి 'శ్రీ సర్వార్థుణో - మృత్యుంజయ త్రిపాఠిశర్మ' గారి ప్రశంస ఇతఃపూర్వమే ఉండగా, నేను నా నమస్కారములతో సిద్ధపరిచయం చేసికొనుచున్నాను.

ఇట్లు,

పాతూరి మధుసూదనరావుశాస్త్రి.



గ్రంథకర్త:

శ్రీ శ్రీమానందనాథాపరనామధేయ

ఈశ్వర సత్యనారాయణ శర్మ

శ్రీమాత్రే నమః



కృతిసమర్పణము


ఇచ్చుట పుచ్చుకొంటయును నీఁబడు దిన్నను నీవె కాఁగ, నే
నిచ్చుట నీవు కైకొనుట యెట్టిదొ? యైనను ద్వైతబుద్ధితో
ముచ్చటలాడుకొన్నపుడు పోదది కావున నెయ్యమొప్ప నీ
విచ్చిన వస్తువే మఱల నిచ్చెదఁ గైకొనుమమ్మ! శాంభవీ!

నన్నే నీకిడు నబ్బెసమ్మెపుడొ సన్ధానించి యేల్కొందు; నా
కున్నే నాది యటంచు నిచ్చుటకు; వేఱొండేదియే నీయ వె
న్గన్నఁ గానఁగరాదు; సార్థకనమస్కారాకృతుల్ సత్కృతుల్
నిన్నుం జేర్చుటకన్న, నా సుకృతి యన్నెంబున్నె? సర్వాంబికా!

ఇచ్చుటకేనిఁ బుచ్చుకొననేనియుఁ గోరఁ; ద్వదంకమందుఁ జో
టిచ్చినఁ జాలు; ముచ్చటల కింకెడమీయని తావదాట, నీ
యచ్చునఁబడ్డ ముచ్చటల నాయుశతమ్ముల మాత్ర మిప్పుడే
ముచ్చటతీఱ నచ్చెదను; ముందటి ముచ్చట నీకె వీడితిఁ.

శ్రీ శ్రియానందనాథుఁడు
ఈశ్వర సత్యనారాయణశర్మ

శ్రీ చక్రము



శ్లో॥ చతుర్భుజే చంద్రకళావతంసే !
కుచోన్నతే కుంకుమరాగశోణే !
పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణ
హస్తే నమస్తే జగదేకమాతః.

శ్లో॥ శ్రీవిద్యాం జగతాం ధాత్రీం సర్గస్థితి లయేశ్వరీమ్.
నమామి లలితాం నిత్యాం మహాత్రిపురసుందరీమ్.

శ్రీమాత్రేనమః

అమ్మతో ముచ్చటలు

1

శ్రీ తాలాంకనిశాతలాంగలముఖాకృష్టంబుగా, లాంగలీ
స్రోతస్సానప్పను; దాని తూర్పుదరి మించున్ శోభఁ జారిత్రక
ఖ్యాతిం బొంది శ్రీకాకుళంబె, మన యిక్కాటన్ సదా ముచ్చట
నీతో నాడెడి సాధనస్థ్వదని నన్దీవింపు రాజేశ్వరీ!

2

శ్రితభక్తావనకల్పభూజ! విబుధశ్రేణీసమారాధితా
ప్రతిమానారుణపాదయుగ్మజితనవ్యప్రస్ఫుటాంభోజ! ని
ర్జితదేవారిసమాజ! యోగిజనతాసింధూడుపారాజ! సం
సృతికాంతారదవాగ్నిబీజ! పదనీరేజాశ్రితాంభోధిజా!

3

నిరతశ్రీంపదపూజనాదరసుహృన్నీరేజరోలంబ! దు
స్తరసంసారమహాంధకూపనిపతద్భక్తావళీజీవనో
ద్ధరణామేయకృపావలంబ! అతిశాంతత్యాగనైపుణ్యసం
భరయోగీశకదంబ! సర్వజగదంబా! శుంభవిధ్వంసినీ!

4

♦ అమనోవాగభివేద్యతత్త్వమయి, సర్వాంతశ్చిదాకారమై,
కమనీయంబయి, నిత్యమై, యమలభక్తశ్రేణి కాధారమై
విమలానందవిధాయియై, సకలసంవిద్రూపమై యొప్పు నొ
క్క మహాశక్తిని మాతృభావమున నెక్కాలంబు సేవించెదన్.

♦ ఈ గుర్తుగల పద్యములు తొలికూర్పున ముద్రింపఁబడినవి.

5

♦ జననీ! యింద్రియపంచకానుభవదృష్టంబై, సదా దాని మిం
చినదై, యిట్టి, దిదే యటంచు నెవఁడున్ జెప్పఁగరానట్టిదై
మనమున్ స్వాభిముఖంబుఁ జేయునదియై, మన్నింపఁ బ్రేమింప నొ
ప్పినదై, శక్తి యొక్కండు తోఁచు నది నీవే యన్నఁ దప్పా? ఉమా

6

♦ విశ్వము నింటిపట్టైది, యభేద్యము నేది, యనంత మేది, స
ర్వేశ్వర మేది, సన్నిహిత మేది, గుహాచర మేది, భక్తహృ
చ్ఛాశ్వతసౌఖ్యదాయి యెది, సర్జనకర్తృక మేది, యింద్రియా
ఖ్యాశ్వనియంత్రి యేది, యదె యమ్మయు నయ్యయు నమ్మువారికిన్.

7

♦ ఆంగిరసాంబరీషయువనాశ్వఋషిత్రయిఁ గూడి లోకమం
దుంగడు విస్తరించె హారితుండను సన్మునిగోత్ర మమ్మ! త
న్మంగళగోత్రినౌ టలుపమా? హారితుండను పేరు సార్థమా
యెంగదె, పుట్టఁగానె "హారిమేత్యయ"యంచు ఋషుల్వచించుటన్.

8

♦ నాన్నది తెచ్చి పెట్టు పని; నాపని విందులమంద కేవలే
కన్నము పెట్టుటంచు, నొకయప్పుడుఁ గోపము లేని సాధ్వి, న
న్గన్నది కామమాఖ్య; తన నడ్వది యన్నుల కొజ్జబంతియై
మన్నది, నిన్నుఁ గాఁదలఁచి మన్నతు లామెకె మున్న చేసెదన్.

9

♦ పారంబంటఁగ నాయురాగమము నేర్వంజాలి, శిష్యాళి కిం
పారం బాఠము సెప్పఁజాలి, నుతమౌ త్యాగంబు భోగంబునున్
వైరాగ్యంబును గల్గి, ధర్మపరత న్మన్నట్టి నాతండ్రి, సీ
తారామాభిధుఁ డగ్రవంద్యుఁడు భవద్భక్తుండు; రాజేశ్వరీ!

10

♦ కాయం బిచ్చెను; పోషణాశ్రమముఁ గొనెన్; గాయత్రి నందిచ్చె; పు
తాయుర్వేదరహస్యశిక్షణముతో నధ్యాత్మమార్గమ్మునన్
జేయూఁతిచ్చె; సుకృత్వశేవధికి నానృణ్యంబుఁ దెల్పన్ సుఖో
పాయమ్మున్నదె భక్తితో నతులు తప్పన్; సర్వదేవాకృతీ!

11

♦ నాయడయ పుత్రలబ్ధికి ననారతభక్తిని జేసె సత్యనా
రాయణపూజ; తత్ఫలమనై జనియించిన నన్ను సత్యనా
రాయణశర్మ యంచు వ్యవహారము చల్పిన తండ్రి దీవెనల్
నీ యమలాంఘ్రిభక్తునిగ నిక్కము నన్నొనరించె; శాంభవీ!

12

♦ కరుణను ఋతురాడ్గ్రహణకాలమునం బితదక్షిణాస్యమం
తరముఁ బడేండ్ల పాయసమున దానము సేయఁ దదీయరూపవై
గురువులువాఱు నీపదముఁ గొల్చు నదృష్టము పట్టె; నట్టి య
య్యరవడిఁ దీర్ప భక్తినిరతాంజలి చూపుమనమ్మ! చాలదా?

13

♦ చిననాఁడే జనకుండు చూపుచు నినున్ శ్రీరుద్రకోటీశ్వరాం
గన, రాజేశ్వరి యస్మదిష్టను సుమా; "కావ్యాహరస్త్రార్చన
మ్మున మోసంపడఁబోకుమా," యనిన యామూర్తంబుగోలెన్ గద
మన యీముచ్చట లెత్తికొంటి మిది సంస్కార్యంబు, రాజేశ్వరీ!

14

♦ సద్యోజాతసతీపదాబ్జమధుపున్ సౌమ్యున్ సదాచార్యు, శ్రీ
విద్యానందు, ద్వివేదివంశశశి, నుర్వీదేవమూర్ధన్యునిన్
హృద్యప్రజ్ఞుని, లక్ష్మిదత్తు నెపుడున్ సేవింతు; సచ్ఛిష్యులన్
సద్యఃసిద్ధులఁ జేసి నట్టి ఘను నుత్సంగమ్మున న్నిల్పితే?

15

ఏయుననీసురుంపు రచియించిన కావ్యము లెల్లఁదొల్లి నా
కాంక్షితకౌతుకప్రదములయ్యెనొ తెన్గునఁ గైఁత సెప్పఁగా;
ఆయమ శేముషీగురుఁ డుపార్జితకీర్తి జయంతి భావనా
రాయణ నా నమస్సులు నిరంతరముంగొనుఁ గావ్యరూపిణీ!

16

నీవును నేను నొక్కటని నీవనఁ జేసిన కాళిదాసునిన్,
నీవరచక్రపీఠము లనేకము నిల్పిన యాదిశంకరున్,
భావనశాక్తసిద్ధవరివస్యరహస్యముఁ దెల్పు భాస్కరున్
నా విధి యంచు మ్రొక్కెద వినమ్రుఁడనై తలపోసి నిత్యమున్.

17

ఏ నేమంబుల నిన్నుఁగొల్చికొనిరో, యేరీతి ధ్యానించిరో,
యే నిష్ఠం దపియించిరో, యమృతసాదృశ్యంబుతోఁ గైతలన్
శ్రీనాథుండును బోతరాజు జగతిన్మెప్పొంది, రాకందువ
మ్మా నీ బిడ్డఁడు నాలకింపఁదగఁడే? ఈశాని! వాగ్వాదినీ!

18

కలిలో మర్త్యుల కాంతరార్చనపు దత్త్వమ్ము లోటంచు ని
ర్మలులై బాహ్యము వైదికాంతరసమర్చాప్రాపకంబౌనటుల్
లి శ్రీచక్రమె సాధనమ్ముగను దెల్పంజాలి, రాయూ మహా
త్ములు మాయన్నలు భక్తివంద్యులు కదా తొల్దొల్తఁ జక్రేశ్వరీ!

19

స్థూలము సూక్ష్మమంచు నిరుచొప్పుల నొప్పెడి నీయుపాసనం
బోలిఁ ద్రయీశిఖోదితమహోన్నతవాగనుభూత్యవస్థయై
వ్రాలు పరాఖ్యరమ్యవరివస్యకు దారిగఁగూర్చినట్టి వి.
ద్యాలయులౌ మునీంద్రులకు నంజలిఁగూర్చెద నమ్మ! సమ్మతిన్.

20

♦ అరరే! కాళులు రెండు గల్గు పసులారా! వీను లొగ్గుఁడు; ఖా
దురితంబూడ్పఁగ నంబికాచరణపాథోరాశిలో మున్గుచే
వెరవౌ; నన్యము లేదు; పూజ్యకవితాప్తింగూర్పఁగా, నంబ త్రి
పురమంత్రమ్మను కాళిదాసు నుడికిన్ సాష్టాంగముల్, కాళికా!

21

♦ పలుకుల కూర్పు తిక్క యెడఁబాయక నిన్గణుతింపఁ జేయు; న
ప్పలుకులకల్కి నీవ యను పట్టునఁ గల్గయు నేను నాదు ప
ల్కులు నను మాట; ఇంక మనసు న్స్మృతి వేఱను బెట్టులంచు నేఁ
గులుకుచునుందు; నాకుఋకు కూడను నీవ యటంచు భారతీ!

22

♦ ముచ్చటలందు నిన్నిలిపి పూజలొనర్చెడి వారిఁబోలి, నీ
యచ్చపు ముచ్చటంగొనఁగ నర్హత లే, కెడలేని పుట్టు ని
క్కచ్చికి డస్సి, నీయొడిని గాయము సేరఁజిన్న కూర్కులో
వచ్చిన పల్వారాలివి శివా! విని నన్నిఁక నేమి చేసెదో?

23

అమ్మా! నీ వొకసారి వేడ్కపడి యీ యంత్రాస్యమందుండి, ప
ద్యమ్ముల్ గా మన ముచ్చటల్ త్రిశతసంఖ్యమ్మౌనటుల్ భక్తభా
వమ్ముల్ రంజిలఁబల్క, చెప్పెదను ముప్వందల్ మఱిన్ ప్రేమపూ
ర్వమ్మౌన ట్లనినావు; తీర్పుమిఁక నా బాకీ వడిన్ శాంభవీ!

24

తల్లి వచించె; నీవె యవి దాచితొ? మా చెవిఁబెట్ట నీమనం
బొల్లదొ? తల్లి చెంత నభియోగము పెట్టెద; మమ్మ సొమ్మునం
దెల్లరు హక్కుదారులని యెచ్చెడి తమ్ముల కావిలంబ మా
తల్లిదె యంచుఁ జెప్పుమనెదా? మఱి చెప్పెదొ? వేగ శాంభవీ!

25

కటకట! పూర్వసిద్ధకవికావ్యసమాఖ్యలై, పొల్లుఁబల్కి మే
మటపట బుద్ధిఁగో మొగమునందిడినంతనె, నీకుఁజాలె? మృ
ద్వాటకముల న్గరండనిహితమ్ములు చేసి, "సువర్ణభైరవీ
పటకము" లన్న యంత గుణవైభవ మెట్టులు వచ్చు? భైరవీ!

26

ఇచ్చె నొకండు జాగతముశే యగు పొల్లుల నల్లి "అమ్మతో
ముచ్చట"లంచు, మా మతులు పోయెనె నమ్మగ? వాసి నమ్మి ని
ప్పచ్చర మూడ్చుకోఁదలఁచె; పాపము నా యనుజన్ములందు నీ
యొచ్చెముఁ దెచ్చుటే లతని యోగ్యపథంబునఁద్రిప్పుమంబికా!

27

పలుకుఁ, బల్కుట, పల్కు వ్యక్తియుఁ బరావాగ్రూపవౌ నీవె కా
దలపోయందగుఁ దేటలేని ముఖయంత్రమ్మందు నిస్సారవా
క్కుల రూపమ్మున దీనవేషమున రెక్కో మక్కువంగొంట లీ
లలటే? వారికి నీదుతత్త్వమును దెల్పన్ రాదటే? శాంభవీ!

28

నీవే నేనయి డొక్కల న్నిలిచి, నిన్నెంచి, నీవైన లీ
లావైచిత్ర్యపు ముచ్చటల్ సతము సల్లాపింతు, వీసత్యమున్
జీవుండెన్న కహంకరింపఁగని, తజ్జిహ్వాన్ దుపాతుల్యవా
గ్భావాకారముఁ దాల్చి యాడుదువు నిక్కంబింతయున్; భాంతీ!

29

తొలి వంతే తల యూఁపఁ జేసె, మలి వంతున్జూపి మాతృత్వభ
క్తుల నింకన్ జవి చూపవే, యనుచు భక్తుల్ కోరినన్ నీకటా
తులవాక్షేపము లేమి, ముద్రితశుభాకారాప్తికిం బాచి, బూ
జులు దుల్పించితి విప్పుడైనను గృతజ్ఞుండన్ నమస్సుల్; శివా!

30

పని లేకాడిన వెఱ్ఱి ముచ్చటలుగా భావించు వారెందఱో?
మనుజత్వాప్తి ఫలంబిదే యనుచు సమ్మానించు వారెందఱో?
మనకుం గ్రుంగును బొంగు లేమి యని యమ్మా! గ్రాహ్యముల్ గావు; నీ
వనుశీలించినఁ జాలుఁ బల్కినది నీవా, నేన? యూహించుకో.

31

వ్రాసిరి కాళిదాసకృతిరాజికి వ్యాఖ్యలు నూరు; లందు నా
వాసనతత్త్వగుప్తి గల పట్టుల గంటము తేలిపోయెఁగా;
భాసగఁ దోఁచు నీవిలువుపై నగలంగని మోహమంది; రా
వాసవవేళఁ గావలయు నమ్మయె మూకసరైలి భారతీ!

32

ఫలనతశాఖి యాఁకొనిన వామనమూర్తికి, నీఁతరాని దు
ర్బలునకు నేటి నడ్మను బ్రవమ్మును బోలెను దొంటి మేలి చేఁ
తల ఫలమై లభించితికదా; యొక యొడ్డునఁ జేరు దాఁక, నా
తలపు కొసిన్ను వీడ, భవతారిణి! వీలును గోలుపోదు నే?

33

తన యాలిన్ బురఖా ముసుంగునను గుప్తంజేసి, తా నన్యభా
మిని వైపట్టె మొగాదిగంగ నెడి కామింబోలి నిర్లజ్జుఁడై
తన కావ్యములు దాఁచి యన్యకృతులన్ దొప్పమ్ములతోఁ జూచు మ్లే
చ్ఛుని, నీముక్కనులందు జేసఁగ నెదో చూడంగదే, భారతీ!

34

తీయని పాటకై తలుపు తీసెద నమ్మరొ! నాదు నాల్కపై
హాయిగ నాదు నిన్నలుకులమ్మఁగ నెంచితి; నిర్వాడీయనీ
యూ యొడయంద్రకుంబలుకు లమ్మఁగనొల్లను; నిట్టు పాసముల్
జేయును కాని గడ్డి తిన నేర్చునె మానిసి జేనపొట్టకై?

35

♦ గేహావిరుని శస్త్ర మాలపుఁదలఁ గేల్పట్టుఁగోల్ప్రావున
ట్లూహాప్రవాతము లూరుచుండి కవితోద్యోగమ్ము సఁజాలు; స
మ్మోహాధీనము లౌచు; ఊహములు సమ్మోహమ్ము నీపై శ్రితుఁ
డేహిఁ సంకటపెట్టి నీకరుణ సందిగ్ధప్రతిష్ఠమ్మగుఁ.

36

నడిచెడి జాము నాలవది; నాయమ కాయము నమ్మియుంట? యె
ప్పుడు కనుగొంటో, భక్తకరభాషలు నాడులఁదాల్చు పూవులై
యడరునో, నాదు కావ్యము లటంచు గుండెద నమ్మ! గొప్పకై
పడియెడి దుఃఖమో, విమలభావమొ, నీకు ననేల? భారతీ!

37

♦ భారతివౌచు నాదు తలవాకిట వెల్వడినంత సంబరం
బా? రహిఁ మీఱి భక్తహృదయాబ్జము వీడఁగఁదన్ముఖశ్రుతి
ద్వారములందు దూరినఁగదా శ్రమ సార్థము; నాదు కావ్యసం
భారము మూల మూల్గుచు నె పాడయి పోవుట న్యాయమా? ఉమా!

38

♦ బహులను జెల్లిపోవు నొక వాచకపుస్తకపాళి వ్రాయఁ; వె
ప్పుడు భగవత్కథావళికె పోసెదు కాలధనమ్ము; భుక్తిఁగూ
ర్చెడిది యుపేక్ష్యమే? యను సుహృత్తు లసన్ముఖులంచుఁబొక్కఁ న
న్నెడి ననుఁజూచి నవ్వెదవా? వేడుకఁ జూచెదవో? సరస్వతీ!

39

♦ మినుకుతుదల్ ప్రమాణము లమేయభవన్మహిమమ్ముఁదెల్ప; నీ
మనువులు నీ స్వరూప మనుమానము లేదు, మహార్యబోధచే;
జననియె యగ్రపూజ్య యన సందియమా యనుభూతిఁబట్టి? కా
వున నిఁక నేరితో సుతుఁడు ముచ్చటలాడఁగడంగు? భారతీ!

40

♦ పడక న్నిద్దురవోవు వారలను లేపం బాపమే యైన, బి
డ్డఁడు ధర్మమ్మును దల్లి సౌఖ్యమును జూడం బోఁడు, సందర్భమున్
విడియే పల్కును; తల్లి యూఁకొను; నటే నేఁబిల్చినట్లెల్లఁ బ్రే
ముడిఁ జయ్యంగదలంగఁ బాఱె, విను మొప్పో తప్పొ నా ముచ్చటల్.

41

♦ వృత్తులు నీవె యైనపుడు వేగమ వాతెఱఁ ద్రోసికొంచు న
చ్చొత్తినయట్లు పద్యముగనో శుచిగద్యము గానొ, సొమ్ము లిం
పొత్తఁగ గల్లుమంచుఁ బయికూఁకిన యప్పుడె సమ్మదంబగున్;
తెత్తైతె - పెప్పెపే యయిన నీదు కృపాళుత యేది? భారతీ!

42

♦ ఓపిక యున్నచో విను మదుద్ధురభక్తినుతుల్ సతంబు, నీ
కోపిక లేదటన్న విడనొల్లను, నీకరుణామృతంబు నె
న్నో పఱు లానినాఁడను; ననుం బలు మొండిగ నెంచితేని, నా
కీపయిఁ బుట్టువే యిడకు మియ్యదె సూ తగు శిక్ష; శ్రీగురూ!

43

♦ వెలఁదుల రిమ్మయున్, ధనము పిచ్చి, యశమ్మునఁ బిచ్చి, కూటివి
ద్దెల బలుతిక్క యిట్లు పలుతీరుల వెఱ్ఱుల కాసుపత్రి యా
నిలను ద్వదీయసత్కృప గడించు నుమాదము నాది; దీనిఁ బోఁ
దోలఁ జెడి వెజ్జెవం డొరుఁడు దోఁచఁడు; మందును లేదు శాంభవీ!

44

ఒక్కెడ వత్సలత్వముగ, నొక్కెడ భక్తిగ, నొక్క ప్రేమమే
రెక్కొను వేళనో పలుకరింతలె గా మనమాడు ముచ్చటల్;
లెక్కకుఁ దెచ్చుకొట్టు లవి లేసి తృణంబెది? మాడు వందలే
యొక్కొక వంతుగా వెడలుచుండుట నా తలవ్రాఁతయో! శివా!

45

వటబదరీద్రుమంబులను బండ్లగతి స్మరయందు రేగు ము
చ్చటలు నగణ్యముల్; త్రిశతసంఖ్యలుగా బయలౌచునుంట, నా
నిటలము వ్రాత యన్నొకనటొ, నీదు విలాసమొ, యంటొ, తేల; ది
ప్పటికిటు లల్పతోషి నయి భవ్యము నీపయినుంతు భారతీ!

46

ముచ్చట లమ్మ యైనపుడు, ముద్రణభారము నమ్మదాను; నా
కిచ్చపలత్వ మేలనక, "యిచ్చెద నచ్చున కిట్టె బైటికిన్
దెచ్చెద"నన్న యిచ్చగల తిక్క యహంకృతి రెచ్చి తెచ్చె నీ
యచ్చున నచ్చు నొచ్చెమును, నమ్మ యహంకృతి మచ్చుమాపవే,

47

♦ ఏ నివసించు గడ్డగదియే భవదాలయ; మందె యుండి నీ
జానుగులంట, నేర్పుగడి చాలని మాటల యేడ్పుతోనె నీ
మానసముం గరంచెదను; మానిసు లెల్లరు గంగ యొడ్డునం
దే నివసించి మంత్రిజపదీక్షను బూనఁగలారె? శాంభవీ!

48

♦ నీదు విశాలమైన యొడినే పవళించెద; అందె యుండి నీ
సాదరవాక్కుల న్ముదముసందెద; అర్ధమరేయి నీ మృదు
స్వాదుసుగానవిస్వనరసప్లుతిలోఁబడి నేనదేకో
పోదును; తత్సుఖంపుటనుభూతికిఁ బోలిక లేదు, శాంభవీ!

49

♦ సాక్షుల్ వత్తురె? భర్తతోడ నడురే సాక్షాత్తుగా వచ్చి, ఆ
దిక్షాంతాక్షరమాల "బోర వెనులన్ దీవించుచున్ వ్రాసి" ఈ
యక్షుద్రక్కునె పూను మక్షయపలావాప్త్యర్థమై యంట; కీ
యక్షీణమ్మగు బిడ్డమక్కువకు సామ్యమ్మున్నదే? మాలినీ!

50

♦ పంచదశీత్రికూటములు వ్రాసిన పల్కుల చాల్పు మీద నె
క్కించి, గురుండు నీవు నిరుద్రేకవలంజేయిడి నడ్వంజేసి, "సా
ధించితి, ఇల్లు సేరి" తని దించి కృపాబ్ధిని ముంచు నాటి ధ్యా
నాంచితదృశ్యము స్మఱతునా, జనులున్నను; భక్తవత్సలా!

51

♦ చిఱు దొంగాటల యర్థ మింతెఱుంగకే చిన్నప్పుడేనాడి, యి
త్తఱి నూహించితిఁ, "దల్లి ముట్టుకొనినన్ ధన్యత్వమే" లంచు, న
త్తఱిఁ గామాదికచోరవర్గమున కందన్ రాఁడో యీ మర్త్యుఁడ
త్తఱి శ్రీమాతను జేరనర్హుఁడని యర్థమ్మయ్యెఁ గామేశ్వరీ!

52

♦ సుమనోమార్గముఁద్రొక్కి పోవు తఱి సంసృత్యక్రియల్ మధ్యమ
ధ్యమున న్మ్యాజలఁదన్వి నొంది, హిమధామాంశుప్రభాదీప్తహ
ర్మ్యములం జేరి మహాసరోజళియునన్మందీశు నంకమ్మునం
దు ముదంబొప్పఁగ నుండు నిన్నెపుడు చూతున్? శైవసౌఖ్యప్రదా!

53

♦ కాయంబీ భువి జాఱులే మొదలు నీ కాంతాఖ్య నాదూఁడ, "అం
బా"యంచు న్మొరయి పీను దాఁక నను జీవంబౌటనో, బ్రాహ్మణ
ప్రాయంబై జనభక్తిగౌరవసుపాత్రంబయ్యె; ఆ గోవు నే
తాయీ! నిన్నుఁగనెంచి మ్రొక్కెదను నిత్యమ్మున్ శుభావాప్తికై.

54

♦ 'తల్లీ! నిన్నుఁదలంచి'యంచు నొక పద్యంబల్లఁబోతన్న; ఓ
తల్లీ! తత్పరమార్థ మెన్నఁగ షడధ్వన్యూతవాగర్థసం
పల్లాభమ్మును గోరువార, లదె రూపమ్మైన నిన్నేపి, హృ
త్ఫుల్లాబ్జమ్మున నిల్పఁజూతురని కాదో? మూలపద్మాశ్రయా!

55

♦ ఎవరుఁ ద్రొక్కని క్రొత్తదారులను నే నేగఁ; జనుల్లేని దు
ర్గవనమ్ములఁ జరణమ్మనఁ; కసెపుఁజీరల్ నేను దాల్పఁ; గురు
ప్రవరుల్చూపిన దారి, నాపులు కుటీరమ్మందె, యీగుడ్డతో
నె వెసనొప్పెద; ముందు, నిల్తుఁగనెద న్నీజాడలఁ శాంభవీ!

56

♦ జననీ! చిత్తనువంది పద్మవనసంచారమ్ము పిండాండమం
దొనరింపంగని, స్వానుభూతుల మహాయోగుల్ ప్రశంసించి ప్రా
ర్థనముల్చేసిన మాటలే వినుతసూక్తంబయ్యె శ్రీపూర్వమై,
కనలే కెల్లరు నాంతరంబయిన యాగమ్మంచు, క్రీం (ఈం) రూపిణీ!

57

♦ నీ సాక్షాత్కృతి లేని జాపము కన న్నిస్సారమై, గుండు లే
కే సద్దిచ్చెడి మందు కూరిన తుపాకింబోలి వ్యర్థంబగుఁ;
నీ సాక్షాత్కృతి పేరి గుండెగిరినఁ విక్షేపరోధాఖ్యదు
ర్గాసంభేదము చేసి సాధకుఁడు తాఁగ్రైకోఁడె యానందముఁ?

58

♦ ఒక విధమైన మార్పు శ్రితునుల్లమున న్మొను జేయుదీ వదే
నికమగు సిద్ధి యంచు భ్రమాశ్చితబుద్ధి నహంకరించు సా
ధకు గతి, బొమ్మవెంట్రుకల తత్త్వము నంటుటో, పీనుకొక్కవా
లక మగుటో యగుఁ, మఱికలంకమె దక్కును, నిక్క మంబికా!

59

♦ ఇతరులు పాడఁగా విని యదేవనిగాఁ దల యూఁచినఁ రస
జ్ఞత గలవాఁడకే? నిను నచంచలభక్తిని గొల్చి, చక్రసం
తతి కదముట్టు నాదమును దా విని యాదల నింత యూఁపలే
నతఁడె రసజ్ఞుఁడౌ, నతఁడె యంబ! భవత్కరుణాప్తి కర్హుఁడౌ.

60

♦ నిను నెడ లేక యెంచు తటి నీళుల ముంచిన కుండనై, జల
మ్మునఁబడు పంచదారనయి, ప్రొద్దువెలుంగున వెల్గు దివ్వెనై,
యనలమునందుఁగాలు నినుమై పరమైక్యత నొందు వేళ, నా
యనుభవ మేరికిం దెలుపు టమ్మరొ! యన్యము లేమిఁ బార్వతీ!

61

♦ సునిశితయుక్తితర్కముల చొప్పులు రేఁగుకొలంది, నీ స్వరూ
పనిహితమౌ రహస్యమది పాతుపడు న్మతికొంత; ఓ జగ
జ్జనని! కుతర్కముల్విడిచి సామయిమార్గము పట్టి నీమహా
మనువునె కొల్చువారల కమాయవుగాఁగనుపింతు, వంబికా!

62

♦ సుమములఁ గృత్రిమమ్ములను జూచిన యప్పుడు, వాని నైజగ
న్ధములును వర్ణము ల్మదికిఁదట్టునటుల్, శివతంత్రసిద్ధయ
న్త్రములను మూర్తుల న్ననుగొనన్ బరతత్త్వము బోధసేయు యో
గ్యములని బ్రహ్మతుల్యులు మహర్షులుఁ గొల్చిరి వాని; శాంభవీ!

63

♦ అరయఁగ గంటకొట్టు గడియారముఁ బాడెడి గ్రామఫోనునై
నిరతము నిన్జపించినను నీ పరతత్త్వ మెఱుంగఁజాలఁ, డం
తరమున బీజవర్ణముల తత్త్వము శాస్త్రవిధిన్ గ్రహించినన్
'పర'యను పేర నొప్పెడి యుపాసన పట్టువడున్ పరాంబికా!

64

♦ పూజానిర్మలకుంకుమంబు నొసటన్ బొట్టుంచుకొన్నంత నే
నాజాడ్యాదుల నమ్మ పాపుననుచు న్నమ్ముమ్మన సరే; వాఁడు వి
ద్యాజాపక్రియ నాజ్ఞయుండు వికసద్బంధూకపుష్పాభఁగా
రాజిల్లన్ నినుఁగాంచ నేరిచి, ఫలప్రాప్తిం గనుంగొందుమా!

65

♦సుమము న్జుట్టును, ఝుంకరించుఁ, బడు, లేచు, స్వీలు సూచు, న్మర
దము చేకూఱిన యంత మైమఱచుఁ దత్స్వానైకచిత్తమ్ముతో
భ్రమర; మ్మట్టులె నీదు భక్తుఁడు సపర్యాదక్షుఁడై తోత్ర, స
ర్వము నానందరసానుభూతిదశలో వర్జించు; శర్మాకృతీ!

66

♦ నాదోపాసనమంచు యంత్రరవకర్ణమ్ము ల్పెనంగించి, నీ
యాదర్శరంజిలఁ జేయు వానివలెనే, యత్నప్రజంబూని నీ
యాదర్శలోఁగొను వారలత్తఱిని నీ కష్టమ్ము లర్పింపరే
నాదాత్మవ్యవసాయసత్ఫలము శూన్యమ్మౌను, నాదాకృతీ!

67

♦ పులుఁగు నభమ్మునం దెగిరి పోవను ఱెక్కలు రెండుఁ దోఁడయున్
గలిసి సహాయమౌనటులు, జ్ఞానము భక్తియు యోగమార్గమున్
గలిపియె బోధచేసిరి జగద్గురువుల్; పరివస్యవేళలన్
దొలఁగగ నొప్పదిం దెదియుఁ దూర్ణఫలాప్తికి, సర్వసిద్ధిదా!

68

ఆ శ్రీచక్రమునందు సాధకుఁడు నిన్నావాహితం జేసి, స
ర్వాశాపూరకచక్రపూజ తఱి, మర్త్యాశార్థమే చేయు వాఁ
డాశింపంగలఁడే విమోక్షమును? నీ యాథార్థ్య మెప్డేని హృ
ద్దేశాభాసితమౌనె? పూజనమహోద్దేశంబు సాధించునే?

69

జననీ! కోటిశశిప్రభాకరతిరస్కారిప్రభన్ నిన్నుఁ జి
ద్ఘనశాంతన్, మధురామృతాకృతిని స్నిగ్ధశ్యామ నొక్కింతగాఁ
గను నీభక్తున కీజగత్తునెడ సెగ్గంబై బహుత్వంపు వా
సన రోఁతౌచుఁ ద్వదైక్యవాసనయె శశ్వత్స్థాయియౌ; శాంభవీ!

70

దృష్టిమనఃస్థిరత్వములె తేఁకువ వేటరి యభ్యసించి, యా
కృష్టశరమ్ముతోడ గుఱి నేయును దప్పక; ధ్యానశీలుఁడుర్గ
గష్టము నాశ యమ్మనసు కన్నులి విల్కుఁడతోడఁ గొల్వ, సం
తుష్టిని దర్శనంబొసఁగి తోడనె సిద్ధినొసంగవా? శివా!

71

గాలుల్ రెండనుకూలమౌ నెఱిఁగి నీ క్రమస్తుతుల్ చేసి, యా
నేలన్ నీనెలవేడనో యెఱిఁగి, నిన్ మేర్వద్రిశృంగమ్ముపై
కేలాగో కని, నన్ను జాలినటు లేమెక్కించినన్ మెచ్చి, నీ
వే లాలించి వరప్రదాత్రివయి, మమ్మేలొందు దేవి! శివా!

72

నిను 'ఆయాతు'పదమ్ముతోఁ బిలుచుటే నిత్యార్చన్; కటా! సందె వ
ర్పున; నీ రాకెటనుండియో, మఱల నీ పోకేడకో పిండమం
దనుభూతింగొన లేని మాకిదుదె సంధ్యాజపి! యాయుర్ధనా
దిని? సాయుజ్యము సిగ్గు లేకడుగ నిత్తే? వేదమాతా! శివా!

73

♦ అక్షరమాలతో నిను ననన్యమతి న్జపియించు వారి ఫా
లాక్షరముల్ దురక్షరములైనను, నయ్యవి మార్చి నిత్యము
ద్దాక్షరముల్ పొసర్తు, వది యీ విధిపట్ల విపక్షమౌనె? ప్ర
త్యక్షము పక్షపాతము శ్రితావనదీక్షను; త్ర్యక్షరాత్మికా!

74

కరవాలాంచితహస్తఁగాళికను నిన్నన్నంత నే భీతుఁడై,
మురళీహస్తను గృష్ణరూపఁగని నమ్రుండైన భక్తుం డెటుల్
పరతత్త్వజ్ఞుఁడు మృత్యుభీరహితుఁడై భాసిల్లు? ఆ శ్యామసుం
దరుఁడే నీవని యెన్నఁగల్గునపుడే ధన్యుండగున్; గాళికా!

75

విద్య లనేన్ని యైనఁ గులవిద్యకు రా వనయంద్రు పెద్ద; లా
విద్యలు జీవికాఫలదవిద్యలె; మా కులవిద్య యన్న శ్రీ
విద్యను నిన్ను నాకులము పేరఁబరంగు సుషుమ్నలోని స
త్పద్యను బైందవమ్మునకుఁ బంచుట దించుటె కాదె, కౌలినీ!

76

♦ ముదు వెడలింత, కూర్పు చెడిపోనటు గాలిని గట్టి, డాపల
గుడియును నంచు సాఁగ నెద నూల్కొనఁ జేయుట సుస్థిరాసనం
బెడయక తన్మనస్కత ఘటించుటయున్ గురుపాదసేవచేఁ
బడయక దివ్యనేత్రఫలభాజను లౌదురె? సూత్రరూపిణీ!

77

♦ జాతీయమ్ములు గీతముల్ సదువనీ, సంగాదమే చేయనీ,
పూతామ్నాయజటాఘనాదిచణుఁడై పోనీ, మనుష్యుండు, వి
శ్వాతీత న్నిను నాదబీజముగఁ దానన్నింటిలో నెన్నఁడే
నాతం డవ్వనిఁబాడు పెన్వెదురు బొంగన్నంతఁదప్పా? ఉమా!

78

♦ తరువుల నెన్నొ నాటి, యొక దానిని బాగుగఁ బెంప లేమిఁ బం
టరయక కుందువాని గతి, నాసను మంత్రము లెన్నొ నేర్చి, సి
ద్ధిరహితుఁడౌటకంటె, పరదేవమహీజముఁబోలు నీదు మం
త్ర మొకటంది, నిద్దనుపు దారి జపించుట, తల్లి! మేల్గదా.

79

♦ ఇతఁడేదారిని ద్రొక్కు? ఆతని పథంబేదో? యటంచూఁగు వా
డతులభ్రాంతి నిజాధ్వమున్మఱచి, తప్పౌ దారిలోఁ జిక్కి, గ
మ్యతలమ్ము న్గననట్టు, లన్యవరివస్యామార్గజిజ్ఞాసువౌ
నతఁ డేనాఁటికి నిన్నుఁజేరును? దురాశాక్షిప్తుఁడై, శాంభవీ!

80

♦ నినుఁ జక్రాకృతిఁ గొల్చు కేలుపడఁగన్ సీతత్త్వముం దెల్పు నీ
జనికాయార్థ మెఱింగి చక్రగణసంచారమ్ము నే మెచ్చు న
న్ననయమ్మున్ బలుకంగులం గనెడి శాక్తాద్వైతి నే యరాదు నీ
దినముల్ నాలుగుఁ బుత్తునమ్మ! మఱి యీ దేహాప్తి వేడంపఁగన్.

81

♦ అక్కట! రైలుబండి ముఖయంత్రము క్రోసులు నేఁబ పోత్రి, వే
డెక్కఁగ యంత్రశాల నిడ, సట్టిటె చల్లఁగ నౌను; గాని ఆ
నొక్క నిమేషము న్విరతి నొందదు నిన్నుఁ దలంచునప్పుడే
తక్కఁగ నామనోరథము, తానును నీదు స్వరూపమాటనో?

82

♦ అలజడు లెల్ల డుల్లి భవదర్పితమై తగు భక్తవర్యా ని
ష్కలుషమనస్సె నీవయి, ప్రశాన్తము నైహికసౌఖ్యముల్ సుజ
న్ములకు నొసంగుదీ; వదియె నొక్క వచించెను శౌరి స్వీయగీ
తలను విభూతియోగమునఁ దాన మనస్సనుచు, న్మనోన్మని!

83

♦ నిద్దుర కాని నిద్దురను నిల్చి మొకమ్మున ముద్దుముద్దుగా
నుద్దులు పల్కు నీదు సొగసుల్ మఱపౌనటె? అట్టి ముచ్చటే
పద్దున వేసికోఁ దగును, భారతి! శాశ్వతసౌఖ్యమిచ్చు నీ
పద్దరదంబుజామృతము భావిసమీపమునందు నున్నటుల్.

84

♦ ధ్యాస లేకే యొకవేళ నో జనని! సంభాషింతు; వాయుంధ మొ
కన్ని నే తన్పు; నలంకృతాత్మవగు నీగానమ్ములో లాస్య మీ
జనలోకమ్మునె తన్పఁగల్గు నదియే సారస్వతంబన్న; నా
ధ్వని లేనట్టి దదెట్టిదో తెలియ సాధ్యమ్మౌనె? వాగీశ్వరీ!

85

♦ ఆనుగబుఱ్ఱ నీట నడుగంటఁగఁ ద్రొక్కినఁ దేలిపోవు; అ
ద్దానికె బొక్కపెట్ట, నదె వారిని నీరముసొచ్చి తేలఁగా
నీనటు, నీదు ధ్యానరతి యింతగ నచ్చిన మానసమ్ము, నీ
లోన నడంగు లాఘవవిలోలగుణమ్ములు మాని, మానదా!

86

♦ నీదయ నొందు ముచ్చటను నిత్యమనోరణమాను; దానిలో
వాదె జయమ్మొకప్పుడయినన్బలు గెల్పులు దానివౌట, ని
ర్వేదము నొందకీవు కృప పేరిచి యిచ్చిన "సాహ"మస్త్రమే
యూఁడ గడించుకొంటి విజయోన్నతి, నాజ్ఞను నిల్చి, అంబికా!

87

♦ ఉమ! నీదాసుఁడు నైజశీర్షమొక విద్యుచ్ఛక్తికేంద్రమ్ము, హ
స్తములం జూపులఁ దత్ప్రసారణకృదధ్వశ్రేణులై యొప్ప, లో
కము మేలొందన చూచు; స్వార్థపరదీక్షామాత్రుఁడై పోఁడు; సా
జమొ, నీయానయొ? తొంటి సిద్ధుల కథల్ సత్యమ్ము తార్కాణముల్,

88

♦ నీకరుణాకటాక్షరజనీకరకాంతులలో మునుంగ వా
ర్షికతమస్సు నాపయిని రేఁగని నాళులె నాకుఁ బున్నమల్;
చీఁకటు లల్లుకొన్నటు హృషీకబలమ్ములె, నిన్దలంపఁగా
నీక కలంచు నాదినములెల్లను నాకుహువుల్ కళావతీ!

89

♦ అరువది యేఁడు లేఁదలఁచి, యారసి, పెద్దలఁగొల్చి, దేశముల్
తిరిగి, కృతుల్పఠించి, విని తేల్చిన దొక్కటె – నీకృపంగనన్
బరులకు మేలు సేయుట యుపాయము; దానిని మాని, జ్ఞాని యౌ
నరుఁడు మహాత్ముఁడన్న నుడి నమ్మను నమ్మను నమ్మ నమ్మికా!

90

♦ నీకార్యమ్ములు నీదుసృష్టి కెపుడున్ మేల్సేయుటే కాంచి, నా
కీకాయాప్తియు నందుకే యనుచుఁ బ్రార్థింతు న్నినున్; నాకు నో
లోకేశీ! యొరు మేలుసేత వెరవుల్ సూపంగ; నాకయ్యదే
సాకల్యమ్మగు బ్రహ్మసౌఖ్యమనుచున్ సంతుష్టితో నుండెదన్.

91

♦ మాతృకటాక్షమే తగిన మందనుచోట, సమాని నోచు, ని
న్నాతురలోకసౌఖ్యమునకై శ్రమపెట్టుదు; దాన లాతి మే
ల్సేతయు నీదు గొప్ప నిరసించు మహాత్ముని వెఱ్ఱిమోము, నీ
పూతపదమ్ము వైపగుటె ముఖ్యఫలమ్ములు గాఁగ; శాంభవీ!

92

♦ సడలఁగ నీక నిన్బొమల సందున నిల్పఁగ నోర్వకకష్టపు డే
నడుగకె నాహితంబరసి, యివ్వియు నివ్వియు వీణ మీటు స
ల్లడరెడి ప్రేమతోఁ జెవుల నల్లన నూఁదెదు; నీదు బిడ్డపై
నుడుగని ప్రేమపొంగులుతొ లుండునె యింతకు మించి? భారతీ!

93

♦ గదులను బేదవారలను గవ్వయుఁగోరక మందులిచ్చి, ని
ర్గములను జేయఁజూచు పని, కన్నులు మోడ్చి స్థిరాసనమ్ముపైఁ
గదలక జాపముం జలుపు కార్యముకంటెను జిన్న గాక, నీ
దు దయ గడించు మార్గమని తోఁచును జన్మరుజాపహారిణీ!

94

♦ క్రుంగును బొంగుఁగన్పడవు కూర్కున; స్వప్నమునందు మెల్కువం
దుంగనవచ్చు; నాయునికి తోఁచవె తోఁచదు కూర్కునందు, భ
క్తింగడు నిన్నుఁగొల్చుతఱిఁ, గేవలభక్తునిఁ జెంతకీడ్చి పా
లంగుడుపంగ వేళ యదె లాగునఁదోఁచును, భక్తవత్సలా!

95

♦ అన్నంబందుఁ నోషధీతతిఁ, దేహంబందు నీశక్తి సం
పన్నంబౌటను విస్మరించి, జనుఁడౌ వైద్యుండు సేవించుచుం బూ
నొక్కన్న స్వస్థునై ? ఒక్కసారి భవరుజ్ఞు వాత్మమంత్రమ్ముతో
మన్నై యిచ్చిన జీవనౌషధమునఁ మందేల ? సర్వేశ్వరీ !

96

♦ తెగులుం బోలిచి మంచి మందు లిడినన్ దేలండొకం; డొక్కఁడే
తెగులు ల్లేకయె చచ్చు; మందు తినకే తేలున్మఱొక్కండు; నే
నగదంకారుఁడ సన్నగోటి మిగులై, వ్యాధిప్రకోపప్రశా
న్తిగతుల్ నీకరుణావిశేషగతి నిర్ణీతమ్ములౌ; శాంభవీ !

97

♦ "మనసా ! మున్గుము మున్గు వేసరక శ్రీమాత్రంఘ్రినిర్ణేజనా
ధిని, దద్వాత్సలతాంబుధిన్, సకలధాత్రీదివ్యసౌందర్యవా
ధిని; గన్గొందు వపూర్వరత్న" మనుచున్ ధీరత్వముం గొల్పి, ముం
చినఁ "గంటిన్ జెయికందంచు" మునుఁగుచున్ జింతాబ్ధిలో; నీశ్వరీ !

98

♦ బలిమిని బండి యుండఁబిగఁబట్టిన కమ్మని బోలి, సృష్టిలో
వలిదగు నంతయు నిలుపఁబట్టగు శక్తివి; కమ్మి క్రాఁగినన్
నిలువదు పట్టు; మందపుడు నీవులె కావున, ధ్యానవేళలన్
గెలుకుచునుండు నాదు కనునీళులచే నిను, సర్వశక్తిదా !

99

♦ నినుఁగను వేళ నాకనుల నీర్వెఱదౌటను గాంతు వీవు; నీ
కదుఁగవ నొక్క బొట్టయినఁగానను; నేఁటని పిన్న కన్న కు
న్నను నను నేడిపింపఁదగునా ? ఉరకేడ్వకు, నీడఁజూచి బీ
తేనయుకమంచు నవ్వెద వదే నను నూఱడఁబల్కుటా ? ఉమా !

100

♦ చెవులను హోరు, కన్నులను జీకటి బ్రహ్మబింబు పోటు, వే
డివలని దద్దురు ల్వాలువడె న్నినుఁ బ్రాణనిరోధకర్మతోఁ
దవిలి భజింప; దానిఁగని దక్షిణుఁడంచునొ, జాలిగోనొ, న
న్నవన మొనర్చినట్టి కరుణార్ద్రిత మర్మము, చక్రవర్తినీ!

101

♦ పొదిచేఁపక్షదలిచెంతకుస్వాదలిక్రేపుస్మల్లిదవ్వియుచ్చుచో
మదినాడూడకుఁగల్గుసంకటమెమ్మాటలౌను, చక్రేశ్వరీ !
మదినడ్డక బహిరాస్యమైనపుడు సమ్యక్త్వాపమే లేనివా
నిదిధ్యాసంబను కట్లు? వానియెసందీపింతు వేయెన్నఁడేఁ.

102

♦ నాటకపాత్రధారణమనఁ జనినాఁడొక వెఱ్ఱి, ఇర్వదేం
డ్లేటికొ? గొప్ప యంచభినయించి గ్రహించితి; నయ్యో! మన్నడే
బూటకమంచు; నాఁడె పసిఁబూనితి నీనుతు లల్లుచుంజగ
న్నాటకసూత్రధారిణిఁగనంగదు నక్కఱతో నటేశ్వరీ!

103

♦ త్రికరణశుద్ధితో గురుఁడుదీర్ఘకృపామతి నెప్డు హస్తమ
స్తకయుతిఁ జేసి నీమనువు జాగ్గునవైచెనొ, నాఁటినుండి, యం
గకమున మాటలో మది నొకానొక మార్పది నాకె వింత; దీ
నికిఁబరసాక్ష్య మెట్టులగు, నీవును నేనును గాక, శాంభవీ!

104

కన్నులఁజెమ్మలూరుటయుఁ, గంఠము గద్గదభావమొంది, మే
న న్నెలతి పుల్కరింతలగు నాఁటి దశందలపోయుచున్న, నేఁ
డున్నను నొక్కొకప్పుడు కడుంగను లోఁగొను నాయవస్థలో
నున్నది నేనొ? నీవొ? మఱి యొక్కటొ? యీముడి విప్పు, మంబికా!

105

కోర మఱొండు; నాకొక చకోరజనిన్ దయచేయు; మన్యవహా
హారము మాని, విష్ణుపదమందుఁ జరించి, మహైకవీందువి
స్ఫారితమైన చిద్గగనచంద్రికఁ గ్రోలుచు నిర్జరాకళా
కారను గొల్చు చేతను గాంచి సుఖించెద నమ్మ! చిన్మయీ!

106

చరమోత్పత్తినె నీ పదార్చనమహాసౌభాగ్యలాభంబు, లీ
నరునింకేను నటన్న సూక్తి నిజమైనన్ మేలె; భోగ్యమ్ము ని
ల్వర మింతున్నను మేనొసంగు; మది కళ్యాణమ్మొ; నీసేవలే
దొరుకున్మళ్లి, సుయోగ మయ్యదియుఁగాదో, దుఃఖమంబా? శివా

107

అవనికి దింపి తంత్రముల, నన్నిట ధ్యేయవు గాఁగ ధ్యానగ
మ్యవుగ నుతించినట్టి శివు ధ్యానము దేనిని గూర్చియా నభి
న్నవు తనకొట? నిన్నె యని నమ్మిన ముగ్ధుల మమ్ము శాక్తబం
ధువులను బంధుతాగరిమతోఁగని బంధము లూడ్పవమా, శివా!

108

♦ జననీ! పాపమదేమొ, యొక్కఁపుడు నీ జాపమ్ము మంత్రార్థభా
వనతో సాగదు; నాఁడు నాపడెడి తీవ్రక్షోభ మేమందు; భో
జనమా – యిందదు, నిద్ర పట్టదు, సమస్తవ్యాపృతుల్ సచ్చు; ని
కను సాగింతువె నీవు దాసుని పరీక్షాకాలమంచేడ్చెదన్.

109

♦ అమ్మిక! నీ శ్మశాన నిలయాఖ్యకు వెఱ్ఱిమొగాలు, వల్లకాఁ
డిమ్మని చెప్పి, యచ్చటికె యేగి జపమ్మొనరింప, సిద్ధి సి
ద్ధమ్మని యట్లుచేసి పెడదారులు ద్రొక్కి నశింతు; రాశ్మశా
నమ్మన షట్సరోజముల నాళమటంచెఱుఁగంగ లే, కుమా!

110

దాత్రము సర్వసంకటలతాతతి ఖంచును సార్థమైన గా
యత్రిని చిన్ననాఁడిడుదు; రయ్యది శాస్త్రము కాదె? గుప్తగా
యత్రి భవన్మనుప్రవర, మయ్యది చేసిన శాస్త్రుఁడంద్రహా!
చిత్రము, నీకృపన్ బెడసి చీఁకటిఁగోఁబడె లోక, మంబికా!

111

నీ పదపూజవేళ విధినిశ్చితముద్రల పంక్తిఁజూపి, ని
న్నేపదిసార్లొ పిల్చిన నదేటికొ చూపెదు మౌనముద్రనే;
చూపకు మాన్త్రికమ్ములను; మాపు మయత్నసుసిద్ధమైన వే
వో పది సాత్త్వికమ్ములని బోధము చేయనో? చిత్స్వరూపిణీ!

112

చేసెడి నీ జపస్తుతులు చిన్నవె యైనను, నర్థయుక్తితోఁ
జేసిన యప్పుడే యవి సచేతనమౌ; నటు కానిచో వృథా
యాసమె యంచుఁదమ్ములకు నమ్మరొ! సాధకచక్రవర్తి నీ
దాసుఁడు కాళిదాసుఁడనె; దాని గణింప రదేమి పాపమో!

113

అన్యముపై మనం బరుగనట్లు జపింతమటన్న, మంత్రచై
తన్యము పేరి యర్థయుతి తప్పదు; దాన మనఃప్రసాదమౌ,
ధన్యతఁగాంతు, రమ్మఁగను దారి యదే చుఁడీ; దాని కింకు ప్రా
ధాన్యమటంచు నేర్చినను దాని గణింప రదేమి పాపమో!

114

సాహంభావవిశుద్ధసాధకులకున్ సారూప్యమీవిచ్చినాఁ
హాహా! "నాసతి యెవ్వరిందని" శివుం డన్వేషముంజేసి, స
మ్మోహంబందని యానవాలుఁగను, మున్మున్నీవె ప్రేమన్ భవ
ద్దేహార్ధం బతికించుకొంటివట తద్దేహార్ధమందంబికా?

115

నీ తత్త్వమ్మును దెల్పు శ్రీపదముతో నిత్యాగ్రచ్ఛాయయా దేవియే
నీతో త్తా? తదనూద్భవుండు బళిరా! నీ నత్తి మట్లాడుటా?
హేతుజ్ఞానము లేని మాకెటు విడున్ హృద్గ్రంథి? మేలెంచి భా
వాతీతా! విడఁగొట్టు, నాధశానూజార్థమ్ముగా; శ్రీగురూ!

116

అంబా! మా పిత బిచ్చగాఁడెటులు రాష్ట్రాధ్యక్షుఁ గడించెన్? గడిం
చెంబో; యుద్ధము వచ్చుటన్ బరసుఖశ్రీ నందలేరే? శ్మశా
నంబా మీకు విహారమయ్యె? నిట సంధానించుకోనా రహ
స్యంబున్ సాధకపుత్రపాళి కొఱకులా సాయించువా? రంబికా!

117

♦ శ్రీరాజేశ్వరి వీవు; నీయనుఁగు మంత్రిన్నేను; లోటేమియా?
సారైశ్వర్యపురాధిపత్యజనవశ్యత్వమ్ము లీడేఱె; ని
ర్వైరి న్నాకెట నడ్డు లేదు పెనుదారింద్రొక్కుచో; నీదు స
త్కారుణ్యంబె బలంబు; నన్విడకుమా, గాయత్రి! గేయప్రథా!

118

♦ సతతమనోజ్ఞపద్మవనచారిణి! పద్మిని! మన్మనోమధు
వ్రతము పిపాసితంబు, మకరందభరాంబుజ మందుదాఁక, ని
గ్గతి భ్రమరాఖ్యమై తిరుగఁగాన సహస్రదళాంబుజాతసం
స్థితి నిడి తన్ను మోమధుమతీ! యెటఁ ద్రెళ్లునొ, దీనదీనమై.

119

♦ అమవస చూడ్కినో, చలనమందని పున్నమచూపులోనొ, పా
డ్యమి కనుబాటునందొ, నిను నారయ లేని దినమ్ము దుర్దిన
మ్ముమ! సతిమూర్తిగానొ, యొక యుత్తమ తేజము గానొ, మంత్రరూ
పముననొ దర్శనమ్మిడుము, పాయక యన్ని యవస్థలందునన్.

120

♦ ప్రతిపన్ముఖ్యకళానిధానమయి, శశ్వత్ స్థాయివై, 'సాద'నా స్తుతవౌ నీవు సదాశివాఖ్యపరవస్తువ్యగ్రవై, చంద్రికా ప్లుతసౌధాగ్రమునందు నిల్చుతటి మీపూతాంఘ్రులన్మ్రొగ్గి, నా స్థితియే నేనెఱుఁగంగ లేని సుఖమందే తేల్చుమమ్మా! ఉమా!

121

♦ సరదాతో మెలుమట్లు పద్మవనిలో సంచారముం జేయు, ని న్నరయంజాలను గాని, కల్పవనిలో నాత్మేశుతో నున్న నాఁ డరయంగ లేనటె? నద్మ మీసుతుఁడనై యాశుకర్తృంబు నీ చరణద్వంద్వమునందు లీనతను గాంచన్లేనె? చక్రేశ్వరీ!

122

♦ సురవరవందితా! త్రిపురసుందరి! త్వద్భజనాప్తి ప్రాణికిన్ జరమభవమ్మనందె, యను సాధువచస్సును నమ్మి మ్రొక్కెదన్ ఎరగుట లేదు నీకు నిజమింతయు వెన్కటి పుట్టులందు; నీ కెరగుట యుండదింక; నిపుడే కయికొమ్మిడినన్ని జోతముల్.

123

♦ తన పని యన్యబాధకవిధమ్మున వరాజిన వెంటనే కనుం గొని సవరింపకున్న నొనగూడును మచ్చ యటంచునో, సృజిం చిన మల వేడి తగ్గఁబయిఁజెట్టుల దట్టముగాఁగఁబెంచి, చ ల్లని వలికెన్నొ కొండసెలలన్ సృజియించితివమ్మ! నేర్పునన్.

124

♦ అతికఠినాద్రిరాజతనయాత్వము నొందిన నీదు మానసం బతిమృదుతన్వహించుటది యబ్రమె? పార్వతి! నీదు సృష్టిలో నతిమృదులాత్మలందుఁగఠినాత్మలు పుట్టఁగఁబన్నినట్టి నీ యతితరహా వ్యతిక్రమము లన్వయసిద్ధములా? మహేశ్వరీ!

125

♦ మనుజు లెవ్వర్లోల పనొక మందరి కావలెంగాని, పిల్లికే
దో సలక గల్ల, గడ్డి తిని తోడనె క్రక్కున మానుసంచుఁజె
ప్పిన దేవరమ్మ! లోనలదు విశ్వవిధాయిని! నీవె నీదు స
ర్జనపరిరక్షణక్రమవిచారము చేయుచునుందు వార్ద్రివై.

126

♦ నినుఁదలపోయు వేళ యని నిద్దుర లేపెడి యెఱ్ఱజుట్టుపుం
జునకిదె జేజె; తప్పు ములు చూపని సద్ఘటికారమట్లు చే
సిన దేవరమ్మ? నీ యఖిలసృష్టికి మేలె ఘటిల్లునట్లు చే
యని దొకటున్న దే? పరదయాకరి! శ్రీకరి! కుక్కుటేశ్వరీ!

127

రే చూపే యిడ కొన్ని జంతువులకుఁ, రేచీఁకె కొన్నింటికిఁ
రేచూపు న్బగలింటి చూపునిడి కొన్నింటి న్దమింబ్రోచు నీ
వీ చాతుర్యము, "సృష్టిలోపల వెలి న్వీక్షించి రక్షింతు నే
నే చూ" యంచును దెల్పుచుంటకె ప్రదర్శించితే మొ? లీలావతీ!

128

నిను ధ్యానించు చభిన్నతన్మదిని సంధానించి మోదించుచుఁ
ఘనమౌ సాత్త్వికభావసిద్ధినగు నాకన్నీటి మిన్నేట, మ
జ్జనమౌ వేళను, నన్నుఁగూడుకొని సుస్నానాంద్రివౌ టందుఁద
ప్పునె నీకుఁ? గుఱుతించు టెట్లనుభవంబుఁ జెప్పవే, శాంభవీ!

129

♦ ఎక్కడఁ బ్రేమవల్లి కొనలెత్తెదొ యక్కడఁగాలు పెట్ట; విం
కెక్కడ మచ్చరాలు తలయెత్తునొ యక్కడ నిల్వనొల్ల; విం
కెక్కడ భక్తికి న్మలినమేర్పడు నక్కడఁగాపుదింప; నీ
వొక్కెడ నుందు, వేడ సుగుణోన్నతి మూఁగునొ, యాడనే; రమా.

130

♦ హారుఁజేపట్టఁదసంబు నూఁకు తతి నా కాస్కైనఁజేకోని ని
ష్ఠురతంబూని యపర్ణ వైతివి; సమర్క శోషింపఁగా నేమొ, యీ
నరజన్మంబిడినావు; కష్టతపముంగావింప నేనోప; నే
కరణిఁజూచిన నీకపర్ణుఁడను నేఁగాఁజాల; శైలాత్మజా!

131

♦ నీమృదుపాదపద్మసుధ నిచ్చలు సంగముఁజెమ్మచేయు. నీ
నామసువర్ణమాత్రములె నమ్మికఁతోఁచును మందు గాఁగ, నా
యామయ మాస్పచోట, గుణమల్పమె యాటకఁగారణమ్ము
ప్రేమసుధానుపానమది వెల్తి పడంగనా యేమొ; పార్వతీ!

132

♦ ఖ్యాతి గడింపనీ, కడు మహాత్ముఁడంచు జగమ్ము కొల్వనీ,
నీతులు పల్కనీ, జనని! నీ నుడియా శ్రుతి నీవుగా నెవం
డేతఱి నెన్నకే దవుల నేగు చహంకృతి రెచ్చి పల్కునో
యాతఁడు భూభరమ్మనుచు నవ్వెడి గుండెగిరింతు; చండికా!

133

♦ అపయశమున్నచోట, సుత నమ్మి గడించెడి చోట, సత్యవా
క్యపగతమైన చోట, శరణార్థికి భంగము గల్గుచోట, సా
ధ్వపకృతి యైనచోట, సదయాళుత మీఱెడి చోట, మన్వు వి
త్రపమయి పోవుచోట, లలితా! మఱుఁగాదువు; శీలమోదినీ!

134

♦ ఆఁకటి బాధ బీదకు, ధనాఢ్యుఁడజీర్ణరుజుండు; పేదకుఁ
దోకము లెంతో మంది; ధని తొయ్యలి గొడ్డుది; గానొనర్చు నీ
పోకడ యర్థవంతమె? విభుత్వము కద్దను బెట్టి కాని, ని
ర్వ్యాకులమాచు నీదు ప్రజ భాసిలఁజూడవదేమి? ఈశ్వరీ!

135

♦ అమృతస్యందిసరోజరాజమొ కదా, అమ్మా! భవత్పాద; మ
య్యమృతమ్మే కద నీదు నామ; మవి బాహ్యాభ్యంతరాస్మచ్ఛరీ
రము సిక్తమ్ముగఁ జేయకుం డెపుడు? నోరక్షామందులే మ్రింగి, రో
గమడంపన్ దలకొన్న నీ సుతకటాక్షం బేది? చక్రేశ్వరీ!

136

కాళీ! యంచును బూజ సేయువఱకే కాళీత్వమున్ బొందు, మా
ప్రేమాలన్నిల్చెద; 'వమ్మ!' యన్నపుడు మాపుత్రత్వ మొందుంక్షి, యా
పై లుప్తమ్మగు నద్దియున్; బిదప నాద్వైతమ్మునుం జాలు; నే
నే లేనప్పుడిఁ కేమగున్? జనని! చణ్డీలీల యింతే కదా!

137

తన మెయి సబ్బుతోఁ గడిగి తాల్చు మడుంగుల; నింట ధూళిమా
ర్జన మొనరించి యాసనము సర్దుకొనున్; నినుఁ బిల్చి మానసా
సనమున దుష్టవాసనరజస్సుఁ దొలంపని భక్తవేషియా
తనయుని పూజలెల్లను వృథాకదె, నీవట లేమి నంబికా!

138

అమ్మా! మముం గలంచు పరమాపదలం దొలఁగింపుమన్న వా
జమ్ములఁ గూడి, మేముఁ "బరమాపదఁ బెట్టకు" మన్న యట్టి వా
క్యమ్మున "అమ్మ నేమఱుట యన్నదె మా పరమాపదర్థ" మ
ర్థమ్ముల నీకుఁ దెల్పు నపరాధము సైఁపు; పదార్థరూపిణీ!

139

దినదిన మంగుళమ్ము కొలఁదిన్ దఱుఁగొందు వివేక మొక్కటే
జనకులఁ బూజ్యులన్ దృణము చాడ్పునఁ జూపెడు; నట్టి చిత్తమే
యనువున నీయెడం దిరుఁగు నమ్మరో! యమ్మతనమ్ము పుత్త్రిజీ
వనకృతకృత్యతాఫలవిభంగక మాటది ధర్మమా? శివా!

140

మన బాంధవ్యదృఢత్వముం దెలియకే మన్నాఁడఁ గొన్నాళ్లు, నా
చినవాఁడబ్బిన సందెహాప్పు నుడులన్ జింతించి యాథార్థ్యమున్
గని, నేఁబిల్చిన యంతఁ గాదనక రాకల్ పోకలుం జల్పు నం
బనుగా నెంచి, యభిన్నతన్ దెలిసి సేవల్పూనితిన్ శాంభవీ!

141

అలవడి పోదు మేమొ, యెవ్వరైనను ధారుణి నెన్మిదంగముల్
దల ఁడ మ్రొక్కరే; నపుడు తప్పౌనె? నీకిటు లెక్కలేని భ
క్తు లెరఁగు వేళ; నంగములతో మనసున్నదొ లేదొ చూతు, వా
తెలివి హుళక్కి మూఁకగుటఁ దెక్కలిఁ జిక్కుటఁ దప్ప దంబికా!

142

తనతో నెన్నఁడు లక్ష్మికిన్ గరుడుపైఁ దావిచ్చునట్లే, విరిం
చనుఁడున్ వాణికి నంచ వెన్నున నెడన్ గాన్పించు, శంభుండు నీ
కునుఁ జోటిచ్చు వృషేంద్రు వీపుపయిఁ, గొంకుం దీర్పుమా; నీదు వా
హనమా సింహము నెక్కనీయ విది మర్యాదా? సతీతల్లజా!

143

అనపాయాప్తకళత్రుఁ డొక్కఁడును, భార్యాయుగ్మఁ డొక్కండు, నీ
తనుజాతుల్; గురుశంకరుండెటులు నిర్ధారించెనో వారలన్
వనితాసంగ మెఱుంగరంచు గుహభావమ్మింత గుప్తమ్ముగాఁ
గ నెటుల్ శంకలు తీఱు, మా కఖలమాతా! తెల్పవే, శాంభవీ!

144

కృప నీలత్వము నజరత్నమునం గీలించి, యీ నీదు యం
త్రపటుత్వమ్మును గాంచి తేఁజెడదు; వ్రాతల్మాఱ్పులు న్నీసుమా
త్వపవిత్రోక్తివికాసముల్ చలుప శక్తంబౌను; గాయత్రి మా
త్రిపురాదేవి సుసార్థకాఖ్య యను కీర్తిం బొందు దీవున్; శివా!

145

సలిలజలజాతపుష్పముల శారభవంతము లెన్నొ సృష్టిలో
మొలసిన, నీపదమ్ములకు, నేమిటి చిత్రము వేరె కాన్కగన్
జలభవమైన పద్మముల వాటిగఁ బెట్టఁ గవిసు భావముల్
దెలిసిన వాఁడె చిత్రమును నీకిడఁజాలెడి భక్తుఁడంబికా!

146

అనుగొనకున్న వాక్కుపు దపూత్న సుసిద్ధము లౌటయున్ దలం
చిన వాటి వేళ నిష్ఫలతఁ జెందుటఁ జూచియు, నాగ్రహమ్ము న
న్నలమును; చిత్ర మయ్యది, యహంకృతియో, భవదీరణమ్మొ, నీ
విలసితమే యెదైన నలవే తలపోయఁగ మాకు? శాంభవీ!

147

గిరివర మెత్తెఁ గృష్ణుఁడని కీర మనంగనె, రాధ శక్తిసం
చరణము చేయదే నలఁడు శక్తుఁడె? యంచును గోర పల్కు; నీ
వెరువున భేదకల్పన మభేదమునందగు, నేను లీలలన్
జరిపెదు నంతకంచుఁ బ్రియసంతతి కీవె వచింపు మంబికా!

148

పితృవనమ, న్నగమ్యపుటభేదన మన్న, సుమేరువన్న, రా
జతగిరి యన్న, శీతగిరిసానువులన్న, ప్రయాగమ, న్నభీ
ప్సితమగు నీవిహార; మొక వేడుక తీర్పుము నీదుపాదుకా
ద్వితయము మోచు నిష్టతమభృత్యునిగా నను నేలుటే; శివా!

149

ఒప్పుల కుప్పవంచు శ్రుతు లగ్గడ చేసెడి లోకమాత, వీ
తప్పుల కుప్పఁ గను కతంబిదె - తొంటి బహుత్వవాంఛితం
బిప్పుడు తప్పెగన్ మఱల సృష్టికినా సర కేది? పెద్దలై
యెప్పుడుఁ దొంటి స్వేచ్ఛ కెదు రేగరు మళ్ళి, యథార్థ మీశ్వరీ!

150

కోరికఁ జంపఁ గోరుటయుఁ గోరిక కాదటె! నీవు జాగరా
కారము నొందు హేతువది కాదటె కోరిక? మాఱుఁ దప్పునే
కోరిక పుట్టినన్ ఫలముఁ గోరని దానిఁగఁ జూఁచితేని, నీ
కోరికఁ బోలి నాదియు సకృత్త్వ ముకుళిస్సిత మౌను, శాంభవీ!

151

వెలపలి యంకపీఠమున విఘ్నహరుండగు నొక్క యన్న, డా
పలి తొడపీఁట శక్తియుతబాహుఁడు రెండవ యన్న యుండఁగా
స్థలమెది నాకటంచును విచారము లే, దిఁక విఘ్నశత్రుహ
స్తల కడవాఁడ నైనపుడు నాకెడ నీ హృదయమ్మె; అమ్మరో!

152

చేయను, జేయకుండఁ దొలి చేసిన దానిని మార్ప, శక్తవీ
వే యని శాస్త్రదృష్ట; మిపుడీఁగదె నీదు కరాంగుళీయకం
బా యజు కంటఁ బెట్టి, భవదాజ్ఞగఁ బూర్వము నానొసంటఁ దా
నే యహితంబు వ్రాసె, నది యిప్పుడ దిద్ద నొనర్తుఁ జండికా!

153

♦ శ్రితులం బ్రోచెడి కార్యమందుఁ గడు నిర్నిద్రంబు నీ దీక్ష; దు
ర్మతితో విస్మృతిఁ గూడుచుంట నఘకార్యవ్యగ్రుఁడీ బిడ్డ; సం
సృతి నీచేతిది; పుత్త్రరక్షణము నీకే చెల్లు; నీమేలె నే
నతిదీనంబుగ వేడుకొందును; పరాకా? తల్లి! జ్ఞానాకృతీ!

154

♦ ప్రోచుట నీదు వంతు; విసువుం దలపోఁతల నొందకుండఁ జే
సాచుట నాదు వంతు; నిజసంతతి దైన్యము నొందుచుంట నీ
యౌచితి కెంత లోటొ; యరయన్ భవదాకృతియైన సృష్టిలో
దాఁచక తెల్పుదీపరమధర్మమె; దానిని గాచుకొమ్మమా!

155

♦ పెట్టిన తెల్వి కొంచె, మొకవేళ నదే తలక్రిందు చేసి చే
పట్టిన దివ్వటింబలె విపత్కరమౌటను గాంచు, నీది కా
నట్టుల యూరకుండుటది న్యాయమె? బిడ్డకు వస్తువిచ్చి యె
ట్టెటులు వాడుటో తెలుపవే యవివేకికి? బుద్ధిరూపిణీ!

156

♦ ననుఁగన్నమ్మగ నిన్నె చాటుకొనుచున్, నాయాభిజాత్యోచిత
మ్మున్ నదీనమ్మగు సాధుమార్గమున నేఁబోవున్న లోకమ్ము న
న్ననదే నీచుగఁదల్లి! నీవె సకలాంతర్వ్యాప్తిగాఁ బల్కు ప్రా
మినుకుల్ సత్యముకావె? త్రిప్పకొను నన్నుద్ధారి, రాజేశ్వరీ!

157

♦ తలుపు ల్తాళముఁ లొప్పనట్టివి, నవద్వారమ్ము లున్నట్టి, యా
యిలు సూపించితి వుండుమంచు, జననీ! యే నెట్టివాఁడైనఁజో
రుల నడ్డంగలనా? ప్రధానమగు దారుల్ రెండు మూయించితే
ని లవమ్ము న్వెఱలేక, యుందె నిలుతు న్నీసేవలే చేయుచున్.

158

♦ నీడను బాతిపెట్టుమని నీకు విధించితి నన్నయట్టు, లీ
పాడు తలంపుల న్నెడపుపాటు విధించితి; సృష్టిచేసి కా
పాడుదు, లోనికీడ్తు నను నాట తలంపుల కాల్వ కాదటే?
వీడదు నిన్నె; నన్నెటులు వీడు? ఉపాయము నీవె చెప్పవే.

159

♦ ఇంతటిదాఁకఁజేసినది యెంతయు కాదు లవంబు; తల్లి కొ
ల్వెంతయొ తక్కియున్నది; మఱెన్ని యుపాధుల నెట్టివిచ్చినన్
జింతిలనమ్మ! "మెచ్చితిని సేవలకు న్విడనాడ నిన్ను" న
న్నఁటకుఁబంతగింతు నధమాధమ పుత్త్రిఁడనౌట, మొండినై.

160

♦ ఇంటిని వీడి పోఁడు, గ్రహియింత మటన్నను గానరాఁడు; ము
క్కంటి నొసంటి కంటి సెగలఁగాల్చిన నాఁడు దయార్ద్రదృష్టితోఁ
గంటివి తల్లి! ధ్యానికపకారముఁ జేయునటంచు నెంచలే
కుంటివి; కామచోరగతికుంఠనముం బొనరింపు మిప్పుడేఁ.

161

♦ వనితల చేతి బొమ్మనయి, వాంఛల చేతులలోని బొమ్మనై
యెడయక యాడినట్టి మతిహీనుఁడటంచును వీడకమ్మ! ఆ
వెడవెడ యాటలందు నిను వీడని నాచరితమ్ము గంగలోఁ
బడు కుసుమాలమై పరమపావితమే కదె; సర్వసాక్షిణీ!

162

♦ బెల్లము గల్గు చోటు కనిపెట్టఁగఁ జీమకుఁ బెట్టినంత జ్ఞా
నోల్లసనమ్మె పెట్టిన, వృథోద్యమినై పరతత్త్వసిద్ధికై
తల్లడ మొందువాఁడన టె? తల్లి! భవత్కృప యిప్పుడైన రా
జిల్లఁగఁ జూచితేని నినుఁ జేరవలే పసిపట్టి? యీశ్వరీ!

163

♦ ఏడుపుతోనె పుట్టుటయు, నేడుపుతోఁ డనె చచ్చుటన్న, నా
యేడుపె నమ్మదెల్ల నన నేమిటి కబ్రము? కన్నుమూసి నిక్క
జూడఁగ వచ్చు కన్దదుల సోనలు కారెడి నాళ్లె, తోఁచ రా
వేడుపునాళ్లుగా; సుఖమయీ! యవె మా కనయమ్ము నీయవే.

164

♦ జగతిని నాదు పోకడలు చప్పఁగఁ జర్విత చర్వణమ్ముగా
నగపడ నోర్చు నా బ్రతుకు నందము, గాబున మున్గు తోఁటమై
వెగటనిపింప, మళ్లి చొర బీతయి, నీదయపేరి ప్రొద్దుచేఁ
బొగయువమట్లు వే యడఁగి పోవనె కోరెద, భక్తతారిణీ!

165

♦ అనుకరణమ్మున న్వెలితియా ముదమందుచు, మింటఁజిల్లులం
బొనరుచు డాబుతోఁదిరుగు పుట్టువొసంగక, గోవుగానొ, భూ
జనిగనొ చేసి, నీతెలివొసంగియె యున్నఁబరార్థనిష్ఠతో
మని నినుఁజేరి, యీదెసకు మళ్లుదునే మఱి తల్లి! శాంభవీ!

166

♦ నెత్తుటి బొట్లతో సరిగ నిల్చిన పీమెయి నాదొసంగు; లు
వ్వెత్తుగ రెండిటింగలిపి యేర్పచె మేలగు; వేఱు వేఱటం
చెత్తులు వేయుదేని, మెయి యెత్తుట మళ్లియుఁదప్పదంటె? యీ
బత్తుఁడు నీపదాంబుజము పట్టుట యిందుకె కాదె? ముక్తిదా!

167

♦ మమకారమ్ము శరీరహేతువను సమ్మానోక్తి నే నమ్మి, నా
మమకారాహమిక ల్దొలంప నిను సంప్రార్థింతు నే; నట్టిచో
"మమ మాతా పరమేశ్వరీ సకలసంపద్దాయినీ"యన్న ని
త్యమమత్వ మ్మొడలించినన్ మఱల మేతాల్పున్నదంటే కదా.

168

♦ చల్లని తల్లి! వేములను జాటుచు వెల్తిపడంగ నీకు; నా
యుల్లమెఱుంగుదీవు; భవదుద్ధురసత్కృప నేనెఱుంగుదున్;
మెల్లఁగ దిద్దఁగాఁదగును నేరములున్నను మొట్టి మొట్టి; నా
తల్లి మహేశ్వరేశ్వరి కదా యను ధైర్యము వీడనీకుమా.

169

♦ మృగధరు హానివృద్ధులకు, మేదిని నిల్చు సముద్రవారికిన్,
ఖగతిఁజెలంగు గాములకు, తమ్మితలమందఁగు భూతరాజికిన్
జగతిని సస్యపాలికిని జక్కని లంకె బిగించు నీదు ప
న్నుగడలు సృష్టిరక్షణవినోదములే కదె; విశ్వసర్జనీ!

170

♦ జననీ! చిత్రవిచిత్రరూపమగు నీసర్గం బదెట్లైనదో
మనుజామర్త్యులు నెన్న లేరనుట ముమ్మాటి బ్రమా; దీనిఁ జే
రని యట్లుండియుఁ జేరి, నాయికవునై రాజిల్లు నీవేని, సృ
ష్టినిదానమ్మిదొ తెల్ప లేవొ, యనుచుం జింతింతు; కామేశ్వరీ!

171

♦ పిడికిట మబ్బులంబిడిచి విశ్వముఁదన్పుదు వానరూపునన్;
పడఁకులఁదొల్చి తెచ్చెదవు వాఁగుల; నంతన నీటి తిట్టకున్
వడివడి దొడ్డి కాలనటు పంపుదు; విట్టులు గాసి యొంతయో
పడెదవు; నీదు పన్నుగడపట్లఁదమింగ దె; లోకరక్షికీ!

172

♦ మున్నీరెవ్వరు త్రవ్వి? రాకడలి పెంపున్నింప నెవ్వార లే
ళ్ళన్నిర్మించిరి? వాని కేతముల నేలావర్లు నీర్వెట్టి? రీ
విన్నాణమ్ము దురూహ్య మోజనని! నీవే సృష్టిసంరక్షకై
పన్నంజాలితి, వేరి శక్యమిది? విశ్వాధార! విశ్వేశ్వరీ!

173

కాలాద్రిద్రుహిణాండముల్ సకలము న్గల్గించి యందుండు ని
ద్దీలా గిచ్చటు నంచెఱుంగ నిను నేమింపంగ నెవ్వాఁడునుం
జాలండౌట నుమా! మహాయశమునన్ స్వాతంత్ర్యము న్నీవె యై
పోలన్నీకె యశఃస్వతంత్రపదముల్ పొల్పారె నామంబులై.

174

♦ నినుఁబూజించిన నీదు లోకము, నిను న్గీర్తింప నీచేరువన్
నిన్ను సేవించెడి వారిఁజేరి పలుకన్ నీసాటి రూపంబు, నీ
తనువే యీస్థిరజంగమంబనుచు ధ్యానింప నిన్జేరుటన్
గను నీభక్తుఁడు; వింత! యోజనని! ధన్యత్వమ్ము వేఱున్నదే?

175

♦ వాగస్త్రమ్మున దండకాటవిఁ జల్పెంజాలె నొకఁడు స
ద్భోగప్రాజ్యము రాజ్యమున్; సమరభూముక్తాసుయోధాళిఁదా
నేగాసిం గొనకుండ లేపె నొకఁ; డీయెత్తెన్న, భక్తుండు నిన్
లోఁగొంటే కదె; నేఁడసాధ్యమగునా లోకేశి! నిన్గొల్చినన్?

176

♦ నిను స్వాధీనఁగఁ జేసికొన్నపుడు సంజీవక్రియామారణా
స్త్రనికాయాత్మకవాక్స్వరూపిణివిగా రాణింతు; వాకందువన్
మనుజుం డెన్నక నేఁడు పన్ను నొక సంహారాస్త్రమే; నేను మే
ననుచున్నంతకు నాతఁడిట్టి శ్రమకే యగ్గంబగున్, భైరవీ!

177

♦ హరి యిచ్ఛం గొని తానె పుట్టు ననుటమ్మా! నమ్మ; నెవ్వాఁడు ద
ర్భరశోకాకులగర్భగోళవసతి న్వాంఛించు? ఏ వెఱ్ఱి య
ప్పరకోలాదికనీచవేషములఁ దాల్పం గోరు? నీ యాజ్ఞకుం
బరిబద్ధుండగు చేతనుండగుట సంప్రాప్తించె నవ్వేషముల్.

178

♦ నవనాథాగ్ర్యశరీర వీవు; పరమానందైకమూర్తిప్రధా
న; వనాధావనశీల వీవు; సతతాన్తఃపూజనవ్యగ్రమా
నవనాథాకృతి వీవు; భక్తజనతానంత్యప్రదానాఢ్య వా
నవరాత్రార్చితదుర్గ వీవు; నవయజ్ఞప్రీత వీవచ్యుతా!

179

♦ ఇడుమలఁ బడ్డవాఁడు స్మరియించిన బీతెడలింతువమ్మ! స్వ
స్థుఁడు తలపోసినన్ బరమశోభనబుద్ధి నొసంగు; దెట్టి లే
వడినయినన్ దొలంపఁగల వారలిఁకెవ్వరు? మేలొనర్చుచో
నెడగన వెట్టివారయిన నెప్పుడునుం గరుణార్ద్రచిత్తవై.

180

♦ అమ్మా! భక్తులకెల్ల నీవె హృదయంబై యుండుటన్ వారి క
ర్మమ్మే నీసుఖమౌను; వారల యమర్షమ్మే త్వదీయాతిరౌ
ద్రమ్మౌ; వారి కృపావిశేషమె భవత్కారుణ్యమౌ; వారి వా
క్యమ్మే నీయుడివోని మాట యగు; భక్తాకార! రాజేశ్వరీ!

181

♦ హరి యొక్క పాలపాపఁడటు లబ్ధిని మఱ్ఱిదళంబుపైని, ప
త్సరసిజముం గరాబ్జమునఁదాల్చి, ముఖాంబుజమందుఁదార్చి, గుం
గురులిడఁజిచ్చకొట్టి చిఱుగుర్కలు గ్రమ్మఁగ జోల పాడి, యా
దరమునఁగాచినట్టి సుఖదాయిని, తాయిని నిన్నుఁగొల్చెదన్.

182

♦ జయదా! కష్టదినాలు సౌఖ్యదములౌ సద్వేళలౌచున్; బరా
జయభీతుల్ జయహేతులౌను; బలియౌ శత్రుండును న్మిత్రుఁడౌ;
ప్రయతాత్మ న్నినుఁగొల్చు భక్తులకు సంప్రాపింపరానట్టి వే
వి? యనంతమ్మగు శక్తిసంపుటము నీవే కన్న; రాజేశ్వరీ!

183

♦ నీవే యల్గినఁ జీమ బెబ్బులి యగున్; నీవల్గినం జిచ్చు నీ
రై వోవున్; జగదీశ! నీసెలవు లేకల్లాడ దాకైన; లో
కావస్థల్ సకలమ్ము నీముదలచే నట్లట్లు సాగున్ గదా;
దేవి! సర్వము శక్త్యధీనమన సందేహింతుమే? చండికా!

184

నిను మా భారతదేశజుల్ కొలిచి 'వందేమాతరం'మంత్రమున్
గొని యీ చిప్పస్వరాజ్యమే కొనిరి; యింకన్ గొప్ప స్వారాజ్యవి
మ్మన నీవే? యపవర్గరాజ్యమును దెమ్మన్నన్, సరే'రాజ్యదా
యిని'కాదన నేర్తువే జనని! మాకీ మంత్రమే చాలదే?

185

♦ 'వందే మాతర'మన్న మంత్రజపమే ప్రారబ్ధమై, రాజకీ
యాందోళనాహవమందు గెల్పిడినదై యానందము న్గూర్చె; నే
మందుండేనియుఁగాదనంగలఁడె? శ్రీమాత్రంఘ్రిసంసేవచే
పందన్ రానిది లేదటంచు మఱి సాక్ష్యమ్మేల? రాజ్యప్రదా!

186

♦ రామాంఘ్రిద్వయి సోకి కాన నొక ఆ రామాకృతిం దాల్చె, వి
శ్వామిత్రుండు సురాళి దద్దఱఁ బ్రతిస్వర్గంబె కల్పించె; ఘో
రామర్షుండొక మౌని సాగరుల నీఱై పోవఁగాఁ దిట్టె; నీ
వే మాఱాఁగఁ దదాత్మగాఁ గలిగె నీవింతైన మాహాత్మ్యముల్.

187

♦ మొదలిటి జన్మలందెపుడుఁ బొందని నీభజనమ్ము, లేమహా
త్మ్మ దయనో నేఁడు కల్గ మఱి పుట్టువు లేదను నాప్తవాక్యమం
దెదఁగొంతుకేల? వత్సరము లెన్నియొ చీఁకటినిండి యున్న యా
గదినొక దివ్వెతోఁ జనిన గ్రక్కునఁ జీఁకటి మాయదే? శివా!

188

♦ కామేశార్ధమవో, తదంకగతవో, కామేశ్వరాకారవో,
నీ మేసామును నీవె యిచ్చితివొ, తానే సాము నీకిచ్చెనో?
నా మేమర్మమె తెల్చుకోఁదగని శ్రేనా మానికంబెంచు, టీ
మా మాయావృతి వీడనంత కిదియే మా తెల్వితేఁటమ్మికా!

189

♦ కపటస్వాంతులు కాని యోగులు చిదాకాశమ్మునన్ స్వేచ్ఛమై
యపనీతప్రతిబంధులై మెలఁగ, సర్వాత్మైక్యసంధానుభూ
తిపదంబందున నిల్చు దానవగుటన్ దేవాదిదేవేశి! నీ
యపవర్గప్రదసంజ్ఞ సార్థమగుఁగాదా; రాజరాజేశ్వరీ!

190

♦ జననీ! ద్వంద్వసమాసమందు, శ్రుతిశీర్షావాక్యంబులన్, వద్దు ప్రె
క్కున నగ్రస్థితి నీది; వంద్యపదభిక్షుండైననుం దల్లికే
వినతు ల్సేయక తప్పఁ దీవిధము భావింపంగఁ బ్రాముఖ్యమున్
జననీసేవకె వేద మిచ్చెననఁగా సందేహమా? శ్రీమతీ!

191

♦ రవియుం జంద్రుఁడు పంచభూతములు క్షేత్రజ్ఞుండు, నిర్మాల్గు నీ
ధవు దేహమ్ములటన్న సర్వమును నాతండంటయే; నీవు నీ
ధవు మేన న్సగమన్న భిన్నముగు నర్థంబున్నదే? అష్టమూ
ర్తి విశేషమ్ములు నీవె కాఁదగదు కాదే? శంకరార్థాకృతీ!

192

♦ జనకుని ప్రేమ మేయమును శాసనదీప్తి కఠోర; మమ్మ శా
సనమొ, యమేయవత్సలత జాఱని మాధురితోడిదంచు, మా
కనుభవమాట నిన్ను విడ - మైనను దంష్ట్రికఠోరవార్ధమే
ఘనమను వారలుంగలరు కాదె? యభిన్నత నెంచి శాంకరీ!

193

♦ ధనులై, రాజ్యరమాగృహీతకరులై, ధర్మజ్ఞులై, ప్రజ్ఞులై
యనుకంపామయులై, కవీశయశులై, యాశాసరత్కీర్తులై
తనుజానందవిహారులై, సుతనులై, దైవారు వారెల్లఁ ద్వ
న్మనుసిద్ధిం గనినట్టి వారలె కదా; మాతల్లి! కామేశ్వరీ!

194

♦ దినము న్నెట్టును రాత్రి; ఆదినమె రాత్రిన్నెట్టు; శుక్లమ్ము వెం
టనె కృష్ణమ్మను పక్షు; ముత్తరము వెంటన్ వచ్చెడిన్ దక్షిణా
యన, మీసక్రమచర్య నీదనఁగ వింతా! కాలచక్రమ్ము నీ
తనువై యొప్పుటఁ బూజ్య, వో సకలమాతా! నీవె కాలీప్రథన్.

195

హరి శక్రాదిసమర్చితంబయిన విద్యారాజమే మాకు నా
దరువౌటంగనఁబతనపాతరహితత్వంబేర్పడున్; దల్లికిన్
సరి కాదే సుతకోటి పట్లనగు వాత్సల్యంబనన్ దేలు; నీ
కరుణాదృష్టియు నీవలెన్ సతము గాఁగన్ జెల్లదే, తల్లిరో!

196

♦ అమృతము పేరె, కాని యెవరానిరి, చూచిరి లోకమందు? వే
దమహీజసత్ఫలమ్ములు సదా రసముట్టెడి నీదు పేళ్లు, సా
ర్థము లమృతాబ్ధిబిందువులు; తత్కణమొక్కటి నోటఁబట్టు వా
రమరసుఖంబు తుచ్ఛమనరా? మనరా మఱి దాని కావునన్?

197

♦ హృద్యము ద్వంద్వకల్పనము, యేకము కాదని చెప్పి చూపనో
విద్య వవిద్య నీవ యయి వెల్గుచు మంచియుఁజెడ్డఁగూర్చి సృ
ష్ట్యాద్యమసిద్ధిఁగాంతు వవియో, నినునంటవు; నీకు నశ్రులన్
బాద్యమొసంగు భక్తులకు బాధ నొసంగవు; విశ్వసర్జనీ!

198

♦ లలనలఁదోల్త, వెక్కఁబతులన్, జత గూరిచి వృత్తులన్ ద్రిమూ
ర్తుల మిథునమ్ము లొప్పుటయుఁ దోయ్యాలి బాసిన వార లర్హపూ
జలకుఁదలంగి పోవుటయు, జాయలనే గృహలక్ష్ములంట, గాం
చ లలిత యగ్రసేవ్య శివశక్తి యనంగొంతుకేల? పార్వతీ!

199

♦ మొదలున్నన్ దుది యుండు, నీకు మొదలే పూజ్యంబుగా నంతమె
య్యది? జ్ఞానాత్మకవౌచు సర్వమును నీవై నిల్చుటన్ శాశ్వతీ!
మొదలో? యంతమొ? ఆయనంతమువలెన్ బొల్పారుటన్ సార్థమై
కుదురన్ నిన్ను ననంత వంచు శ్రుతి పేర్కొఁగల్గె; విశ్వేశ్వరీ!

200

శివుఁడవు నీవు; శక్త్యభిధఁ జెల్లుదు నీవ; అవిద్య నీవు; వి
ద్యవు; సమయాఖ్య నీవ; యది దాల్చిన దానవు; ఆత్మ నీవ; దీ
క్షవు, నణిమాదు లీవ; నినుఁగాదని వేఱొకఁడేది? సర్వమై
తివి; పరతత్త్వమో భగవతీ! కనరాదిఁక మాకు వేఱుగా.

201

తరగల నడ్డులేని బెడిదంపుఁబయోనిధిఁదూర, లగ్గ మి
ద్దరులను, బ్రొద్దునందుఁగళుకుల్వలె, నీమహదాదితత్త్వముల్
పొరిఁబొరిఁ బారతంత్ర్యమునఁబుట్టు నణంగును, సాత్త్వికాంశవి
స్ఫురణముతోడి నీయెడను, హో, ప్రతికల్పమునందు, సుందరీ!

202

ముందనిసంతఁజీదటిలి, మాను వ్రణ మ్మొకకోఁతతో నన్
ముందె వణంకి, యా వెనుక నోరిడి ముందున, కావ్రణమ్ముఁగ
త్తిం దెగఁగోయ నోర్చికొనుఁ; దీవ్రరుజాహరశక్తి పేరి యా
నందరసాకృతిం దనరినంగదె నీవటు; శక్తిరూపిణీ!

203

మాత! నినున్ 'సహస్రపరమా' యను మంత్రముతో నుతించు వాఁ
డాతఁడె మంత్రగర్భపరమార్థము నెన్నిన, సర్వమూలమీ
వైతి, వఖండవీర్యవు, త్వదాకృతి సర్వమటన్న బోధమై
కాతరుఁ డౌనె? చెడ్డ కలఁగాంచిన దోసము వాని నంటునే?

204

రసమయి! నీయెడం బొడమె రమ్యబహుత్వవిలాస, మందుచే
నెసఁగె రసంబు లెన్నొ; అవి యింతియె? తొమ్మిదె యంట యొప్పె? యా
రసములడంగు నీదగు విరాడ్రసమైన ప్రశస్తశాస్త్రమున్
రసమున, నంచెఱుంగుటయె జ్ఞాన, మదే రసరూప మంబికా!

205

♦ నెల వెలుఁగట్లు వెల్గు జననీ! తనయాదులు బంధుకోటియున్
జెలులును భృత్యులున్ గృహము క్షేత్రము కాయముసొమ్ము లెప్డునన్
వలవక వీడునో, యపుడె పాయని మోహమయాంధకారమున్
దోలఁచి, కృపామయాత్మవయి తోడనె యండనె యుండు మీశ్వరీ!

206

'వరద'వనంగఁగోర్కుల నహారిగ నిత్తువటంచు కాక, నీ
వరుఁడుగ నెన్నఁగాఁబడిన బ్రహ్మముఁజేర్తువటంట కాదటే?
అరయఁగ బ్రహ్మ సమ్మితవు నక్షరవంటయు, సంధ్యవంట, య
య్యరపది బ్రహ్మధర్మములు నారిన బ్రహ్మము వంటెకా? శివా!

207

అమ్మా! యాసురవీర్యపీడ మొదలై నద్వెంతయో స్వాన్తర
జ్ఞమ్మందూఁకును లోకనిందితగతి న్నాట్యమ్ము; తోడ్తో నపూ
ర్వమ్మా రీతిని దేవవీర్యమునకుం బ్రాబల్యమై, లోన ది
వ్యమ్మా శాన్తరసమ్ము పాఱు; నవి నీ యాశ్చర్యలీల ల్గదా.

208

కను దెర యెత్తి దించుటకుఁగాలము యత్నము సుంతయైన్నఁద
ప్పనిదగుఁగాని, తల్లి! నినుఁబట్టుకొనం దడవుఙ్క్రమంబు లే;
దనయము నంతట న్వెలయు నాత్మను నిన్నును గోరకుండు లే
మనుజుని తప్పిదమ్మనుచు మాటికిఁగుందెదనమ్మ! శాంభవీ!

209

జగ మానందమయమ్ము, తజ్జననసంస్థాసంస్థ లాసందమం
దె గదా; యీ ఋషివాక్కె నేఁడుఁబ్రతిశబ్దించుఙ్ దిగంతమ్ములఙ్;
జగదంబా! యదె నీదు రూప, మది యజ్ఞశ్రేణికిఙ్ భిన్నభి
న్నగతిఙ్ దోఁచినఁదోఁచనిమ్మది యఖండమ్మె కదా, శాశ్వతీ!

210

'మనకెడ లేకె నిల్చి, మనమంగళసాధనసిద్ధికై విలం
బనము సహింపదమ్మ' యను మాటను నమ్మి 'మహేశి! తెల్విక
న్నెనరున విప్పుమమ్మ!' యని నిష్కపటమ్ముగ నేడ్చు వారి సా
ధనధనసిద్ధిఁజేత నిడి దగ్గరఁజేర్చెదు కాదె యంబికా!

211

ముమ్ముళ్ళన్ విడనంతకాలమును, జీవుండీ జనిధ్వంసక
ష్టమ్ముం దప్పుకొనంగ లేఁడు; జననీసందర్శనమ్మే యుపా
యమ్మౌ నయ్యది మాతృపాదయుగమం దాత్మార్పణమ్మైనచో
నమ్మూటిన్ విడఁగొట్టు దమ్మవు మమత్వాకృష్టవై, శాంభవీ!

212

జనని! తలంప దుర్గభవసాగరతారణనౌక వీవు; దా
ని నడుపు కర్ణధారుఁడవు నీవె; యసంగవు దేవి! మేధరూ
పున మను నిన్ను నింతయిన ముట్టునె నిత్యను శుద్ధబుద్ధము
క్తను బహుభావలేప? మటుగాన నసంగవు; శ్రీశివాంగనా!

213

గురురూపమ్మున జీవహృద్గుహల సంకోచింపకే నిల్చి, దు
స్తరమానజ్ఞతఁబాఱఁదోలుట యథార్థమ్మైన నీ యీజగ
త్పరిరక్షావిధి; నీది కాదటె జగత్సర్గాదికం? బందుచేఁ
బరిపాలించుటయున్ భవత్కృతిగ సంభావింపవా? శాంభవీ!

214

పలుతెఱఁగుల్ సినిమ తెఱపైఁబడు బొమ్మలు, దాసి నంటునే?
జ్వలనము కన్పడున్, నదులు పాఱును దానిని గాల్చి నాన్చెనే?
చలనము లేకయే సకలసత్తగ నిల్చిన నీవు నట్టులే
యలరుదు వమ్మ! చిత్రము నిరంజనవై జనరంజనక్రియన్.

215

ఆటకు మున్నె యుండి, యట నాడెడి పాత్రలపైనె గాక, యా
యాటనుఁజూచు వారిపయి, నాట ముగించినపైని వెల్గు, నా
నాటకశాల దివ్వెటు వినాశము లేనటు, నీవు నీజగ
న్నాటక సాక్షిణీత్వమున నాటకము న్నడిపింతు వీశ్వరీ!

216

భగవతి! నీద్యుతిన్ రవలె భాస్కరశశ్యనలాదులున్; పరం
బగు నల బ్రహ్మమింత నలుసౌను భవత్సుఖమందు; ఈశివా
దిగ భువిదాఁక నిమ్మశౌను దేవిరో! త్ర్యండశరీరవైన నీ
దగు నుదరమ్మునం; దయిన నాశ్రితులోఁగనవత్తు వింతయా.

217

అమ్మ! ప్రధానవం చొకడు, నాత్మ వటంచును నొక్క, రీప్రపం
చమ్మని యొక్క, రల్ల సదసత్తులు రెండు నటంచు నొక్క, రీ
యిమ్మనఁబల్క, వేఱొక రవేవియుఁగాదని యందు; రిట్టిభే
దమ్ములు సూడ నీవిలసితమ్ములు నీదగు మాయనే కదా!

218

శివుఁడన నీవు; శక్తి యనఁజెల్లుదు వీవ; అవిద్య వీవు; వి
ద్యవు, సమయాఖ్యవీవు; ఆదితాల్చిన దానవు; ఆత్మ వీవు; దీ
తువు, నణిమాదులీవు; నినుఁగాదని వేఱొకఁడేది? సర్వమై
తివి పరతత్త్వమో భగవతీ! కనరాదిఁక మాకు వేఱుఁగా.

219

మానిసి పున్కపేరు మెడ, మధ్యమునన్ నరదోఃస్రజంబునున్
జానుఁగులన్ శవమ్ములను జానగు సొమ్ములు చేసి కాఁటిలో
నే నడయాడు, మమ్మ! శ్రుతినిశ్చితతావకవైభవ మ్మనే
శాసనులైన నిట్టి దన నర్హులటే? జగదీశి! కాళికా!

220

నిను నిగమాంతముల్ భువననేత్రి! మహామహిమాఢ్య యంచుఁ గీ
ర్తన మొనరించుఁ విప్రులు స్వధర్మరతుల్ క్రతుభోక్త్రి యంచు, నిన్
దనుపుదు రాసలన్ విడిచి, ద్రష్ట్రిగ నిన్నని యోగులీ, యహ
మ్మను ముడి వీడ్చి, నిన్నె యనయమ్ముఁ దలంతురు గాదెః యీశ్వరీ!

221

ఆసురదైవభావముల యాకృతి యేరిది? నీదె కాక; అ
య్యాసురదైవవీర్యముల యాకృతి యేరిది? నీద; యెప్పుడ
య్యాసురవీర్యవృద్ధి యగు, నప్పుడె జీవులయందు సత్కృపా
భాసురచండరూపమున వాలి క్షయంబొనరింతు, చండికా!

222

ఏయెడ సర్వవీర్యవినిహింసనమా, నది యొండు వీర్యమా;
నాయదె శ్రేష్ఠమైన యభయామృతవీర్యము; దాని కుల్కియే
వాయుముఖుల్ క్రమంబఱక వ్యాపృతులాటయు, మృత్యువోడుటా;
నాయసమానవీర్యమయి వమ్మవు; నీకివె కోటి జోతముల్.

223

అమ్మా! సౌరజగత్తు లెన్నియొ చిరమ్మై వేగ, నేదో యల
త్యమ్మా కేంద్రము వంక కేగు; నరయంగా నామహాశూన్య మ
న్యమ్మా? దేని యురమ్మున న్నిలిచి బ్రహ్మాండాళి రాణించు, న
న్యమ్మా యయ్యది నీవు తక్కఁగ? నచింత్యప్రాభవత్వాంచితా!

224

మును వెన్నల్, వెలిలోనులున్, గొలఁదియు న్మోలంబుఁ, దోలెమ్ము లా
వును, గుంపు న్వెడి, దాపునున్ బయలు, దవ్వుం జేర్వయు న్నెలుఁగి
ల్లను నీవిశ్వము నీవె తాల్చెదవు పశ్యంత్యాఖ్య సార్థమ్ముగా
ననయమ్మున్ మఱి యీజగమ్ములను నల్లాడింతు వీవే, శివా!

225

జననమె యిమ్ము, మోక్షమె యొసంగుము, తత్పరశర్మదేహవు
గనఁగఁ బ్రపంచరూపవును, జ్ఞాననిసర్గవు, రూపహీనవున్
వినతకృపానిధానమవు, విశ్వజనిత్రివి, ధామసీమవౌ
నిను భజియింపనిమ్ము నను, నీదగు చిత్తమె నాదు భాగ్యమా.

226

అతులితబుద్ధియోగధన మబ్బినవారికి సౌమ్యవీవు; సౌ
మ్యేతరవు ప్రాణదర్శులకు; అమ్మ! మనోవిలయుంబొనర్చు పు
ణ్యాతముల కీవు సౌమ్యతమ; వట్టి మహాత్ముల నెన్నఁడైన జా
గతికవిశేషసుందరత కన్మొలఁగించునె? కామసుందరీ!

227

ప్రకృతివి నీవె, బీజముగ భాసిలుచున్ ఫలరూపమందుచున్
సకలముఁనందు నెన్నొ పరిణామములం గలిగింతు వంచుఁదోఁ
పక, నినుఁబతిపాతినిగఁబల్కెడి మూఢుల కాత్మతత్త్వమున్
బ్రకృతివిలాసముం దెలుపు బాధ్యత నీదె కదా? మహేశ్వరీ!

228

'విడుపును, గాపు, లోఁగొనుట, వీడని నాసుఖలీల, లూరకే
యడలెద వేల, భ్రాన్తిపడి యట్టుతకట్టని? నాయనా! శ్రమం
పడి శ్రమపెట్టెదేల? నిను బద్ధునిఁగాఁదలపోయుదేని, నా
యొడి కెడమే సుమా' యని, సుతోన్నతికే తలపింపు మంబికా!

229

జ్ఞానంబుల్ బరిపూర్ణసంపదయు, రాగత్యాగముల్ ధైర్యముల్
నానాలోకపరీతకీర్తియు, లసన్మాహాత్మ్య మీా వట్ల మీా
శా! నీవాటను నీవె సూ భగవతీసంజ్ఞార్హ వోయద్రిపు
త్రీ! నా వందనముల్ కృపంగొనుము; శ్రీదేవి! కలామాలినీ!

230
అమలస్వాంతమునం దనన్యమతి నిన్ ధ్యానించి మోదించు ని
ర్మమయోగీంద్రు మదీయుఁ జంచతని కర్మఖ్యాతపాశంబు ము
క్తముఁగావించి శివైక్యమిచ్చుటను సార్థక్యమ్ముతో నీకు హృ
ద్యముగాఁ బాశవిమోచనీపదము యుక్తమ్మయ్యె; రాజేశ్వరీ!

231
జలవియదుర్వీరాచరము జంతుసమూహము నెన్ని నెన్నికో
టులగు విభేదముల్గనఁబడున్, దదవాంతరభేదమెంతో? నీ
లలితవిసర్గచాతురి చలన్మతులన్మముఁ జేయుచున్న, ని
శ్చలతమవస్తుతత్త్వమున సాగుట సాగదు, చిత్రకారిణీ!

232
♦ సతికయి యేడు, పాపయిని సంతతి కేడుపు, దానిఁ బెంప వీ
త్యైతకఁగ నేడు, పెట్టెటులో పెంచిన లోంగక ధిక్కరించు నా
సుతులకు నేడు, వీఁధము చూడఁగ సంతత మేడ్పుతో డిదా
బ్రతుకున రోఁత పుట్టుటకుఁబన్నిన పన్నిక కాదె? శ్రీగురూ!

233
♦ నీవే పుట్టుచు నీవె పెర్గుచును నీవే యొబ్బిడిం జెంచుచు
న్నా, వీ నిన్ను వినాగ వేఱొకటి లే, దీమూడు వేసమ్ము లీ
వేవైనమ్మున వేయుచుందు వనఁగా నేమందు, నాయమ్మ! లీ
లావైచిత్ర్యమటంచు నామనసు నే లాలింతు; కామేశ్వరీ!

234
♦ పవలయి జీవుల న్దమము వాపి మెలంకువ నిల్పి, గాత్రివై
పవటి శ్రమంబడంచి సుకపర్చుచు నుందువు జీవకోటికి; సృ
ష్ట్యవనము చేయ నీపడయునట్టి వికారము లేదు; కన్కఁబ్రా
జ్ఞవరులు నిన్భజించెదరు సందెలు నీవని; కాలరూపిణీ!

235

♦ చక్కని చంద్రుఁడన్న, నిది చక్కని చుక్కయటన్న, నేదియేఁ
జక్కనిదన్న, నీకొసఁగు చక్కఁదనంబు రవంత యందులోఁ
జొక్కణమాటనే త్రిపురసుందరి! చక్కనిదాను; లేనిచో
నెక్కడిదమ్మ! యంతట రహించెడి దెన్నఁగ నీదు చొక్కమే.

236

♦ కనులకు మబ్బు మాపుచు, జగమ్మునఁ జుక్కఁ దనమ్ముఁ గూర్చు, చె
ఱ్ఱని నును గోఁకకుచ్చిళుల రంగును నింపుచు, నేలవేల్పు లి
చ్చిన తడికాన్కలంది లలిఁ జిల్కుచుఁ గోరినవెల్ల నిచ్చుచున్
బెనిమిటి ప్రొద్దు రాకఁగను వేఁకువ రాణివి నీవె; అమ్మికా!

237

♦ అల మూర్తిత్రయ, మాదితేయులుఁ ద్వదీయద్వారదూతల్గదా;
చలివెల్గు న్బగలింటివెల్గును భవచ్ఛందాజ్ఞఁ బాలించు దా
సులు కారా? మఱి భూతపంచకపుటూసుల్ సెప్పఁగా నేల? నీ
కొలువుం జేయని వార లేరు? సుమనఃకోదండినీ! చండికా!

238

♦ గుణముల సంగతిం దొలఁగి గొప్ప తలిర్చెడి నీవె విద్యవై,
గుణముల సంగతిన్మలఁగి గొప్ప తలిర్చెడి నీ వవిద్యవై
గణుతిని గాంతు; వీయిరు తెగల్ హరిముఖ్యుల కందరావు; నీ
వణువునకంటెఁ జిన్నవు, మహాత్తునకంటె మహత్త; వంబికా!

239

♦ అలలుబ్బంగ సముద్రమై, యలలు మాయన్ గాక యున్నే? పనిన్
దలపెట్టం జలియింపఁగా, సగుణమున్ వ్యక్తం బటంచున్ బనిన్
వలపే వీడిన వేళ నిర్గుణము నవ్యక్తం బటంచు న్నినున్
బలుకున్ లోకము; శక్తి శక్తియె కదా, నా తల్లి! చిద్రూపిణీ!

240

♦ ప్రలయము వేళ నిజ్జగతిఁ గ్రమ్మి రసాత్మకనారమే మహా
జలధిగ మాఱఁగా శిశువు చాడ్పున నందున మఱ్ఱియాకుపై
జలరుహనేత్రుఁడ త్తమిల, జాణతనమ్మున మీఱి, యమ్మహా
జలధికిఁ బాత్రభూతమగు శక్తినిఁ గొల్తు జగజ్జనిత్రి! నిఁక.

241

♦ అమ్మా! నీవె గుణాఢ్యవౌచును 'బహు స్యా'మ్మంచు నీదృశ్యరూ
పమ్మొందాల్పఁగ సాంగపూరుషునిఁగా భావించి రూపించి స్తో
త్రమ్మొంజేసిరి; దానినే పురుషసూక్తంబంచు ఘోషించె వే
దమ్ముల్; తల్లియుఁదండ్రి నాఁదగు పదార్థమ్మీవె కాదా? శివా!

242

♦ శ్రీసూక్తమ్మనఁబద్మషట్కగతి నిన్సేవించుచో యోగికా
భ్యాసమ్మొందగు స్వానుభూతియు, నవాప్యంబౌ ఫలవ్యక్తివి
న్యాసంబంచు నెఱుంగ లేక, యిహభోగ్యశ్రీదమాత్రంబుగా
నూసుల్ చెప్పెదు, రట్టి దుర్దినము లయ్యో! మాఱునా? పద్మినీ!

243

♦ ప్రతిఘటనమ్ముఁ జేసెడి స్వభావము నాత్మబలమ్ముగాఁగఁ, బూ
ర్ణతఁగను దానిఁగాఁ, గుటిలరౌద్రము శాంతము గాఁగ మార్చి, మై
త్ర్యతకును బ్రోత్సహించు నినుఁగార్యవిదుల్, పరశక్తిపూజనో
ద్యతులయి భక్తిఁగొల్చెదరు దక్షిణకాళి యటంచు నంబికా!

244

♦ సయిపఁగ లేవు నీ వసురసంపద; ద్రోహ మసత్యమున్నచో
దయ విడి తత్ఫలంబిడుదు; దాయలఁ జెందుదు; వాగ్రహమ్ముఁ బ్రే
మయు నతితీవ్రముల్ సుజనమాన్యుల పట్ల; నుపాసకారిసం
ఛయమును ద్రుంతు శీఘ్రతరచారిణివై, పరకాళివై; ఉమా!

245

♦ జ్ఞానికి నెందును న్విజయశక్తి నొసంగుదు; పూర్ణతాప్తికై
ధ్యానము చేయు సాధకుల నాదృతిఁ బ్రోతువు; శీఘ్రసిద్ధితో
దీనులఁగావ సంతతము దివ్యకరమ్ములు సాఁచి యుంతు, వ
ద్దానినె నిన్నుఁ బండితులు దక్షిణకాళిక యందు, రంబికా!

246

♦ స్మృతివయి నీదు బిడ్డలకు మేలెటు చేయుదు, వల్లె నీవె వి
స్మృతివయి మేలొనర్తు; వది చిన్నదె? జీవున కీదురంతసం
సృతివిపినమ్మునన్ బడెడి చింతలు సంతత మంటి యాతఁడు
న్నతిఁగనునే? త్వదీయచరణమ్ములఁ జేరునె, తల్లి! యెన్నఁడేన్.

247

♦ ఎల్లజగాల తల్లివి; మహేశ్వరి! నీవొక తల్లి లేని మా
తల్లివి; తోఁకనుల్గనని తల్లివి; తల్లుల కడుపునందు అం
పిల్లెడి పిల్ల కోగిరము పెట్టెడి తల్లివి; నిన్నుఁ గొల్చు రం
జిల్లెడి వారి నీయొడికిఁ జేర్చెడి తల్లివి; పల్కఁగల్లలన్.

248

♦ నీ పదునేను సత్కళలు నిండిన చంద్రుఁడు నీస్వరూపమై
యేపు వహించి సస్యముల నేఁదుటచేతనె తత్కృతజ్ఞతన్
గాపు శరత్తుపూర్ణిమను గారవపండుగఁ గ్రొత్తపంట నీ
కే పరభక్తి నిచ్చు, నదియే నవయజ్ఞము శాస్త్రమం, దుమా!

249

♦ దైవతమెల్ల దుఃఖపరిదగ్ధము, దానికి నెల్లకోర్కులున్
లేవె? శరీరధారణము లేదె? యొకప్పుడు మర్త్యయోనికిన్
బోవక తప్పునే? విబుధపూజ్యను నిన్గొలువంగ మాని, మా
కావయి వేల? నిర్గుణపరాంబను నిన్నె భజింతు; మంబికా!

250

♦ నాలో యోజన, నాక్రియ ల్చలనముల్, నాశక్తియున్ సర్వమున్
నీలోనుండియె వచ్చునందు, రదియే నిక్కమ్ముగున్; నేనొ, ద
వ్వేలా? కాదది, యాసమస్తమును నీవే యందు; అట్లన్ననాఁ
డే లేఁ; నున్నది యొక్క నీవె యనుచో, యీశాని! నిక్కమ్ముగున్.

251

♦ అరయఁగ సత్పదంబు పురుషార్థకమౌను; సతీపదంబు స్త్రీ
పరమగు; నిట్లు రెండిటికి వాసి పొసంగదు; సత్పదార్థమై
వరలెడి శక్తి యొక్కటియె, ద్వైతవిదూరము; దాని మాతృభా
వరతిని గొల్తు మమ్మ! సుతవత్సలతాభర మమ్మదే కదా.

252

♦ పరులకు విద్దెయో ధనమొ పండో మఱేదో యొసంగు నప్పుడే
పరులకు నాకు సంతస మపారము గాఁగని, తుష్టిరూపమై
పరఁగెడి యొక్క వస్తువెదో పాయక యన్నిటఁ జెన్ను మీఱు; న
ప్పరతరవస్తు వీవె యను పట్టున సందియమేమి? శర్మదా!

253

♦ మూసిన గాజుకుప్పియను-మూసిన యట్లగు దివ్వె; కుప్పి ధూ
మ్యాసహితమ్ము గానియెడ నచ్ఛరుచి న్గనుపట్టు; అట్టులే
యాసురసంపదంధుల హృదంతరమందున వెల్గకుండు, వా
దోసము లేని చిత్తములఁదోంగలికొందువు విద్యవై; శివా!

254

♦ జ్ఞానము సత్యమున్ సమరసత్వముఁ బూర్ణత నీదు మూర్తులై
వానినె సృష్టిలోని పరభావములై వెలయింపఁ జేయు, ది
వ్యానవవేషమందు నణిమాముఖభూతులు గాఁదనర్తు; వీ
వీ నలుశక్తులే చను మహేశ్వరి, కాళిక, లక్ష్మి, వాణివై.

255

♦ ప్రకృతి యనంగ నీవు బహిరంగము సేయు క్రియాస్వరూప; మా
సకలము నీదు నిర్ణయవిచారవశంబగు; అందు నీరహా
స్యకళ పరాక్రమించు; ఇటులన్ని జగమ్ములు నీదు క్రీడలై
ప్రకటము లౌనటన్న విసువాసమె సారము; విశ్వకారిణీ!

256

♦ తెలియఁగఁగోరు సాధకులు, తెల్లము చేయఁగఁగోరు తద్విదుల్
పలుగతుల న్నినున్ వ్యయలుపెట్టఁగఁ జేసెడి వాదమందు న
ప్పలుకులు నీవ యాచు సికపల్లె మిగుల్చుచు, నీవు నీవయై
పలుకుల కందరాక, నిజభక్తుల కే కనుపింతు, వీశ్వరీ!

257

♦ అగు నర్థమ్ము కిలాసమన్నఁ దెలుపం; జా తెల్పె సత్త్వమ్ము, స
త్త్వగుణమ్మే రజతమ్ము; తత్ప్రచురమూర్తమ్మే శివావాసరౌ
ప్యగిరీంద్రమ్మని, యందు నీకుఁ బతితో సావాసమం చార్యులె
న్నఁగఁగైలాసము వేఱుగాఁగలదె? యానందాకృతీ! పార్వతీ!

258

♦ 'అ'యనఁగ మాతృకార్ణనిచయాకృతి; దానిని మించు దానవై,
'అ'యనఁగ వాక్కునర్థము నటందు; రజే తనువైన దానవై,
'అ'యనఁ బ్రకాశరూపశివుఁ; డాతని తత్త్వముఁ గ్రక్కు దానవై
నియతిగ 'అంబ' యన్న నుడి నీవె గడించితివో; సరస్వతీ!

259

♦ కనఁబడుచున్న విశ్వమది కల్ల యెటా నుమ! పేరురూపులం
గనునది పేరురూపులను గానక పోవుట నెంచి, రూపు పో
యినను దదర్థబోధక మదేదో నశింపదు గాన, నిత్యమ్ముగా
గనుఁగొన వాక్కునర్థమునుఁగా మదిఁదోఁచును, నీవవే కదా!

260

♦ క్షీరసముద్రజాత రమ, శీతనగాత్మజ గౌరి నా, సహ
స్రారమునందుఁదోఁచు భవదాకృతులే; అటనైన క్షీరనీ
హారములన్న నీదు చరణామృతమే కదె; శైత్యమాధురీ
సారరసాంచితౌషధ మసారభవామయదారకం, బుమా!

261

♦ సకలము నేలమట్టముగఁజల్పు తుఫానులుఁ, గాన బూది సే
యు కడిఁది కారుచిచ్చులును, నూళుల ముంచెడి వెల్లువల్, మసు
రిక మొదలౌ మహారుజలు రేఁగుటయున్ శివశక్తి! త్వత్కృపా
ర్జకపటుభక్తి దేశమున జాఱుటచేఁగదె, సర్వరక్షకీ!

262

♦ లలితా! నిర్గుణుఁడౌ శివుండు నిజలీలాశక్తివై యొప్పి, అం
పిలు నీయందు నసంఖ్యమౌచుఁ బ్రతిబింబింపంగనౌ నంచు నీ
డలయం దొండగు నావపుఃస్మృతియె బాలాదేవివౌ నీవుగాఁ
దలఁతున్; దప్పదివైన నీవెటులు దిద్దంజూతువో, యంబికా!

263

♦ రాయిడి పెట్టు భక్తునిఁదిరస్కృతుఁజేయుట యెన్న, నంతలోఁ
జేయిడి యుద్ధరించుటకె; చేయఁదలంచిన దాన మార్పులన్
జేయవు; నీదు శాసనమె చెల్లఁగఁజూతువు; తల్లి! ఓజగ
ద్గేయచరిత్ర! నీకరుణదృష్టికె దీనతతోడ వేచెదన్.

264

♦ నినుఁగనువారు చుట్టములు, నీపరతత్త్వముఁదెల్పువారు నా
జనకులు, నిన్గనంగడఁగు సామయులే చెలు, లమ్మ! సత్యమే
మని దరిఁజేరు వారలె ప్రియాత్మజులై, తగు పెద్దగేస్తుగా
మనుపుదు తల్లి! నన్ శతసమంబులు హాయిగఁజిత్స్వరూపిణీ!

265

♦ పలుమఱు నీమహత్తఁబొరపాటుననో, మది పట్ట లేకయో,
పలుకుచు నుగ్గడింపఁ, బెదగోపన పెట్రెగ నెంచి, నన్నిఫా
ఘ్నలకయి చేఱు సజ్జనుల రోయక, నాచన వెంచి, నన్బలెక్
బలుకృపఁదన్వి గూర్చి నిజభక్తుల పద్దునఁ జేర్పుమా, ఉమా!

266

♦ నీ యిడినట్టి వాక్పటిమ నిచ్చలు నీమహిమంబుఁ దెల్పనేఁ
జేయు ప్రయత్నమై యడరఁ జేయుము; కానల నెమ్మియాటగాఁ
జేయకు మమ్మ! లోకులకు శ్రీయన నేమియొ, విద్య యన్న నే
మో, యెఱిఁగించు వైనమయి యొప్పునటుల్ కృపఁ జూడు, భారతీ

267

♦ నిలువఁగ నిమ్ము మేను; మఱి నిన్ను యనుక్షణమందుఁ గంటినీ
రొలుకఁగఁగాంచనిమ్ము; ముద మొందుచు నీ పరతత్త్వగాథ లే
పలుకఁగ నిమ్ము నన్దరియు వారికి; మోక్షమటన్న నెట్టిదో
తెలుపుదు కానిలే, మనకుఁ దేడయె తేలిన నాఁడు, శాంభవీ!

268

వను మునుఁ జెట్టుఁగా శిలఁగ నల్చి, క్రమమ్ముగఁ బేడపుర్వుగా
నొనరిచి, నొచ్చి, మొఱ్ఱ విని, యుద్ధవిడిక్ గృపతోడ మానవుగ్
బొనరిచి, బొట్టుబొట్టులుగఁ బ్రోఁగగు తెల్విని నిల్పితమ్మ! యీ
జననము దాని పట్టునని సార్థమొనర్చుట యేరి వంతగున్ ?

269

కలదొక తెల్వి సందర మఖండము, దాన జనించు లెక్క లే
నలలనుఁ బట్టుకొంచె పనియై యయిదింద్రియముల్ చెలంగు; నీ
తెలివిడియే గురుండు శివదేవుఁడు; వాని ముఖమ్ముతైదు నీ
తెలివిని తెల్పునంచు నొక తేప వచించితి వీవె, శాంభవీ!

270

ధవుతో సాటిగ నీకు ముక్కనులనన్, త్రైకాలికజ్ఞానరూ
పవు నీవంటరె; మాకు సుంతయున నాభాగ్యమ్ము లేకున్నఁగా
కవికిన్ బల్లికి భావిసూచనగుణఖ్యాతింబ్రసాదించి, మా
నవలాభమ్మునకే లగించితివి, సన్తానప్రియా! శాంభవీ!

271

కనఁగా సాధకుఁడన్నఁడొందు సహజాఘాతమ్ముఁదాఁజేయు సా
ధనమందప్పుడె, యాత్మశక్తికిఁబ్రబోధమ్మా; నదే నీవు సా
ధనయుద్ధావని దూఁకి, యాసురగణోద్వాసక్రియన్ మాకు గ్ర
మ్మనఁదోడౌట; యదే దయాళుత; యదే మాతృత్వమో చండికా

272

"ఏకాన్తాశ్రయమంచు నెంచి ననునే, యీ నా మహాప్రాణమం
దే కొంకున్విడి నీదు ప్రాణమును బొందింపం, గడున్ వ్యాకులం
బై కాసంబడె నీమనస్సిపుడు, నా యంకమ్మునన్ జేర్చికో
నీకట్లన్నియుఁద్రెంతు"నంటివిఁక నే నిర్భీకుఁడన్ శాంభవీ!

273

తనయుల మంచిసెడ్డలను దల్పవు; నీవయిపే సతమ్ము మా
కనుకలు లుండులే కనెదు; కావుననే మహిషున్ నిశుంభు
శుంభుని మధువున్ హిరణ్యకశిపున్ వధియించుట పేర, స్వాంకమం
దునఁగరుణించి చోటిడితి; తోఁచదు నీకృపకెల్ల; చండికా!

274

అమ్మరో! ఆత్మ-శక్తి-యను నాపదయుగ్మముతో సమాసభే
దమ్ముల నెన్నొ రేఁగెను వితండకుతర్క-ము; లివ్వి నీవు దూ
రమ్మునకొన్న యంతకును గ్రగ్గ; వదెప్పుడొ చూపు నీపయిన్
గ్రమ్మిననాఁడె రెండును నొకండని తెల్పుదు వీవె సత్యమున్.

275

అమ్మా! నీ సొమ్ముఁ జేసుకొంటనెడి యాత్మావాప్తి యావాని వా
క్యమ్ముల్ వీనులతోడ వింతు; నిరంతరోత్కంఠస్వరంబెంతో సా
ధమ్మై తోఁచును; వాఁడు పుట్టినను ఖేదమ్మింతయుంగాక, మో
దమ్మేయా, నిటు లాటకుంగతము బోధంపెట్టు మీవే శివా!

276

ఎవనిని సజ్జనుం జలుప నెంతువొ, యాతనియందుఁ బైఁడి కొం
డవలె నచంచలమ్మును దిటమ్మగు శ్రద్ధగ నిల్పి, నీవన
చ్చ్యావనునిఁ జేసి, సత్కృప ననత్పరపారముఁ జేర్చి, వానిఁ బ్రో
తువదె కదా, మదంబ! సరి తోఁపని మాతృత; భక్తపాలినీ!

277

"విడదు ప్రవృత్తి పూర్తిగ; నివృత్తి విశాసము కల్గ, దెన్నిమో
గొడవల కోర్చి. కన్నడుల కుంచము లీభవదంఘ్రిపూజకై
యుడిసె"నటంచు నేడ్చునపు డీవె సమత్వమునందుఁ గాలివై
యడరి గ్రసింతు వన్నియు; రవంతయు దుఃఖము లేదు చండికా!

278

భవదవతారసత్కథలె భావవిశుద్ధికరౌషధంబులై
భవదవవహ్నిశామకసువర్షములై, యఘమర్షణమ్ములై
భవదవనైపుణప్రసరభాగ్యనిదానములై, హిమాద్రిసం
భవదవదాహపానకము భాతి సుతృప్తిదముల్ భవాంగనా!

279

నే నాయమ్మకు ముద్దుబిడ్డ నను వానిన్, మెల్లఁ గొన్నాళ్ళకున్
నే నీవాఁడననంగఁ జేయుదువు; వానిన్ మళ్లి కొన్నాళ్ళకీ
వే నేనంచును బల్కఁ జేయుదువు; నీ యీ శివకారుణ్యబో
ధానందమ్మె భవాని! సాధనఫలంబై ప్రోచు నీబిడ్డలన్.

280

కర్ణాకర్ణిగ వింటి, శాస్త్రములలోఁ గంటిన్ జనుశ్చక్రికో
దీర్ణాయాసముఁ దీర్తు వీవె యని; నీవే యింతలో నాదు న
భ్యర్ణమ్మందున లక్ష్మిదత్తగురునాఖ్యన్వచ్చి, చేపట్టి యు
త్తీర్ణుం జేసితి; నీదు ప్రేమమున కేదీ హద్దు? రాజేశ్వరీ!

281

అనయము ధర్మదేవతవయై, తలఁపించిన చొప్పుఁ బూను వే
ళ, నెది యెట్లైననున్ సరియె, లగ్గని, యప్పుడు మళ్లి నీవె చూ
పిన గతి నేగు వాని నవివేకు లొకొండుగ నెంచికొన్ననున్
వెనుకకు మళ్లనట్టి సువివేకులఁ గాతువు నీవె, చండికా!

282

ఇదె నా యొక్కటి ప్రేమకేంద్రమని, నేనద్దాని నీక్షించుచుం
దుఁ, దదీయాంతర మంధకారమయమై తోఁపన్, మమత్వమ్ము నే
రి దురంతాసురభావముం గెడపి, యీరీతిన్ దగుల్ త్రెంప, నీ
వె దయన్ జేసితివంచు నెంచెదను; సర్వేశీ! శ్రితానందదా!

283

ఈవే తక్క నితఃపరాశ్రయము నాకేదంచు నిన్ గొల్చు స
ద్భావున్, 'ప్రాణము నెప్డు నాదగు మహాప్రాణమ్ముతోఁ జేర్పను
న్నావో బిడ్డఁడ! చూడు నీసకలబంధమ్ముల్ తెగంజూతు'నం
చీవే యెత్తు దభీతిహస్తమును దేవీ! చండముండార్దినీ!

284

అమృతమహాబ్ధి యున్నదదె, యంతికమందునఁ గోరినంత స్నా
నమగును, శాంతిగల్గు నయినన్ బహుళోద్భవకర్మబీజమో
హము లటు వెన్క కీడ్చుతఱి, నయ్యెడి దేహహృషీకసంఘవై
రము నయితమ్ము భక్తపరిరక్షణకే కలిగింతు, వంబికా!

285

మతి నిన్నుంగను నాస రేఁగునపు డమ్మా! యన్నచో నిశ్చిత
స్మృతిరూపమ్మున వచ్చి, తెల్పి మన నిర్భేదస్థితిన్ “నాయొడిన్
సతమున్నాఁడవు చావుపుట్టుకలునున్ జాత్యాదులున్ నీకు వై
కృతులున్ లే”వని మమ్ముఁ దేల్చెదు కృపాకీర్ణాత్మవై శాంభవీ!

286

అమ్మా! యంచు సమస్తమున్ మఱచి యాహ్వానించినన్, బిడ్డనె
య్యమ్ముం జిందుచు వచ్చి “జీవుఁడవు కావయ్యా! యసద్భ్రాంతి పో
జిమ్మం జీరచెఱంగు చాటున నినుం జేర్పంగ లాలింప, మీ
యమ్మన్ వచ్చితిఁ గన్ను విప్పు”మని స్తన్యంబిత్తు; సర్వాంబికా!

287

మతి నిన్నుంగని నాస రేఁగినపు డమ్మా! యన్నచో నిశ్చిత
స్మృతిరూపమ్మున వచ్చి, మాపెదవు మాజీవత్వబోధమ్ము; “నా
సుతుఁడౌ నీస్థితి నాదుసంకమునఁ జూం శోభిల్లు; సచ్చిత్సుఖా
త్మత నీసొ”మ్మని మమ్ముఁ దేల్చెదవు వాత్సల్యమ్మునన్ శాంభవీ!

288

మమతాపంకము మాపికోఁదగిన సామర్థ్యంబు లేనప్పు, డా
మమతాకేంద్రమునం దసహ్యగుణదుర్మాలిన్యమున్ జూపి, భ
క్తమణిన్ దానికి దూల నిల్పె; దపుడాధన్యుండు నిన్నే కదా
మమతాకేంద్రముఁ జేసి మైమఱచి సంపాదించు సంపాద్యమున్.

289

స్వాంతక్షేత్రమునందుఁ బోఱ నసురవ్రాతంబు పైఁజూపు ర
వ్వంతేన్నిల్పక, నిన్నె చూచుచును, దైన్యంబొప్ప నిన్ బిల్చు నీ
సంతుం గక్కసపెట్టు నయ్యసురసంస్కారమ్ములన్ జండివై
యంతంబొందఁగఁ జేయకుండఁగలవే? అమ్మా! భజద్వత్సలా!

290

భోగము దుఃఖయోని యను బుద్ధి ప్రతిష్ఠితమైన, నీ జగ
ద్భోగమునందు నిన్ను సుఖపూర్ణునుఁగాంచెడి వాని, నీవె నీ
రాగు, నిరాగసుంజలిపి రాసవిలాసునిఁజేసి ముక్తిసం
భోగముఁగూర్తు; వన్నిట విభుత్వము నీయది యాట, శాంభవీ!

291

లలితా! చూడఁగ లోకసంస్థితిని జల్పన్ జీవు లున్మార్గగా
ములు గాకుండను, శాస్త్రరూపముఁ ద్రయీమూర్తిత్వముం దాల్చి శో
భిలు, దండైశ్వరశక్తిరూపమున నీవే; నీ నియంతృత్వశ
క్తు లచింత్యమ్ములు సృష్టిరక్షకె కదా తోట్టింతు, సర్వేశ్వరీ!

292

తలఁపఁగ నన్నపూర్ణవు, సదా పరితృప్తవు, మా యతృప్తులన్
దోలఁపఁగ మా మొగాలకడఁ దోఁచెద వీవె యతృప్తిమూర్తిలో;
తలఁచిన గుండె జల్లుమను, ద్రౌపది నన్నకణమ్ము వేడి, య
య్యలిని మనస్సుతోఁగలిపి యాఁగరుణించిన గాథ; మాధవీ!

293

దురవస్థంబడి పౌరుషమ్ము వితయై దుర్గా! తనున్ గావ, నే
వెరవున్ లేక, విపద్ఘనమ్ము లలమన్ భీతుండు దిగ్భ్రాన్తుఁడై
యరికట్టంబడి, దీనుఁడై, శరణమం చజ్ఞేయమా శక్తివై
పరయున్, గుయ్యిడు, మ్రొక్కు; నప్పు డెవరమ్మా! కాతు రీవే కదా!

294

అమ్మా! యంచు ఛలమ్ము మాని నిను నాహ్వానించు సత్పుత్త్రు శ
బ్దమ్ముం బోలిచి చేరఁదీయుదువు వాత్సల్యమ్ముతో; నీదు ఐ
య్యమ్ముం బోల్చికొనంగ లేని నరులే యూనాఁడు నీబావతో
సమ్మాహాత్మ్యులటంచుఁ బేర్కొనుట విస్మార్యంబె? కృష్ణాకృతీ!

295

నేనవ దేహమే యనెడి నీచత, నీకృపచే నడంగఁగా
మానసనీమఁ జేరియుఁ గ్రమంబుగఁ గాదని, బుద్ధియందు వి
జ్ఞానమునందుఁ జేరియును, సాధకుఁ డవ్యాదియుఁ జడమ్ముగా
నే నతనిన్ను చేసినను నివ్వడిఁ జేరు టదెంత? శాంభవీ!

296

గురుశాస్త్రాత్మకృపాప్తి లేకెవఁడు ముక్తుండౌను? నీవే శివా!
గురువై శాస్త్రము నాత్మవౌచుఁ దగి నీకుం బ్రముక్తుఁ జైతన్యమే
యుకనై నీవు, కృపాత్రయాకృతిని సద్యోబుద్ధియోగంబుఁద
త్స్వరసాప్లావపటుత్వ మిచ్చెదవు వాత్సల్యమ్ముతో, శ్రీగురూ!

297

దేనం జేరెడి మంచి వాసన సముద్దీపించుచో, 'నిచ్చటన్
నేనంచున్న కురూపి నేను, నిజమా నేన్గాదు; సంకెళ్లు లే
కానేనో, విభుఁడున్ నిరంజనుఁడు నిత్యానందుఁ'డంచెన్ను వాఁ
డే నేన్ నేననునా? త్వదీయకృప లేకే బోధ మౌనా? శివా!

298

అది యిది చేసినాఁడను, గృతార్థత కల్గదు, సంశయమ్ము పా
యదు, దమరశారసాప్తి యిసుమంతయు లే, దభయమ్ము చిక్కదం
చెద నుడుకెత్తు వేళఁగని, యీవె కృపన్ గురురూపమొంది వ
చ్చెద, విదె నీనిసర్గము విశీర్ణహృదాత్మజరక్షకంబికా!

299

భగవద్భావమునందు జీవుఁడు మనఃపర్యంతమున్ దన్మయుం
డగునే, నీవు విశిష్టమూర్తిఁ గొనియే యావిర్భవంబందు, దె
న్నఁగ నీదర్శన మెల్లసంశయములన్ మాయింప, హృద్గ్రంథి యిం
తగ శైథిల్యము నొందినట్లు యగుఁగాదా నీకృపన్ శాంభవీ!

300

విగళత్కర్తృతతోడ నీయొడిని సంవేశించి, తానున్ భవ
జగతీఖేలనమందుఁ జొల్గొనకఁ, ద్యాజ్యంబంచుఁ ద్యాగంబటం
చగడుం జెందని నీతనూజున, కగమ్యంబైన నీధామమే
సుగమంబౌ, నటఁ జేర్చు నీకృపయె నిస్తుల్యాదృతిన్ శాంభవీ!

301

నేనే యిచ్చెద బుద్ధియోగమనుచున్ శ్రీకృష్ణరూపమ్ముతో
నానాఁ డన్నటు లీయఁగొన్న సుతుఁడే యన్నింటికిన్ సాక్షియై
తానే యుండు నెటెంగి, యెన్నఁడును నీ ద్వంద్వోత్థచాంచల్యముల్
లేనే లేక విశుద్ధబోధమున నిర్లీనుండగున్; శాంభవీ!

302

నిను నెడఁబాసి యార్తుఁడయి, నీదు సభావముచేత దీనుఁడై
నిను శరణమ్మటన్నపుడె, నీత్రిగుణాత్మకశక్తిరూపమున్
గనఁగలఁడమ్మ! జీవుఁ; డలనాఁడె త్వదార్తశరణ్యమూర్తితో
గనఁబడి భీతి వాపి భవకష్టముడంతువు సత్కృపార్ద్రవై.

303

♦ మ్రొక్కెడిచోఁ బదమ్ముల శిరోమణు లొత్తెడి వేల్పులందుఁ, బెం
పెక్కిన భక్తితోడ యిడుకెత్తు శిరమ్ములు మోపు మాయెడన్
మక్కువ నీకు నొక్కటియె; క్ష్మాధవహార్మ్యము, పేద యిల్లు, నా
కొక్క విధంబుగా నెఱపకుండునె సోముఁడు చంద్రికల్; శివా!

304

♦ అనయము మా వివేకగతు లారయ నీకును, నీదు తత్త్వమున్
గని, కడతేఱ మాకును జగజ్జననీ! పనిముట్లు గాఁగ నీ
తనువు మనమ్ము నిచ్చితివి, తథ్యమటంచు నెఱుగు ధన్యుఁడే
నినుఁగని నిన్నుఁ జేరి జననీస్తనపీడకు మళ్ళి రాఁడుగా.

305

♦ చెల్లని రాగి డబ్బు, సరి చెల్లుబడి పెట్టిన యప్పు పత్రముల్
బొల్లగు విత్తమున్, జనిపోయిన వాని కృపీకమ్ముంబలెన్
దల్లిరొ! యింటఁ బైని గుడుతుం దొలఁగించెడి ముప్పునన్ సహా
యుల్లము నిన్ను నేమఱక యుండుట, యీశ్వరి! నీ తమింగదా.

306

♦ పరమాన్నమ్మని యంబటింగ డడచి, ఓప్పన్ వ్రేఁడిగాఁ జూచి, ము
ప్పిరి త్రాటింగట పాముగా నడలి, కంపే యింపుగా నొంచి, క
స్తూరిరీతి న్నేనన మేన యన్న మదిలోఁ గొట్లాడుకొన్నట్టి నా
దురితంబూడ్చెడి ఏలు త్వత్కరుణాసింధుస్నానమే; అంబికా!

307

♦ మందులు లేకయే రుజలు మాన్పుట, శస్త్రము లేకె శత్రులన్
ప్రమందఁగఁ జేయు, బైనదియు రాఁగల దాని నెఱుంగు, చెంతో దా
లందగు శబ్దము న్వినుసులన్ గ్రహియించుట, యన్న శక్తి ని
ర్నందభవత్కృపారసము రాజిలుటన్ నరుఁడొందు శాంభవీ!

308

♦ ఊపిరియాట తక్క నిఁక నొందెది లేకయె పుట్టు పీనిలోఁ
బ్రాపయి తెల్విరూపమున భాసిలు నీవె క్రమక్రమమ్ముగాఁ
జూపుదు వన్నియు న్నియతి చొప్పున; అట్టి నినున్ననంగ రా
రాపుల నొందనట్టిఁడొక రాతికిఁదక్కువ కాఁడె? శాంభవీ!

309

♦ ఏచిన ధ్యానవేళ నిను నెంతగఁ జూచినఁదన్వి పోదు; కన్
వాఁచిన యట్టులుండు నొకనాఁడు నినుందలపోయకున్న; న
మ్మా! చితిరూపవౌచుఁ దిగమైలను దోఁచుచునుందు; వింతయున్
జూచియె నిన్ మహాత్రిపురసుందరి వందు రమందధీయుతుల్.

310

♦ పవళుల సందెలన్ నిసులఁ బర్ణకుటీరములన్ ధనాఢ్యసౌ
ధవిసరమందుఁ జిట్టడవి తావుల, దుర్గహిమాద్రియందు, నీ
వె వెతకుచుందు వేసరక, విశ్వజనిత్రి! భవత్స్వరూపమున్
దవిలి కనుంగొనందొడరు ధన్యులఁ గన్గొని చేరఁదీయఁగాన్.

311

♦ బాలగ మాఱి సంతస మపారముగా నిను నీవె చూచికొం
టే? లలితా! యదేల? కడు వృద్ధగనై నిను నీవె చూచినన్
దేలును మాజరాదశల త్రిక్కులు; డొక్కులు కాకమున్నె మ
మ్మేలవయేని, స్వార్థపర యీలలితాంబ యటంచు నాడరే?

312

♦ ఎఱుఁగను హోమపద్ధతు లవెట్టివొ; తర్పణరీతి బొత్తిగా
నెఱుఁగను; చక్రపూజ యరుదే; యయినన్ గురుదర్శితాధ్వమున్
మఱువక హృన్మనుప్రకటమార్గమె గమ్యముఁ జేర్చునన్న యీ
మెఱుకును, గన్నతల్లి వెటు పోదువు ప్రోవక తావకీనునిన్?

313

♦ ఊతను వబ్బునంతకును నే నొనరించిన తప్పు లెన్నియో
నాతరమా యెఱుంగ; విదునా ఫలరూపములైన కీడు? లీ
మే తగులూడ్చుకోఁగఁదరమే? మెడపల్పు సడల్చి వత్సమున్
మేఁతకు వీడునట్టు లిది నీపని; నాపని కాదు; శాంకరీ!

314

♦ ఒరులకు స్వార్థము న్విడిచి యుండుట మేలను వారు, తామె యా
చరణమునందు జాఱుటది సాజమె? జ్ఞానసుఖస్వరూపవై
పరఁగుచు నీవె మాఱుటది స్వార్థము కాదటె? లాలికిచ్చుచోఁ
బారపడుదే యవిద్యవయి పోవుదె యప్పుడు చిత్స్వరూపిణీ!

315

♦ ఆఁకటి కేదో తిండి, దగ నాపఁగ నీరము మానలేని యీ
నా కడుపెన్ని జీవులను నామమడంచెనో? దాని పంట నీ
వే కయికొందో, పాచితములే నొనరింపఁగలేని నన్ను నా
యాకలిదప్పు లంటనటులైన నొనర్చెదొ? పాపనాశనీ!

316

♦ మనసె భవద్వశంబగుట మైమఱపొందెడి యోగివర్యు, ని
న్ననుగొని వాక్సమర్పణమునన్ దనివొందెడి జ్ఞాని, నీకునై
తనుధనమాత్రమిచ్చి యదె ధన్యతగాఁగను వెఱ్ఱి నాగమున్
గనుగొని, 'యిందు నేనెవఁడనా'యని కుందుదు నమ్మ! శాంకరీ!

317

♦అమ్మా! జంటలు కొన్ని, యెక్కువములు కొన్నానట్లు, నాకిన్ని య
జ్ఞమ్ముల్గూరిచి, యింద్రియమ్ములను సన్ధానించి; తీచెత్త వ్య
ర్థమ్ముం జేయక మళ్ళి నీకిడెద; నాప్రారబ్ధసందోహదా
హమ్ముం జేయుము తెల్విచిచ్చు నిడి; జ్ఞానాకార! కామేశ్వరీ!

318

♦ పలుమఱుఁదోలుచున్న మెయిపై నడుగూనుచు నేఁచు మక్షికా
దులవలెఁగామముఖ్యులగు దుష్టపు దాయలు వీడిపోరు; భ
క్తుల కిదియా సహాయ? మెదఁదోఁపదె నీపని యంచుఁదల్లి! అ
ఖిలగణనేతయైన యల కామున కీశ్వరివేమొ? ఈశ్వరీ!

319

♦దాఁగురుమూఁత లాడునటు, తల్లి! యొకప్పుడు చిక్కకుందు; నా
భాగమికైన, నిత్యసుఖభావముతో సుతుఁదన్ను టిట్టెదా?
యోగివరేశ్వరీ! యరయు నూహయొ? వంతొ? గ్రహాల యోగమో?
రేఁగిన యగ్గినార్చిన మజ్జికఁ దరికొల్పుట కష్టమాఁజుమా.

320

♦ మానసికమ్ములౌ రుజలు మాయును; మేని తెవుళ్ళడంగు; ని
మ్మేనికి యోనిఁజూచుకొను మేటి శ్రేయమ్ము తొలంగు; దృష్ణయే
మానిన నంచెఱింగి పలుమాఱును గడ్డిన, గుగ్గిలంపు జి
డ్డై నను వీడ, దేమి వెరవమ్మ! శ్రితావనమిట్టిదౌనటే?

321

♦ రూపము లేకె చూపెదవు రూపము; రూపము గల్గు సన్నిటిం
గాపొనరింతు; వామెతయుఁగట్టడ మడ్గవు; నీవె యిత్తు వే
లోపము చేయ; కైనఁజెఱలో నిఱికించితి, వమ్మ వేమొ? నీ
పాపలమేమొ? పాప తమి పాపికొనంగను నోపుదే? శివా!

322

♦ బాములఁ బెట్టకమ్మ; పెనుబాముల పెట్టెలు బాము లెన్న; లో
బామును బట్టఁజాలకె, సబామును మార్చుకొనంగ లేకె, యీ
బాములఁజిక్కికొంట; మదిఁబాము నిరుల్వొడఁగొట్టి యేలు, మం
బా! ములుచౌను గాక తన పాపను మాత కుమాత కాదుగా.

323

♦ దినుసులఁదృష్ణ, శాస్త్రములఁదృష్ణ, కవిత్వపుఁదృష్ణ, సద్యశో
ధనములఁదృష్ణ, యాత్మజుల తన్వికిఁదృష్ణ, హృషీకతృష్ణ, యీ
యనువున నున్న తృష్ణ లడుగంటఁగఁద్రొక్కక, నిన్నుఁజేరు తృ
ష్ణను గొనసాగఁజేయుటది సాధ్యము నీకునుఁగాదు, శ్రీకరీ!

324

♦ జనకుండాదృతిఁజేతఁబెట్టినది పైసా; దానితో ''బైసికిల్
కొనుకొంతా''నను ముగ్ధబాలకుని పల్కుల్విన్ననుట్, దంభులౌ
చు నిదిధ్యాసపటుత్వశూన్యులగు నీచుల్ 'దేవి ప్రత్యక్షమా'
కను టప్పాలను విన్న నవ్వగును, దుర్గా! స్వర్గమోక్షప్రదా!

325

♦ నీవే నేనను మాట నిక్కమగుచో, నీశక్తి భేదమ్ములున్
నావే చేయవదేల? నీకు శ్రమము న్నానీక, నేఁ డిప్పనే
నీవంక న్విడమోము: పెట్టు పనుల న్నీవంకకే; యిట్టి స
ద్భావమ్మే ఫలమన్న పుత్త్రునెడ విశ్వాసమ్ము లేదా? ఉమా!

326

♦ చిరకాలమ్మునుండి నీదగు నుదాసీనత్వమే యెంచి, నీ
చరణామ్ముల్ గయికొన్న యందులకొ, తచ్ఛబ్దార్థమన్యంబుగా
జరగ న్జూచెద? యిన్ని నాళ్ళు పరీక్షాకాల? మా నాయెడన్
జరఁగింతే భవదీయపాండితుల సంబా! సూనుఁడన్, దీనుఁడన్.

327

మఱిపా? జ్ఞానమె నీసదాకృతి; అసామర్థ్యంబ లే? శక్తివే;
కొఱయా, వత్సలభావ? మాశ్రుతులు పల్కు న్నిన్నె సర్వాంబగా
తఱి కాదందువా? డెబ్బదైదు వయ; నీదార్ఢ్యంబెటుల్ నమ్మ? నా
మొఱకర్థమ్ము నెఱుంగుదీవె; వడిగాఁ బ్రోవందగున్; శాంకరీ!

328

♦ నీవే నేనను తెల్వి యింతమఱినన్ నీలోనె నేఁ జేరఁగా
దేవీ! దేవనె యొక్కదారి; అది యాది న్బట్టకున్నంపుకై
యీవే దందుగగాఁగ నాయువొక్క నూఱేండ్లిచ్చి, యా తెల్వితో
నీవే నిన్ బ్రకటించుకొ; మ్మదియె వాంఛింతున్ జగత్సేవగా.

329

♦ కన్నులు పుస్తకాలకిడె; కర్ణములన్ బుధపాళికిచ్చె; లో
నున్న ననుంగనం డితఁడయో! పతితప్రుఁడటంచు, జ్ఞానసం
పన్న గురూత్తమాకృతిని వచ్చి తెరందొలఁగించి, తట్టి యీ
యున్నతమార్దవమ్మెటు, శిలోచ్చయపుత్త్రికిఁ గల్గె? శ్రీగురూ!

330

♦ శవతతి యాసనమ్మయి, శ్మశానమె తావయి, పుఱ్ఱెపేర్లె జా
నవు నగవై, దెసల్వసనమా నొక యుత్పథలోలకుం దసూ
భవుబము; తల్లి పోల్కి గలవారలమా మముఁజేర నోడు మృ
త్యువు; సత మామెనే కొలిచి ధూతభయాత్ములమైతి; మంబికా

331

♦ తన మెయి గంట్లు పెట్టినను; త్వక్కును జెక్కి, చివుళ్లు ద్రుంచి,
ళ్లను దెగఁగొట్టుచున్న, నది లాతికి మేలని, మంచిదంచు నే
మనియెడి మందుచెట్లఁగని, మా త్రిపురాంబ కృపామృతాభిషే
చనమును గొన్న వీనికిఁక జన్మము లేదని యాసు చెందెదన్.

332

మనసిజుఁడంట; అఘుఁడె మన్మథుఁడంట; సెబాసు! పుట్టినిం
టిని వెతపెట్టు క్రూరుఁడనుటే కద; నిన్ను దొంగిలించు దొం
గనిన, 'మనస్సె నే'ననుచు నర్జునుతో నను నర్థమేమి? కృ
ష్ణుని దెగడందగు న్బురుల నొవ్వఁగ నాడఁగ నేల? శాంభవీ!

333

♦ ఒకటే పిచ్చుక జాతి; నీడరచనోద్యోగంబు, బంగారు పి
చ్చుకకుంబిచ్చుక కెంత భిన్నముగఁగూడ్చు న్నీవిలాసంబుమా!
స్వకుటుంబమ్మగు జీవు లొక్కటయినన్ సంరతులో భేదమెం
దుకొ నీకే తెలియున్; నమస్కృతులు నీదుర్జ్ఞేయభావాలికిన్.

334

కట్టునఁబెట్ట నిమ్మనసె కారణమంచును దిట్టఁబోను; నా
కట్టెడలించు మేలి కదె కారణమాటను నమ్రమస్రమతల్
బట్టెద దోయిలిన్ విడుపుబాటనె త్రిప్పుమటంచుఁ; గానిచోఁ
బెట్టెద నీ మొకమ్మునసె; వేఱొక యెత్తెఱుఁగన్ మనోన్మనీ!

335

గుణమయి! చెప్పవే, త్రిపురగూఢచరిత్రుల దైత్యులఁ మహా
రణమొనరించి చంపుటనె రాజిలెనో, త్రిపురాన్తకాఖ్య నీ
దణికి? శివా! శివోఽహమను తత్త్వధురీణుల స్థూలసూక్ష్మకా
రణపురనాశకుండగుట రాజిలెనో? త్రిపురాన్తకాంగనా!

336

♦ పురముల రూపముంగొనిన మువ్వుర దైత్యుల రూపుమాపుటఁ
బురమథితృప్రశస్తిఁగనె; పో, భవదీశుఁడటంట యొప్పొ? త్రై
పురమనుబీజసమ్మథనముంజలిపెఁ, నవనీత మెత్తె, నీ
వరుఁడదిగాన నీబిరుదు, పార్వతి! యంటయె యొప్పొ? చెప్పవే.

337

♦ ఏతఱి నేరు నీడు మతమెయ్యది? యన్న, "జగజ్జనిత్రికం
జాతనిభాంఘ్రులన్గొలుచు సన్మత"మందును; దాని వారల
ద్వైతమనంగ-ఊఁ; యదియె ద్వైతమనంగ-సరే; విశిష్టమైన య
ద్వైతమనంగ - ఛేఁ - పరమబంధుఁడ నెల్లరకించుఁబొంగెదఁ.

338

♦ వాక్కులు సర్వవిూవ యని వాకొను వేద మసత్యమౌనె? యీ
చక్కని తెన్గుతోనె నిను సంస్తుతిఁజేసెద; నయ్యోముండు, తా
నొక్కనె పీఁక; సంస్కృతము నోరను రాదని? యెట్టి వారినేఁ
గక్కసబుద్ధితో ననధికారము సూపిన నీవుసైఁతువే?

339

♦ అవమానమ్మును గౌరవమ్మును ధనాఢ్యత్వమ్మునుఁ లేమియుఁ
భవదీయాజ్ఞలు, శిక్షధార్యములు కావా? దేవి! నాబాధ్యతా
నివహమ్ముఁ మకరందపూర్ణభవదంఘ్రిద్వంద్వసాన్నిధ్యమం
దు విడం, గాలను దన్ని పోఁగలనె? చూతుంగాక వాత్సల్యముఁ.

340

పై మాటల్ వెయి యేల; అయ్యవి ప్రగల్భ లెల్లరున్ వేళకున్
వామాచారులె; ముఖ్యమన్వయమునైన న్నెట్టకే, మున్ను నిన్
శ్రీమాతా! యన లేరు, నీపరమదాక్షిణ్యమ్ము నార్జింప; ఈ
వామాచారమె దక్షిణమ్ముగదా; వామాత్రయాకారిణీ!

341

♦ మలినము గాక, నీరచనమాధురి జానగు పుణ్యలాఁగలీ
పులినములందు సాగు మన ముచ్చట లంబరనీరసంచర
మ్ములు విననిమ్ము; తల్లి! తొలి పుట్టుల పున్నెము పండి ముందు బా
ముల నిలుఁగొల్పు భాగ్యమున, ముక్తములై చనుఁగాక, శాంభవీ!

342

♦ ఆతిథ్యమ్ములు లేక సాంబశివపాదార్చావిధు ల్లేక, స
త్పాతివ్రత్యము లేక, శౌరితులసీభవ్యార్హణ ల్లేక, శ్రీ
మాతృస్తోత్రము లేక, తాతగురుసమ్మానమ్మును న్లేక, వి
ఖ్యాతిం బాసిన యిండ్లఁగాలిడక దవ్వై పోదు వమ్మా! రమా!

343

మన కడ్డంకు జగత్ప్రియత్వ, మదె యాత్మప్రాప్తి కానీని బం
ధనమం చెగ్గదె, మిమ్ము నన్నుఁగడు సంధానించు నెయ్యంపుఁద్రా
డనియున్, బిమ్మట నయ్యదే తగులు పాయంజేయు కీలంచు, నీ
వనవేన్ బిడ్డలు తప్పదాడులకు లోనై పోవరే? శాంభవీ!

344

నేనే కోరి బహుత్వలీల, నిటఁబత్నిపుత్త్రభృత్యాకృతిన్
నేనే విష్ణువిరాట్స్వరూపనయి సందీపింతు, సేవింతు, నా
నేనున్; సత్యమటంచుఁదల్పెదవ యేనిన్, నీసుతుల్ నేననం
గా నేమో గుణితించి యమ్మవగు నిన్గానంగలాం; రంబికా!

345

అకటా! శిష్యుఁడు గాకె దేశికుఁడుగా నాసింపఁబోకోయి! సా
ర్థకమా శిష్యత నీకె యబ్బిన, గురుత్వంబింతలో నబ్బు; దై
శిక దేహంబది మట్టిబొమ్మ యయినన్ సిద్ధించు మోక్షంబు సా
ధకపుత్రా! యని తెల్పి కాచుటది నీధర్మంబు సర్వేశ్వరీ!

346

సకృప న్నీకుపదేశమో, యొకయొ దీక్షాదానమో చేయు దే
శికు, నీవానిఁగ నాంతరంగికునిఁగాఁ జేయంగ లేవేని, దే
శికుఁడే నీవును గావయేని, యిక నీశిష్యత్వమ్మున్, నీకు దై
శికలాభంబెది? యంచు సాధకునకున్ జెప్పంగదే శ్రీగురూ!

347

అసదవలంబులై, సదమృతార్థవివంచితులై, సదా విష
గ్రసననిషక్తులై, భవదరాతులఁబోలి చరించు మూఢులం
దు సయిత మెన్నఁడుంగనలు తోఁపని కన్కలి నిల్చినప్పుడే,
యసదృశసాధనాప్తిఫల మబ్బిన గుర్తగు మాకు శాంభవీ!

348

అనయము నింద్రియాయనములందగు నాగమనాగమంబులన్
గని నను బట్టుకోఁగలవు నన్నొకనాఁ, డది వ్యర్థమైననుం
వనరకు; నీకు నవ్విఫలభావము సూ ఫలమిచ్చునంచు, నీ
తనయుల కీవె కూర్పఁదగుఁదాలిమి నెయ్యము మీఱ శాంభవీ!

349

జననీ! నేనన దేహమే యనెడి క్లేశమ్మాడ్చి, యాపైని నే
ననఁగా బుద్ధి యటన్న క్లేశమును మాయంజేసి, యా బుద్ధికం
దని చోటన్ మఱి "నేను నే"ననుచు సంభావింప రానట్టి తా
వున నీబిడ్డనిఁ జేర్ప నీదె [illegible] దె యాపూటమ్ము; సర్వాంబికా!

350
జననీ! సంశయమున్న తావునను విశ్వాస, మ్మసూయాస్థల
మ్మునఁ బ్రేమమ్మును, హాని చోట సహనమ్మున్, నిర్గతాశాస్థల
మ్మునఁ బూర్ణాశను, నిల్పు నొక్క కరణమ్మున్ గా నొనర్పంగదే
నను; నోసర్వనియంత్రి! పరమానందాత్మికా! శాంభవీ!

351
ఎన్నఁగ నాకృతఘ్నతకు నించుక పాచిత మిద్దె యంచు, నే
నన్నివిధాల నాత్మబలి యచ్చెదనంచు ముముక్షుభావసం
పన్నత యబ్బినన్ సకలవాసనలున్ భవదీయమూర్తిలో
నన్నిఁకఁ జేరిపోవు; నిదె నచ్చిన ప్రార్థనమందు శాంభవీ!

352
తనయా! విశ్వవిరాట్టు నొందుటకు నిత్యంబీవు నీలోన నే
యనుభూతింగొను వ్యష్టిసత్తయె చుమా, యాధారమా; భూమిగ
ర్భనిగూఢంబగు వారిప్రవాహమునకై త్రవ్వించుకోవే పెరం
టను గూపంబని నీదు బిడ్డనికిఁ జేఁటుంబెట్టుమా, అంబికా!

353
జననీ! నీపృథుదేహమా పృథివివత్సమ్మందుఁ బద్మాదికా
సనముంగూర్చెద, ధ్యానయోగినయి, తచ్ఛైథిల్యభీయుక్తి, న
న్ననుకంపామతిఁగావవే, యనెడి వాఁడాత్మార్పకుండంచు, నా
సనశుద్ధింబొనరింతు వీవె శ్రితరక్షాదీక్షతో శాంభవీ!

354
ఏకడ నున్నదమ్మ, యని యిట్టటు పాఱకుఁ 'డంతటన్ సదా
మీకయి పూర్ణభావమున మీకొదువల్ దొలగింప, నేనె వి
శ్వాకృతితోడ నుంటి'నని యాత్మజకోటికి నచ్చఁ జెప్పుచున్
నీ కడగొట్టు సంతునెడ నెయ్యముఁ జూపుము విశ్వరూపిణీ!

355

నీకరుణాకటాక్షమున నిల్చి యదెప్పుడొ బుద్ధియోగమున్
నాకిడుదేని, దేనికయి నాశ్రమసాధనమయ్యె, దేనికై
వ్యాకులపాటు చెందితినొ యాఫలమబ్బును; దాని వర్ణనం
బేకడ కృష్ణగీతల ముగిం; పడి పెట్టుము భిక్ష శాంభవీ!

356

ఈ సుఖ మొక్కటైన విషయేంద్రియయోగముచేత భిన్నతా
భాసము నొందు; మానవుని భావము భిన్నరుచిప్రకీర్ణమై
మోసము నొందుచుండు, రసమూర్తిని నిన్ను నెఱుంగలేక; యి
మోసమునందు బిడ్డలను ముంపక సత్యముఁ దెల్పు మంబికా!

357

అమలాద్వైతమహానుభూతియుతులా నాశంకరాచార్యము
ఖ్యమహాత్ముల్ స్తుతివేళ, వేదు తటి ద్వైతాధారులే యాట, స
త్యము కాదా - అది మాకుఁదప్పనిద కాదా, యట్టిచో మమ్ము త
ద్రమతుల్ గాఁగని త్రోసివేయకు, జగద్ధాత్రీ! సుతాళికిన్ శివా

358

అమ్మా! ఆత్మవు నీవు; నిక్కముగ 'నే'నన్నట్టి వస్తుస్వరూ
పమ్మున్నీ; వది యొక్కటే సకలజీవవ్రాతమం, దేను వే
సమ్ముం దాల్చి ప్రతిధ్వనించు; నపుడే శక్తిప్రథన్ బొల్చు; భి
న్నమ్ముం జెన్నగు మున్నె నీవనుచు సన్త్రాసమ్ముతోఁ దెల్పవే.

359

దుర్గంబన్న, భయంబు సంసృతియు దైత్యుండున్ జనద్దుఃఖరు
గ్వర్గంబర్థము; కొమ్మునందమరి 'ఆ'వర్ణంబు తద్ధంతయా;
భర్గార్ధాంగి! జనించె నిట్టులు భవద్భవ్యాఖ్య; నాతల్లి! యా
దుర్గానామనిరంతరస్మరణసంతోషమ్ము నాకీయవే.

360

"ఉన్నది జ్ఞానకేళి, మఱియున్ గొఱగానిది, చిత్తశాంతి నీ
కున్నది, నాయహంకృతికి నూఁతయి; కావున నాదు శోకమో
హోన్నతి దాఁటు దారి యొకటున్నఁ గృపం దెలియంగఁ జూపవే"
యన్న యుదారభావమె యథార్థనమస్య, గురుస్వరూపిణీ!

361

అవిరతతాపతప్తమగు నాత్మజబృందము, నీదు స్నేహబిం
దువులకు నోరు సాఁచుట కనుంగొను, మీయుగసంధియందు. దా
దవులను నిల్వ కొక్కపఱి దర్శన మిచ్చెదవే త్రితాపవ
హ్ని విధుతమై రసార్ద్రమగు నెండిన సస్యము పోలెఁ జండికా!

362

అకటా! నీ జగదాకృతిం గనుచు, 'మిథ్యా భ్రాంతి' మున్నో నిర
ర్థకమా మాటలు కొందఱంటకు నిమిత్తంబేదొ నేఁగాన నే
రక నిన్నడ్డెద; సర్వభూతములలో భ్రాంత్యాకృతిం బొల్తువే
నికము న్నిల్పఁగ వారి నోళుల నిటుల్ నీవే బయల్దేఱితో?

363

మఱఁగంగోరెద వేని, రూపమును నామంబాఱె, యూహాల్ నుడుల్
మఱఁగున్; నీవు వికాసమొందినసె యమ్మా! నామరూపక్రియా
గణనల్ తేలిక యాను మా; కపుడు నీకార్యంబులన్ జల్లు మీ
యణుసంతానకృతార్థతాప్తి కనువౌన ట్లోగుణాలంబనా!

364

ఎక్కడనుండి వచ్చితినొ, యెవ్వఁడనో తొలి పుట్టువందు, నే
నెక్కడి కేగువాఁడనొ, మఱేమగుదున్ మెయి వీడి నంత నే,
యొక్కరవం తెఱుంగ; నిటులున్నను సర్వము నాది యంచు నే
నిక్క చరింతు; నిట్టి కడు నీచుని సైఁచెదొ, యేఁచెదో? శివా!

375

ఇమ్మని, నిమ్మఁ డెమ్మనుట కేమి మిగిల్చితి వమ్మ! పంచకో
శమ్ముల పుష్టికై దినుసు చాలఁగ నిచ్చితి, వందులో నిగు
ప్తమ్మగు వాని తెల్పెడిని దండిగఁ బెట్టుము, దానిఁ బైకిఁ బోఁ
జిమ్మెడి యాసురీగణముఁ జెండు మటంచు నే చేయి సాఁచెదన్.

376

నిత్యానందద! జీవికాకృతిని సందీపింతు వీవన్న యా
సత్యజ్ఞానము జాఱె, లేములు నిరాశల్ గ్రమ్మఁగా, నింద్యదు
ష్కృత్యమ్ముల్ బురదాలు లంచములు హెచ్చెన్; బిడ్డలం బేదలై
నిత్యమ్మేడుచు భారతీయులకు నీ సిక్కెచ్చి యెట్లాద్తువో?

377

తల్లీ! తల్లి! యటంచపారమగు నుత్కంఠన్ ద్వదంకాధిరో
హోల్లాసమ్మున నుండ, మోహినివి తుల్యోత్కంఠతోఁ బిల్లక
ల్లలన్ దవ్వగుచుందు; వింతకును మా యాత్మార్పణాభావమే
తల్లీ! హేతువు; దాని నేర్పఁగదె వాత్సల్యమ్ముతో నిప్పుడే.

378

తొలుదొల్తన్ బరజన్మజన్మములయందున్ నాబహుత్వాశలే
కల నిక్కించుచు నాదు చిత్తమను క్షేత్రమ్మందుఁ గూర్చుండె శ
త్రులయ్యె, నీవె కరాత్తఖడ్గవయి శత్రుచ్ఛేదమున్ జేయవే
నలవే? నాకట నీకుఁ దావిడెడి ధైర్యంబేది? శ్రీచండికా!

379

జననమె యిమ్ము; మోక్షమె యొసంగుము, తత్పరశర్మరూపవున్
గనఁగఁ బ్రపంచదేహవును జ్ఞాననిసర్గవు రూపహీనవున్
వినతకృపానిధానమవు, విశ్వజనిత్రివి, భూతధామవౌ
నినునె భజింపనిమ్ము వను; నీదగు చిత్తమె నాదు భాగ్యమౌ.

380

తల్లీ! క్రమ్మెను నీ ప్రియాత్మజుల మిథ్యాభ్రాంత్యవిశ్వాసముల్
పెల్లై కామగదార్తు లల్లుకొనె; నాకీర్ష్యాభితప్తునై నీకృపా
ఫుల్లాలోకసుధాభిషేచనమునన్ బూతాత్ములన్ జల్పి జ్ఞా
నోల్లాసాగరరత్నయోగమున మమ్ముల్లాసులం జేయవే!

381

డెబ్బది యంచొకం, డొకఁడు డెబ్బదియాఱన, నీవొ "అబ్బిరో
డెబ్బది తొమ్మిదేడులు పటిష్ఠశరీరు నొనర్తు నంటి; నా
నిబ్బరమూని నీదుపదనీరజసేవకుఁ జాల వీలటం
చుబ్బుదు, నాఁటిమాట మదినుంచుము మర్వకు, కాలరూపిణీ!

382

♦ మంచుల కివ్వి మంచి బహుమానములంచును గొన్ని, నీవు గా
వించిన దుండగమ్ముల కివే యసి గొల్సులు కొన్ని నాకు బం
ధించితి; వవ్వి దుల్చుకొను తేఁకువ నాకెది తల్లి? నీవె మే
లెంచి సడల్పఁగా వలయు; నెప్పటికో పరిపాక? మీశ్వరీ!

383

♦ అజ్ఞుల్ కర్ణపిశాచయక్షిణుల నాయాసమ్ముతోఁ గొల్తు స
ర్వజ్ఞత్వాశను, నీకె రూఢమయి సర్వజ్ఞత్వమే పారఁ; క్షే
త్రజ్ఞా! చందనభూరుహభ్రమను దత్ప్రాంతోత్థమౌ వేము నే
యజ్ఞానమ్మున నాశ్రయించునటు లమ్మా! సర్వశక్తిప్రదా!

384

♦ నీతలఁపేమొ, సర్వజననీ! సకలంబునఁ బ్రజ్ఞరూపునన్
ఖ్యాతి వహింతు; విప్రు నరునందున, సర్వము జెప్పపాటులో
భూతి రొనర్చు దివ్యపనిముట్లులఁ బన్నఁగఁ జాలు ప్రజ్ఞవై;
తీతెలుఁగెన్నఁగా మొదటికే తలపెట్టితివేమొ? భైరవీ!

385

♦ అమ్మక! నిన్నుఁబూజలను ధ్యానములన్ జెలఁగించు వారి హ
స్తమ్ముల నెల్లఁగూర్చి మొలత్రాడుగ, వారల పుర్రెకూర్పు హా
రమ్ముగ, వారి పీడ వెద రాక, ధరించితి వంచెయుంగ కే,
యిమ్మగు నీపదార్చ మతిహీనులు చేటనుచుందురు, కాలికా!

386

♦ ఒకమఱి చెల్మియైన మఱి యొగ్గదు పిట్టలజంట; అగ్నిసా
క్షికళశపథంబు లెక్కడివి? సీ! నరు పెండ్లిఁదలంచుకొన్న, ల
జ్జకుఁగతమాను; మానిసిది సాహసచంచలభావమాటచే
సకలజనిత్రి! నీవిడిన జ్ఞానము మాఱెనో? పెట్టుటెంతయో?

387

♦ కూరకు తిండి కూటములకుం గడవన్నిగుణైన కాల, మా
కూరకు తిండికూటములకుం దగు దిన్నులు కూర్పుఁబుచ్చు చా
చారి నటించుఁద్రిప్పుకొని, సత్యమిదే యను మర్త్యుఁడౌర! త
న్నారసి నిన్ననారసి సుఖాప్తిఁగనండిది వింత; మోహినీ!

388

♦ ఔరా! మూర్ఖజగత్తు! చిన్నటనె గాయత్రీమహావిద్య నో
రారంగైకొని, మూడికిందుడిచి పాడై పోవుటే కాక, యే
ధీరుండేన్ జననీమనుప్రవణుఁడై దీపింప, నిమ్మాత్ముకా
జారుల్ తప్పనుచుందురు రెండు నెఱుఁగన్ సత్యమ్ము లేకమ్మికా!

389

♦ తన మెడపోఁగు కందువను, దారల కుత్తుకత్రాటి సత్రైముగ్
గనుఁగొను వాఁడె జాణ; అది గానఁగ నేరని వాఁడు రెండునన్
రెనవడఁగూర్చి పెండె కురిపెట్టుక చచ్చుట మేలు; కానిచో
మనుజతతో ద్విజత్వమును మంటను గల్పుటె కాదా, శాంభవీ!

390
భవదీయాంఘ్రుల మున్గిపోఁగల సుఖోపాయమ్ము లెన్నేని, మా
నవకల్యాణమె కోరి చూపిన జగన్మాన్యర్షు లెచ్చోటఁబా
ర్థివదేహమ్ములఁదాల్చి, రచ్చటనె యీదేహమ్ముతో నిల్పి, న
న్నవమానించెదె, ధీవిహీనజని మాత్రాయాసిగా? నంబికా!

391
"అమ్మవు నీవు, సుప్రకట వందతి, కీవు ప్రసన్నవౌట, 'మా
యమ్మయె మాకుఁగావలయు' నంచుఁదపించెడి వారినెల్ల స్వాం
కమ్మునఁజేర్చి, యెన్నఁడు దిగంబడ నీక, చెఱంగుచాటునం
దిమ్మిడు"దన్న నమ్మరది యీవె సుతాళికిఁజాటు మంబికా!

392
వెలయఁగ నాత్మయే ప్రకృతివేషమ్మునన్, మఱి మాయరూపునన్
దలిరుచు శక్తిగాఁగ, నదె తాలిచె నయ్యాయి పేళ్ళ; నీయదే
కల తెఱఁగాత్మభిన్నములు కావనినన్, దవు చూపు లేని తం
బులకది నచ్చుకున్న; దెటు బోధ యొనర్తువొ నీవె, శ్రీగురూ!

393
అమ్మ యథార్థతాపరిచయమ్మె యనంబడు జ్ఞాన; మమ్మపైఁ
బమ్మిన ప్రేమ నిల్పుటయె భక్తి యనంబడు; భక్తితో నదే
నమ్మను గూర్చి చేయు పని యంతయుఁగర్మము; గాన నెద్దియే
నమ్మనె కూర్చి చేయుఁడని యార్చినఁజేయ రదేమి పాపమో!

394
వెదకెదరేల యమ్మకయి, విశ్వము తానయి నిండియుండ? మీ
వెదకెడి కన్ను మూసికొని, విన్నది కన్నది మీ తలంచు న
య్యది, సకలంబు నమ్మ, యనినంతనె కన్బడు నంచుఁబోరినన్
బదిఁబది నమ్మరేల కడుబఁడలు తమ్ములు; విశ్వరూపిణీ!

395

అవునా, నీజడతాసురార్తి విడునా, అమ్మా! మహాప్రాణరూ
పవు నీవే నలువైపులన్ మలసి యుద్భాసించుటన్ విస్మరిం
చి, వివేకాంధులమైన మాకు? నెటు రక్షింతో త్రితాపాగ్ని హే
తి వెసం గ్రమ్మిన హేతు వీయది యకాదే; యెట్లు చల్లార్తువో.

396

నల్లని తల్లి కాళి, యనినన్ వెఱపించెడి మాటలాడుచున్,
తెల్లని తల్లి వాణి, యన ధీరతఁ గొల్పెడి మాటలాడు నీ
కల్లరి మూఁక, నీకభిముఖంబగు సంతతి మోము మార్చఁ కీ
డెల్లఁ దలంచు మాయమునకు నెప్పుడెటుల్ తొలఁగింతొ? కాళికా!

397

సురథసమాధు లెందఱో విశుద్ధులు నన్నని యాదరింత్రు; నా
మెర మెరఁ దీర్పఁ జాలు నొక మేధసుఁ జూపవు; నీవె మల్లి స
త్కరుణను బాసటై విషయకాననమందునఁ ద్రిప్పఁ బూనితే?
వెరవిదటే? బలంబఱిన పెత్తనమందిటు; భక్తవత్సలా!

398

ఇదిగో, యర్పణమందు లోపమిసుమంతే లేనటుల్, తల్లికీ
వెదియే నిమ్మది శక్తిపూర్ణమయి, నీకే మళ్లి వచ్చుం జుమీ,
యదియే మాతృత; అర్పితమ్ములఁ దియే యాఁగాక, చింతింప క
ష్మదయాలుత్వము మచ్చుచూడు మనినన్ మాతంబి యూఁకొట్టఁడే

399

స్తనయిత్న్వంతరగుప్తచంచలలఁ బ్రజ్ఞన్ లాగి, మా యంత్రచా
లనదీపజ్వాలనాన్నపాచనకృతుల్ చల్పింతు మేమం చహం
తను నిక్కించెడి వారికెల్ల, మనుజత్వమ్మిచ్చి ప్రజ్ఞాకృతిన్
మను విద్యుత్తవు నీవె యంచెఱుఁగు సామర్థ్యంబు లేదంబికా!

400

అడుగడుగందు, శ్వాసగతియం, దఖిలేంద్రియచాలనమ్మునం
దుడుఁగని జ్ఞానరూపమున నొప్పెడి నిన్ను గ్రహించుచుండి యె
న్నఁడు నొకసారి, అమ్మ! యని నమ్మికఁబిల్వక నాదరించు మా
దుడుకుఁదనంబె నిన్ను నెడఁద్రోలెను మాకని కుందెదేల; శివా!

401

కన్న కుమారు లెంత నినుఁగన్నడ చేసిన, నీవు స్నేహసం
పన్నవు బాధ్యవై మఱలి వచ్చెద; విట్టి యనాదరమ్ముతో
నెన్ని యుగమ్ములో చనియె; నిప్పుడు మానుషదేహమబ్బినన్
గన్నులు విచ్చి నిన్గనని కశ్మల మింకెపు డూఁదు? శాంభవీ!

402

దయ లేకెంతగ నీవు బుద్ధిమయకేంద్రమ్మందుఁగాలూన్చు యో
గయుతిన్ వేళను దవ్వు సేయుదువొ, నిక్కంబంతఁగా మాకు నై
పయికక్ష్వేళనిగారకారణ యెటుల్ శాంతించు? నీవు త్రిసం
చయమున్ ద్రాగఁగఁజేయుదే విషము? నోసర్వాంబ! సర్వేశ్వరీ!

403

నతులర్పింతును పెక్కు రీతులను, దాన న్మాయమాంతాశిరా
నతి యెంతయ్యెనొ, తత్ప్రతిష్ఠయును విజ్ఞానమ్మునం దెంత యు
న్నతి యీడేఱెనొ; యెన్నలేనపుడు మా నమ్రత్వ మన్వర్థతా
చ్యుతమై నీయెడి కెంత దవ్వులనొ మమ్ముంచున్నదా; శాంభవీ!

404

తొలుత గురుప్రణామములతో, గురుమూర్తిని నిన్ను గాంచి, యా
వలఁదలతో నహంతను భవచ్చరణార్పిత మాచరించుటే
సులువుగ నాత్మరాజ్యమునఁజొచ్చు దువార మిదొక్కటే కదా!
తెలియరు కర్మసాధన మిదే యని యజ్ఞులు కొందఱంబికా!

405

చాలఁగ నమ్మకమ్మును నసంశయమన్న రసాయనమ్ములన్
శాంసుతాళి కీయుమిని, భ్రాంతి జడమ్మును మిథ్య యంచు ని
ష్ఠాలవచోవిశేషములు నీసకలాకృతికిందగిల్చి, జ్ఞా
నాలయ మంటసిల్ల నడుగాడని దుర్బలులైరి, శాంభవీ!

406

పలుతెగలా నభావముల పట్టిక సిద్ధము చేసియే, నినుఁ
బిలుతురు; జీవభావమును వీడక, నిత్యముతోడనే నిగా
కలుపక, వెఱ్ఱిమొఱ్ఱి దరఖాస్తులు పెట్టిన బుట్టదాఖిలా
ఫలమగు నన్నునుం జెవిని బట్టను తంబులు, చూడు మంబికా!

407

కసగుడ్డల్ ధరియించు వానిఁ గని మోకాళ్ళంబడున్; నిక్కమౌ
రుసియైనన్ సహజంపు వేసమున మార్పుల్ లేని పుణ్యాత్ముపై
విసువుంజూపు స్వకీయుఁడైన; నిది నీవే భ్రాన్తివై సర్వభూ
తసమూహమ్మున నుండు హేతువునఁగాదా? చిత్రలీలావతీ!

408

కర్మఫలమ్మె జ్ఞానమగు; కర్మమె రూపముఁగాఁదలిర్చు, నీ
ధర్మము తత్ప్రకాశకము; తల్లిరో! జ్ఞానము నిత్యమౌట స
ద్ధర్మవిదుల్ సుధాభిదను దానినిఁ బేర్కొని; రట్లుగానఁ, ద
త్కర్మఫలమ్ము సైతము సుధాప్రథతో శ్రుతి పల్కె, శాంభవీ!

409

తనకంటెన్ బరమైన జ్ఞాతృపరతత్త్వంబందు లీనమ్ముగా
మన, సానాఁడమనస్కుఁడై నరుఁడు కుంభప్రఖ్యమౌ వాయుచా
రనిరోధంబయి, కుంభసంభవుఁడు నాఁ బ్రఖ్యాతుఁడై, శ్రీహయా
స్యుని శుశ్రూషఁ ద్వదీయతత్త్వలహరీసుస్నాతుఁడౌ; నంబికా!

410

జననీ! చండికవై చను నీవు నిశితాసంకల్పనాస్త్రంబుఁజే
తనుఁబెట్టంగ రుణించు నాఁడె, చలచిత్తప్రఖ్యమర్త్యారిఖ
ణ్డనముం జేసి, ప్రశాంతమైన భవదజ్కంబెక్కెదున్; గానినాఁ
డనయంబున్ జనిచక్రయంత్రణము పాయంబోదు; రాజేశ్వరీ!

411

అరయఁగ నింద్రియాలు విషయమ్ములఁ జేరుట, యవ్వి స్వాంతమున్
దరియుట, యద్ది బుద్ధికడ దార్చుట, యప్పుడు బుద్ధి నాకడన్
దరియుట, నేను నీకడను దారఁగ నీవయి పోవు టంతయున్
బరఁగును యోగసంజ్ఞ; నదె వాస్తవమంటివి కాదె! శాంభవీ!

412

మా సకలాంబయే సతము మాకు సుఖాప్యపథార్థ; మామెయే
యీసకలంబుఁదాన యయి, యేసరు నెల్లెడ; నన్న గాథవి
శ్వాసిమె, శ్వాసరోధముఖసాధన లక్కఱ లేకె, తాను వి
శ్వాసియగున్; సురాగమవు వత్తువు కోరినయంత, శాంభవీ!

413

అమ్మా! తోఁచును శాస్త్రవాక్యములయం దాపాతదృష్టిన్ విరో
ధమ్ముల్ పెక్కులు; జీవునందెపుడు మేధారూపవై నిల్చి స
త్యమ్ముం దెల్పుదొ, నాఁడె నీవు విదితాఖ్యన్ బొల్తు; శాస్త్రార్థమ
ర్మమ్ముల్ బైలగు నాఁడె జీవుఁడెడయున్ బంధమ్ముతో, శాంభవీ!

414

నినుఁగనె నేని బ్రాహ్మణుఁడు; నిన్గనుదారి క్షతంబులోర్చు వాఁ
డనఁదగు క్షత్రియుండు; భవదాదరసీమఁ బ్రవిష్టుఁడైన వాఁ
డనఁబడు వైశ్యుఁ; డమ్మ పదమందక శోకమునన్ ద్రవించు వాఁ
డనఁబడు శూద్రుఁ; డీయవె యథార్థము నాలుగు జాతులంబికా!

415

శోకార్తుండును, క్షుత్పరీతుండును, దగ్ధజఠరుండునుఁ జిత్రహా
హాకారమ్ములు చేసి చేసి, తుదకుం దానందపుంజాడనె
ట్లో కన్గొందురు; నీస్వరూపమట నెంతో గుప్తమైయుంటచే
లోకం బాకులపాటునొందు, నిది నీ లోపంబు కా, దంబికా!

416

కరుణాసాగర! తల్లి, పుత్త్రుని యహంకారమ్ము క్షుద్రత్వముం
బరిణామిత్వము మాపి, యే తనువుతోఁ బ్రత్యక్షమై కట్టనాల్
విరియం జేయునొ, యట్టి మూర్తిఁ గని, నిర్భీతిం దదీయాంకవి
ష్టరముం సాధకపుత్త్రుఁ డెక్కుటకు నీవన్మాత్రముం జంకునే?

417

మనసే యీయక మేను పంచు జనునిం మన్నింప; వానప్రమత్తం
గని సామాన్యులు వాని భక్తుఁడనుకొన్నన్, నీవు సర్వజ్ఞవౌ
టను నీకంటిని డాగురింపఁగఁగలండా? వాని యీ యాత్మవం
చనమే నీకెడముంచి త్రిప్పును జనుశ్చక్రమ్మునందంబికా!

418

మము రక్షించుట యన్న, నీవొక తెఱవే మా సౌఖ్యదుఃఖాకృతిం
దమితో వత్తువటన్న సత్యముసుఁ జిత్తమ్మందునుం మర్మమ
ర్మములం నాటఁగఁ జేయుటే; యపుడె సూ మమ్మేఁచ లేదీబహు
త్వ, మిదే రక్ష; మఱేమి కావలయు జీవభ్రాంతులూడ్పన్, శివా

419

అమ్మయె సత్కృపన్ వెలయు నప్పుడె లోపల బుద్ధియోగరూ
పమ్మున, 'నాకు నమ్మకు లవమ్మును భేదము లే'దటన్న ని
క్కమ్మది నాటినట్లు; విని గ్రంథములం గని యూఁదువారి భా
ష్యమ్ములు కేవలమ్ము శుకశారుల పల్కులు కావె? శాంభవీ!

420
సుమహత్త్వవికాసమైనపుడె తోంచుఁ జీవునం, దెన్ని జ
న్మములే నెత్తిన, మార్పులెన్నో యయినన్, మత్తేంద్రియగ్రాహ్యభా
వము లెంతే వెలిపెట్టినన్, సతము "నావాసమ్మఖండమ్మని
త్యమునా సుస్థిరసత్త యంచు; నదె నీయంకమ్మటంచున్," శివా!

421
జీవుఁడు బుద్ధితత్త్వమునఁజేరిన యంతన, మున్ను తెంపు లే
కే వికసించి, వానిఁదలక్రిందులు సేసిన భావరాసు, లా
జీవుఁదటస్థసాక్షి యని, చేరక కాంతిలి ఛాయలట్టులె
పోవును; మాకు దీని సరి పుణ్యఫలంబు మదేది? శాంభవీ!

422
"నీమహిమంబుఁదెల్పునది నీదగు రూప"మనంగ, నీజగ
న్నామకరూపమంచు నొక నాఁడెపుటర్థముఁజెప్పికొన్నచో
'ధీమహి భర్గ'యంచొక ప్రతిజ్ఞకు సూటిగ ధీప్రచోదన
క్షేమఫలాప్తి జీవునకు సిద్ధము కాదటె? సర్వసిద్ధిదా!

423
అనుభవమయ్యె నాకు సకలాంబయె ప్రాపని; నాకవశ్యమా
పనులెవి లేవు; సాధన లవార్యవిశుద్ధిని బొందు; నేను నగ్నవ
త్సునివలె నీయొడిన్నిలిచి, చూచుచునుండెద; నన్ను మొండి బి
డ్డను దిగఁద్రోయఁగాఁగలవె? డంబము లేక వచింపు మంబికా!

424
తనుముఖ్యమ్ముల నాత్మబోధ విడి, ధీతత్త్వాధిరోహమ్ము చే
సిన బిడ్డంగని నీవు డిగ్గుదువు ధీక్షేత్రమ్మునం; దాస్థల
మ్మునె బృందావనమండ్రు వైష్ణవులు; శైవుల్ దానిఁగైలాసమే
యనఁగా, నేను నుతింతుఁద్వత్పరమధామాఖ్యన్ జగత్పావనీ!

425

చాతుర్వర్ణ్యవిభాగమే తెలియు సృష్టంబైన సర్వంబునం,
దీతత్త్వమ్ము నెఱుంగలే? మతులై స్వేచ్ఛావిహారాహంకృతిన్
బూతాపూతములం దెగించి కలగల్పుం జేయ నీ నేమముల్,
పీతాజ్ఞాబల యట్టులుండునటది దేవీ! అలమా? లీలయా?

426

లలితా! నీనియమంబు లంతట ననుల్లంఘ్యమ్ములై తోఁచి, మ
ర్త్యులయందయ్యవి వ్యర్థమాటఁగనఁగాఁదోచుంగదే - యింతలో
బలితంబౌ పరివర్తనమ్మొకటి నీస్వాతంత్ర్యముం జూపుచున్
విలయాళంకముగా నొనర్తు వనుచున్, విశ్వేశ్వరీ! చండికా!

427

హెచ్చుం దగ్గును లేక సర్వమున నిన్నీక్షించి, సర్వమ్ము నీ
యచ్చుంపుందనువంచు, నందలి విమర్శాకార మీవంచు, నీ
సచ్చిద్రూప మెఱుంగు బిడ్డలె భవచ్ఛాతాకృతిస్నిగ్ధులై
నిచ్చల్ నీయొడిఁ జెంగుచాటునఁదమి న్నిల్వంగలా రంబికా!

428

నీ పరమార్థముం దెలిసి, నిత్యసుఖానుభవమ్ముతో, నెవం
డౌపనిమన్మహర్షిసముఁడై, తన పల్కులు మేలుకొల్పులై
చూపులు సత్యవస్తుపరిసూచకమార్గణదీపకాన్తులై
యేపు వహించు నాపురుషుఁడే భవదగ్రసుతుండు, శాంభవీ!

429

దాసోఽహమ్మని చేరనా? వలదు; సన్తానమ్మనం చక్కసం
వాసమ్ము న్వరియింపనా? వలదు; నీ బంధుండనంచేగనా?
వాసింగాన; "సహం త్వమేవ"యని విశ్వాసుండనై యున్నచో
మోసమ్ముండునె? తల్లి! నీవపుడు నాముద్దెట్లు చెల్లింతువో.

430

ఏ యవ్యక్తమునుండి పుట్టునో మన, స్సీ చిత్తవృత్త్యుద్భవం
బే యవ్యక్తమునుండి యై మజిల నందే చేరునో, సాధకుం
డా యవ్యక్తముజాడనే యెఱింగి, యట్లే నందుకొన్నప్పుడే
డాయు న్నీపరమాత్మరూపమును గష్టమ్మింత లేకే; ఉమా !

431

అన్యాసక్తులు మాని మాతృపదసన్న్యస్తాత్ముఁడై వాని చై
తన్యజ్యోతి యొకింత క్రుంగక, ధుతాన్తర్ధ్వాన్తుఁగా, ధర్మిఁగా
ధన్యుంగాఁ బొనరించు; సక్రమముగా దర్శింపఁ జేయుం జగ
ద్ధ్వాన్యాలోకము లేని తావు; నదె నీ ధామంబు, సర్వేశ్వరీ !

432

గురుతరయోగనిష్ఠలు వికుంఠితముల్; భవదంఘ్రిపూజనా
దరమున వెల్తి; శాస్త్రవిహితధర్మరతిం గడుఁ జేఁకు; స్తోత్రకా
ర్యరతుల నోపికల్ కొఱయె; నైన భవన్ముఖలగ్నదృష్టినై
నిరతము నుండు సాధనము నీ కెటు నచ్చునొ చెప్పుమా; ఉమా!

433

మాయాశబ్దము విన్నయంత మదిలో, మాతృత్వముం గొన్నదీ
మా యాత్మాఖ్యకృపాబ్ధియే, యనెడి సమ్యక్తత్త్వమే తట్టు ని
ర్మాయుల్ నీసుతు లెంతో చన్వునను జేరన్ వత్తు, రవ్వారికిన్
మాయం దాటఁగఁ జాలరన్న నుడి భీష్మంబౌనె? మాహేశ్వరీ!

434

ఆసురవాసనార్దితుఁడ నంచు నెఱుంగు క్షణమ్మునందె, వి
శ్వాసముతోడ నేడ్చి, నిను సాధకుఁడమ్మ! యటంచుఁ బిల్వఁగా
నీసహజానుకంప రవణిల్లఁగ నీ రణరంగిచండికా
భాసురమూర్తితో నసురభావములం గడతేర్తు వంబికా!

435

ధనహేతుత్వాజిజయప్రాప్తికే విజయునిం దామోదరుం డాజిభూ
మిని దుర్గన్నను బంచ్చుఁగొల్వుమనుచుం మేల్కొల్పడే; దాతఁడే
తన యాచార్యత సిద్ధి నొందుటకె గీతారూపమౌ యోగసా
ధననావహాజి జయప్రాప్తికే యనుచు సంతానమ్ముతోఁ జెప్పవే.

436

తలఁపము నిన్నె యాత్మ యని; తప్ప కొకప్పుడు నాత్మదానముం
జలుపము; నీవె ప్రాణమని సందియముం విడి పల్కము; ముందుచే
షలయవు భక్తిరూపమున మాహృదయమ్ములఁ, గాన నీయెడం
బలితఁపుఁజన్మలతోడ సధివాసము చేయఁగఁజాల మంబికా!

437

జనని మహత్త్వమింతెఱుఁగఁజాలని కున్నలు సైతమంద్రు "మా
జననియె గొప్పదం," చటులె జంకక నీయమితప్రభావ, మే
మును వినుతింతు; మారకది పోవునె? పోవదు; మా యసద్వచో
వినుతులె మా ముఖమ్ములఁబవిత్రము చేయును నిక్కమంబికా!

438

ననుఁజీర్వాఱకె యెప్పుడుందు వనుచుం నన్ను న్నగరాలంబధీ
రునిగా నుంచితివంచు, నా నడకతీర్పుల్ నీ నియంతృత్వ స
త్తనె సిద్ధమ్ము లటంచు, నమ్మకొని యాత్రం జేయు మాత్రస్థితా
ఘనవిశ్వాసికి దుర్గమంబనుచు విఘ్నంబంచు నున్నె? శివా!

439

తనయస్నేహవిమూఢయా జననియే, తావచ్చుఁజండాకృతిం,
జననీస్నేహవిమూఢుఁడౌ తనయుఁడే, చండాకృతి న్వచ్చు మా
తను నిర్భీతిఁగనంగఁజాలును, సమస్తంబందు శ్రీమాతృద
ర్శన మభ్యస్తము వానికౌటను; యథార్థంబే కదా? చండికా!

440

అమ్మ నదేడనో వెదక నక్కఱ యేటి? కసంఖ్యమైన శ
బ్దమ్ముల నిందు, నందు, నవి తప్పక యమ్మయె; నాజపించు మం
త్రమ్మది యమ్మ, 'అమ్మ'యను నామము నమ్మయె; నామనామిభే
దమ్మెద నెన్నకే పిలువఁదప్పక పల్కెడు నీవె, వాఙ్మయీ!

441

పలుతెగ లాటలాడుకొని, పార్థివధూళులఁబూసికొన్న కొ
డుకులఁగని సైఁపలేక, తమ కోరి రచించిన మూఁడు బొమ్మరిం
డ్లలపునఁగూల్పఁజండతరవై చనుదెంచెడి నిన్నుఁజూచి, యే
యలుకును లేక చేరఁజను నాత్మజులే కడు ధన్యులంబికా!

442

అమ్మరో! నీపదాబ్జముల నాత్మసమర్పణచేయఁగల్గె నే,
నమ్మయె చండికాతనువు నంది, కృపాళుత మూఁడు ముళ్ళ భే
దమ్మొనరింప వచ్చెనని, తాన యెఱుంగఁగలాఁడు సాధకుం;
డిమ్మడి వీడ నందనుక నీభవపీడ తొలంగునా? ఉమా!

443

ఎందు భవత్స్వరూపమగు నీజగమందున నున్నదెల్ల నా
నందమె కాని, దుఃఖమను నామముతో నొకఁడేది? యంచు నా
నందమయిన్ నినుంగను చనారత మీజగమంద యుండి, యా
నందమయుండ యా చమరనాథుని సంపదఁగేరఁడే? శివా!

444

జననియె చండవేషమున సాధనరంగమునందు డిగ్గి, పు
త్త్రిని వెతపెట్టు నాసురవిరోధికభావములెల్ల లీనముల్
పొనరుచు; నమ్మ ముచ్చటయె పుత్త్రిక నైక్యమునందుఁజేర్చు నం
చనుభవ మొందుచుండు భవదాత్మజులే కడు ధన్యు; లంబికా!

445

జననాంతమ్ముల, దుఃఖసౌఖ్యముల, ఋక్స్వార్థమ్ములందన్నిటన్
జననీస్నేహవికాసమే కని, జగత్సంబంధికంబందు, సా
ధనరాజ్యమ్మున మాతృమాంగళికహస్తస్పర్శసాక్షాత్కృతిన్
గనుచున్ సాధకపుత్రుఁడక్షయసుఖాకారున్ నినున్ జేర్చుఁగా.

446

ఏనే యిల్దొరనంచు, నీమిగులు నాయిల్లాలుఁబుత్త్రాదులున్
నా నౌకర్లని యెంచు మూఢునకు జ్ఞానంబున్నదా? వారికిన్
దానే నౌకరు నంచు నెంచికొనుచున్ దద్రూపవై నీవె, యా
త్మానందంబిడుదంచు నెంచు నతఁడే యాత్మజ్ఞుఁడౌ, నంబికా!

447

నగ్నశిశుండు వోలె సుఖనర్తితచిత్తుఁడు త్వత్పదాబ్జసం
లగ్నమొనర్చి, నిత్యతరళంబగు నింద్రియవారధాటి కు
ద్విగ్నుఁడు కాని పుత్త్రు నొడి డింపక ముచ్చటలాడికొంచు, ని
ర్మగ్నవు కావె శర్మజలరాశిని నీవును? భక్తవత్సలా!

448

ఆలిన్ స్వార్థము గాఁగ నెంచి, సుతు నాత్మాభిన్నుఁగాఁ జూచి, బం
ధ్వాళిన్ స్వీయసుఖాప్తిసాధనముగా నాలించి, తద్వర్గమం
దోలిన్ నిన్ దిలకించు సాధకుఁ డుపాసోద్యోగమం దడ్డటం
చాలోకించునె? యాత్మదృగ్విలసితాభ్యాసుండు కానన్, శివా!

449

కుసుమమ్మున్ గుసుమమ్ము గాఁగనిన సంకోచమ్మగున్ బుద్ధి; కా
కుసుమ మ్మమ్మయె, ప్రాణమే, యనిన వ్యాకోచమ్మగున్ బుద్ధి; కీ
విసువాసమ్మనె పున్నెమంద్రు; తొలిదే విఖ్యాతపాపమ్ము; నీ
వె సుమా యీతెనుయుగ్మరూపిణివి దేవీ! చిత్రలీలావతీ!

450

అదియే సార్థకదృష్టి, సర్వమును నీయాకారమే యంట; యు
న్నది నీవొక్కటె యొండు లేదనుటె; నీవాత్మాఖ్యతో నన్నిటన్
గుదిగొంటెన్నుటె; సర్వశక్తులును నీకు న్వేఱు కాదంటె; నే
నదియే యంట; మతేమి యంటకును మృగ్యమ్ముల్ నుడుల్; శాంభవీ!

451

జననీసత్తయె సర్వసత్తయనుచున్ సంధాన మానాఁడె, నీ
ఘనచిత్తన్ గనఁగల్గి, యందు నిలుచున్ గష్టమ్ములే; కప్పడే
నిను నానందమయిన్ స్పృశింపఁగలుగు న్నీబిడ్డఁడంతే కదా?
నను సచ్చిత్సుఖరూపిణీ! సయిపుమా నాపల్కు తప్పైనచోన్.

452

గొడవలఁజిక్కి యేడ్చు కొడుకుం గని పర్విడి వచ్చు వేళ, నీ
పడి వడ, జాఱు పైఁట యెఱవాఱిన యద్దులు, తూలు ముంగురుల్
నిడుసెక యూర్పులున్ వెలయు నీజననీత్వ మెఱుంగు నాతఁడీ
గొడవలె మేలు సేసె ననుకొంచును నవ్వును గాని, యేడ్చునే?

453

అక్షోభ్యంబగు మానసాసనము నీకర్పించి, ముచ్చట్లకై
యక్షమ్ముల్ముకుళించునంత, కెవి నాకందిత్తువో నీవె; సూ
క్ష్మాక్షద్వారములం, దవే యివి; యటన్ శాన్తక్షపాగర్భమే
సాక్షీభూతము; నీవదే కదవె; ఓసర్వాకృతీ! శాంభవీ!

454

సంచితదుష్టవైషయికసంస్కృతిసాంద్రవనమ్మునన్ భయ
మ్మించుక లేకయే తిరుగు నీ నరసింహమె, సాధనమ్ముఁగా
వించెడి వేళ, నడ్డయిన విఘ్నగజమ్ములఁగూల్చి, బిట్టు గ
ర్జించుట నీకృపాబలవిశేషము నొందుటఁగాదె? చండికా!

455

అమ్మవు నీవె నా ప్రకృతివంచుఁదమింగని, భక్తి నంఘ్రియు
గ్మమ్మునఁబూవుదోయిలి సమర్పణ చేసెడి సాధకుండె, ని
క్కమ్ముగ నీకు వాహనము కాఁదగు సింహము యాచు, ని[illegible]
చ్ఛమ్ముగ నిట్టు నట్టుఁ బరిచాలితఁజేయఁగలండు; చండికా!

456

నడుము బిగింపుమమ్మ! యుడునాయకసత్కళ మౌళిఁదాల్చి, ఝే
రడిదము నూని, శూలకరవై వెస రమ్ము; మృగాధినాథుఁ డే
కడఁ జనె? నేను వాహనము కాఁదగనే? యసుగాళి వైశసం
బడలక చూతుఁ, దోడగుదు, నాహవభూమికి రమ్ము, చండికా!

457

అమ్మ! నరుండు నీవు ప్రళయంకరశక్తివిశేషబోధలా
భమ్మగు నాఁడె, మృత్యుభయవర్జితుఁడై విషయాస్మితామమ
త్వమ్ములఁజిక్కకోఁ; డదె కదా రణభూమి విషణ్ణపార్థుపైఁ
జిమ్మితి కృష్ణరూపమునఁ జిక్కని నెయ్యము నాఁడు; కాళికా!

458

అమ్మవు నీవు, జీవులు త్వదాత్మజులైనపు, డింక నిష్ఠుర
త్వమ్మున కేది తా? వపు డభావరుజామరణాదులందపో
హమ్మున, నెగ్గులంచనిన వన్నియుఁదోఁచును, సత్యమాత నె
య్యమ్మున, నైన లగ్గులని, యన్నిట హాయినె జీవుఁడొందుఁగా.

459

అమ్మ! విశిష్టరూపమున నంతికమందున నిల్చి, వత్స! శా
మ్యమ్ముల నిత్తు నన్న, ధుతమాయుఁడనై, "పరిపూర్ణవీ, వభా
వమ్ములతో వరమ్ముల కభావము యేర్పడె; నిల్వుమా సమ
త్వమ్మున"నంచు వాఁడనిమిషస్థితి నొందక యున్నె? శాంకరీ!

460

ఒకపఱి యాత్మనిష్ఠనగు నుద్ధుర సౌఖ్యము నొందువాఁడు, దా
నికె మఱి వ్యాకులంపడును; నిచ్చలు నీయలవాటు గాటమై
యిఁక విషయోత్థతృష్ణ కెడమీయదు; వాఁడె యనన్యభక్తుఁడ
మ్మకుఁ బ్రియపుత్త్రుఁడాతనికె మళ్ళని శాంతి నొసంగు దీవుమా!

461

నా తల్లీ! పరమాత్మ! నీప్రకృతి యెన్నండేఁ జడమ్మానలే?
చైతన్యాత్మకు భిన్నమై ప్రకృతికిన్ స్థాయిత్వ మెట్లుండు? సం
చిత్తత్త్వమ్ము స్ఫురించువాఁడు జడమంచేనాఁడుఁ బేర్కొనఁడు; స
ర్వాతీతంబగు నీస్వరూపమున కభ్యర్ణమ్మునన్ నిల్వఁడే?

462

తనజీవత్వవధక్రియాఫలము సిద్ధంబైన యాసాధకున్
జన మగ్గించును సింహమం; చతని యజ్ఞమ్మే భవచ్ఛక్తి చా
లనయంత్రమ్మయి, కొన్ని నీవగు పనుల్ సాధించుటన్, సింహవా
హనవై యొప్పితివంచు నెంచెదను; తప్పా? చెప్పుమా, చండికా!

463

రమణీయోచ్చహిమాద్రిశృంగమె సహస్రార; మ్మూర్తిన్ నిల్పి ని
స్నమలుల్ సాత్త్వికభావులై కొలువ బాష్పాసారముట్లున్; సమ
స్తమలక్షాళనదక్షవిష్ణుపదజాస్నానమ్మదే; వారి క
శ్రమలభ్యమ్మగు నిత్య మామరనదీస్నానమ్ము, సర్వేశ్వరీ!

464

నా నిరతాశ్రయాంబను బ్రణామసుహృష్ట నొనర్చినాఁడ, నా
హీనత దుల్లిపోవె, మఱి యొదు నభావము తోఁపదింక, నే
దీనుఁడ నెట్టులాదునని, ధీరత యేర్పడి జీవుఁడొందెడున్
మానసికోన్నతుల్ సకలమాత! ఫలమ్మిదె నీకు మ్రొక్కుటన్.

465

కారణభూతశక్తి యొక గమ్యము వైపొక సారి చేరఁగాఁ
గోరిన, గమ్యమెందువఱకున్ దలపోయకె సాగఁగంటి, వే
సారులు; నీవదే యనెడి సత్యము తోఁచు; నదే పునస్తనూ
ధారణకారణమ్మనెదఁ, దప్పయినన్ క్షమియింపు మంబికా!

466

అణువునకంటె నీవణువ వన్న శ్రుతిన్విని యున్న మానవుం
డణువును జీల్చి చీల్చి యొక యద్భుతకారణయంత్రకల్పనా
చణతకు నుబ్బునే? మనుజచాతురి మూలము నీవ యంచు, న
య్యణుగతశక్తి వీవ యను చందఁడె లజ్జను? హ్రీంపదార్చితా!

467

హృదయస్థుండగు నొక్క దేవుఁడెటు నన్ ప్రేరేచు నట్లేను జ
ల్పుదుఁ గర్మమ్ముల నన్న తెల్వి యడరన్, లోపించి కర్తృత్వ, మా
హృదయస్థుండగు దేవునందె తగులం బెచ్చిల్లి, సర్వంబు నీ
యదె యంచచ్చఁడె యాత్మ సాధకుఁడు? ధన్యత్వంబదే; శాంభవీ!

468

అమ్మయె వస్తు; వన్యము సమస్తమవస్తువె యన్న గట్టి జ్ఞా
నమ్మె సహాయయష్టిగ నొనర్చి, నిమీలితదృష్టితోనె, య
న్నెమ్మెయొక తోడు లేకరిగి, నీమణిమందిరమార్గమందు భ్రం
శమ్ములు లేకె సాధకుఁడు సాగి నినుంగనఁజాలు శాంభవీ!

469

అల కీటాణువు గోలె నీశ్వరుని పర్యంతమ్ము మాయమ్మయై
వెలయు న్గావున సర్వభావములతో, విశ్వాకృతీ! యంచుఁదో
ల్తొలుతన్ మ్రొక్కుట యభ్యసించని సుతుల్ దూరస్థులై త్వద్దయా
కలితాలోకసుధాకణాప్లుతతనుల్ కానేర్తురే? శాంభవీ!

470

అంబాస్నేహసుశీతలాంకమును, భావాతీత! త్రైగుణ్యాశరా
న్యంబౌ నీయురమున్, సుధామయము నీయంఘ్రిన్ సుతుండొక్క తో
షంబే చేరినచో జగద్భ్రమము మాయమ్మై, జగజ్జీవభా
వంబున్నే? మఱి నేనటంచు నొక భావమ్మున్నె? భావాత్మకా!

471

అమ్మా! సాధనమూలవిత్తమగు మాత్రాస్తిక్యబోధమ్మె, పు
ణ్యమ్మున్ బట్టి, యెవండదెంత యధికమ్మార్జించునో, యంత లా
భమ్మొందున్; ప్రతిఘాతసంశయములున్ బాధింపఁ నీసత్యబో
ధమ్మే జీవుని సాధకాగ్రియునిఁగా ధన్యాత్ముఁగాఁ జేయదే?

472

సుతు సుతుఁడంచు నే యెలమిఁ జూపఁగఁ గార్యము చే విశిష్టసం
స్కృతి యటఁ క్షేమరూపమున సిద్ధమగున్; సుతు లేమి కల్గఁ బ్ర
స్తుతమగు వేదనమ్మొకటి తోఁచును; దానికి లేమియుండ దా
స్థితియె యఖండహార్దజలధిన్ నరు ముంచెడి హేతువౌ సుమా!

473

సతిసుతులన్ భరింతును నిజమ్ముగ నాగల తృప్తికే; జగ
ద్ధితకృతులన్ జగమ్ముఁ దనియించుటకే యొనరింతు, నన్న వాఁ
డతితరమోహపంకిలుఁడె; యంతయుఁ జేయుదు నాత్మతృప్తి క
న్న తెలివి కల్గనంతకు సనాతని వౌ నినుఁగాన లేఁడుమా!

474

గురుమూర్తిం గని, యమ్మ నా యెడకు సాగూందాత్రియై, యీమనో
హారరూపమ్మున వచ్చె, నా హృదయరాజ్యమ్ములు సామ్రాజ్ఞియున్
జిరమిత్రమ్మును, సర్వభూతములలోఁ జెన్నారు విజ్ఞానసుం
దరి యంచుం బ్రణమిల్లు సాధకునకున్ దవ్వుండ లేవంబికా!

475

చూపులు రెండు లీనమగు చోటనె సాధకమానసమ్ము ని
ర్లేపత నొంది లీనమగు; లీనవిలోకమనస్కునందుఁదా
నాపకె యాఁగు మారుత; మిదంతయు నాత్మసమర్పణమ్ముతో
నౌ పని కాదె? నీదు కరుణార్ద్రితతోడి దదెల్ల శాంభవీ!

476

అగదము నాను వేళ, ప్రణీతంబగు నంగము శస్త్రవైద్యహ
స్తగతము సేయు వేళఁదొలుతన్ వెగటొందిన, నందసామ్యమా
సుగముగ నీవె యుంట, వెనుసూపక తత్ప్రతికర్మలొందఁగా
నగుచును బాధ్యులౌదురు జనమ్ములు; నిత్యసుఖస్వరూపిణీ!

477

అమ్మనుఁజూచినంతనె ప్రయత్నము లేకె సమాధి వచ్చు నం
చిమ్మడిమాట కొందఱకె నిందమిచే, యమముఖ్యకష్టమా
ర్గమ్ముల నూనుకొందు; రది కాదు; సమాధినిఁబట్టి వచ్చు నం
గమ్ములు; బిడ్డలార! యని గట్టిగ నీవె వచింపు మంబికా!

478

దేవాంగమ్మగు నిజగద్రచనముఁ దెల్పంగ దృష్టాంతమై
శ్రీవిద్యాది నవశ్యధార్యమయి, సుశ్రేయోదమై, జ్ఞానదం
బౌ వాసోరచనమ్ము సేయఁగల పుణ్యాత్ముండు, సర్వేశి! ఈ
శావాస్యోపనిషద్రహస్యవిదుఁడౌ నచ్చంపు దేవాంగుఁడౌ.

479

అవచోమానసగోచరంబయిన యాత్మాభాస మైనప్పుడే
యవబోధాఖ్యశరమ్ము నేయు, గుఱిగా నయ్యాత్మనే చేసి; కే
శవుఁడీ సాధననే మహావ్రతముగా, సంసిద్ధిమూలమ్ముగాఁ
బ్రవచించెన్ దుది చేఁతగా, జనని! యాపార్థాఖ్యజీవాత్మకుఁ.

480

'రూపం దేహి'యటంచు స్థూలమగు రూపమ్మౌని, సత్యప్రతి
ష్ఠాపద్యం జనుదేని, యెంత యగునో సౌలభ్యమో బిడ్డ! రూ
పాపోరాశిని మున్ను, టాపయుని రూపాతీతరూపాబ్ధిపైఁ
జూపుల్వ్రాలుట, నీవె చూడఁగలవంచుర్ దెల్పు మీవే, శివా!

481

ధనరూపమ్మగు నీదువిక్రమము ప్రత్యక్షమ్ముగా బాహ్యజీ
వనపూర్ణత్వవిధాయి యైన, సకలవ్యాపారజాలమ్మునం
దున నాదే యను భావ మాసురము, నెందున్నాది కాదమ్మదే
యనుటే దివ్యము; నీవు మెత్తువు ద్వితీయమ్మైన భావమ్మునే.

482

♦ ఇచ్చుట కీవు మెచ్చఁదగు నేదియు లేమిని జేసి నన్నె నీ
కిచ్చెద; పాపదోషముల నేసరు నాకిది యేల నాక, చో
టిచ్చెదొ నీకృపాద్యుతి రహించు కరాంతరధామమందు; లే
కెచ్చటు చూపెదో, జననియే గతి నాకను బిడ్డ కంబికా!

483

అతని మనస్సె శాన్తిమయ, మన్నిట నెవ్వఁడు నిన్నె కానఁగా
జతనము చేసి కన్గొనుచు సర్వమునందును ద్వన్మయత్వని
శ్చితమతినుండు; నాసుజనశేఖరు వీడఁగఁజాల వీవు, ని
న్నతఁడును వీడలేఁడెఱుఁగనా; తుదకైక్యమె తత్ఫల, మ్మమా!

484

అపరా! పారము లేని దైశ్వరము సత్యంబౌచు, నీదేశకా
లపదార్థాత్మకమైన జాగతము లెల్లన్ స్వీయమౌ చిత్రమౌ
వపువై యొప్పెడి'నాద'పేరి కళనే భావింత్రు యోగీశులం
ద్రు; పరాంబా! యటు వెన్క నేనికనుగొండున్నేఁడుచూపెట్టవే!

485

తల్లీ! అక్షశరీర; వానిని సహంతాశూన్యమా చూపు శో
భిల్లంగొల్వ, నిదంతయున్ సమసిపో, భిన్నత్వముం జచ్చి; వాఁ
డెల్లప్పున్నను నెల్లెడం గనుచుఁ దానే నీవుగా మాఱి, శ
రోల్లోలోర్ములఁ దోఁగి నాదమయుఁడై యొప్పారఁడే? త్ర్యక్షరీ!

486

ఆదివఱకుంట చేసెన సతి వైఖరి, కావున నాదిశక్తి వీ;
వెద నిను నెంచికొంచుఁ బరమేశుఁడు సృష్టి యొనర్చె నన్నచో
మొదలెవరన్న సందియము పుట్టును; భారము శబ్దశక్తిపై
వదలక, మీకభేదమును బ్రానుడి నమ్మినఁ జిక్కు లేదుమా!

487

ఆసకలాంబకే విడుతు నన్నియుఁ, బ్రేముడి నామె పెట్టు నా
గ్రాసమె సార్థమై యెనుచు; కర్మఫలమ్ములఁ గోరనంచు, వి
శ్వాసముతో నుపాసనము సల్పెడి వాఁడె యథార్థమైన స
న్న్యాసి; ఆతండె మళ్లి యొక యమ్మకుఁ బుట్టఁడు ధీరపూజితా!

488

నందజు బ్రోల గోపిక లనందగిరో, తలి చెంత నగ్నులై
నందకులైన కందువు లనందగిరో, యరవాయిఁ గొంకులో
నందక సంచరించి జగదంబయె దిక్కని పీడకుండి ని
ర్నందతఁ గొల్చు వారల నమాయులు గాఁగని కాతు వంబికా!

489

దినకాలమ్మును జాలదంచునె నినున్ దీక్షన్ సమర్చించు భ
క్తునకు న్దవ్వు జగమ్ము, నీవు పొడగున్; దుచ్ఛక్రియాలోలదు
ర్జని కాకాలము దీర్ఘ, మీజగము చేర్వన్; నీవు దః ఖ్యాది నీ
చను వే సాజమటంచు భక్తుఁడెఱుఁగున్, సర్వాంబ! భక్తప్రియా

490

♦ ఆలను జూచి, భూజముల నారసి, యేఱుల నెంచి, పద్మినీ
పాలునిఁ గాంచి, కల్వచెలి వైపయి కన్గొని, మాఱుమేలునన్
దాలును వీడి యెల్లరను దన్పుచు, నాకృప నొందఁగా నదే
చాలని చూపి చెప్పెదవు సర్జనసారము లెన్నొ మా, కుమా!

491

♦ ఎప్పుడు నేను-నాది యను నీరిక బుద్ధిని వీడి, లాతికిన్
దప్పక మేలుచేయుటె వ్రతమ్ముగ మస్గడ పుచ్చు మానవుం,
డప్పుడ యొప్పి నిర్విషయమై మది యుంటదు దేని; నప్పుడే
చెప్పఁగవచ్చు నీదరిని జేరఁగ నర్హుఁడటంచు నీశ్వరీ!

492

♦ భూతవ్రాతదయాపరోపకృతులే ముమ్మాటికి న్నీకృపం
జేతంబెట్టెడి యజ్ఞమంచు సతము న్జింతించు వాఁడుం బలెన్
శ్రౌతస్మార్తవిధాకలాపములఁ గ్లిష్టభ్రష్టుఁడౌ వాఁడెటుల్
నాతల్లీ! దరిఁ జేరు? సంసృతిజసన్తాపాగ్నికే మ్రొగ్గుచున్.

493

♦ ఎరియుచుఁదానె, తీవ్రమగు నెండకు శీర్షము నొగ్గుచుండి, తన్
దరిసిన వారి నీడనిడి తన్పెడి భూరుహమట్లు, నన్ను ని
ద్ధర మననిమ్ము; నిన్గొలుచు దాసుఁడనైన ఫలమ్ము గాఁగ; భూ
ధరతనయా! పరోపకృతిధన్యత, చేరువ దారి నిన్గనన్.

494

♦ ఎవఁడు పరోపకారములనే యొనరించుచు, భక్తి మీఱి ధ్యా
నవశగ నిన్నుఁ జేయ జతనంబును జల్పునొ, వాఁడె వేదశా
స్త్రవిషయతత్త్వవేత్త, సుఖసంపద కర్హుఁడు; కాని నాఁడు, కా
శివలెఁ జిరాయువై బ్రతుకు శ్రీంచనఁ జెల్లదె? తల్లి! నిబ్బగా.

495

♦ మేయము మర్త్యమానస; మమేయవు నీ; విటులుండ నిన్నరన్
జేయు ప్రయత్న మెల్లఁ దటి చేటునకే యయి, జేనతోడ న
భ్రాయతిఁ గొల్చునట్లగు; ప్రయత్నము లుండఁగ నిముక్తి; "నీవు నే
నే"యను తెల్వి జాఱినటు తేలినఁ జాలును, ద్వైతవర్జితా!

496

♦ మమకారమ్మె శరీరహేతువను సమ్మాన్యోక్తి నేనమ్మినన్
"మమ మాతః! పరధామదే! సకలసంపద్ధాత్రి!" యంచుం బ్రమో
దముతోఁ గొల్చెడి మాకు భీకరమె యాఁ దద్వాక్యః మేనింక నీ
మమతన్వీడి యభేదమే మనకు నమ్మా! యంచు మోదించెదన్.

497

♦ తనుపాత్రమ్మును ధ్యానశక్తిశుచితప్తమ్మునటుల్ చేసి, లో
మనసే యన్న జలమ్ముతోఁ గలియు కర్మఖ్యాతబీజమ్ములా
సెనగల్ పక్వము చేయకున్న, మొలవన్ సిద్ధమ్ములా మళ్లి; ఈ
ఘనపాకక్రియ నేర్వనట్టినికి మోక్షమ్మున్నదే? ముక్తిదా!

498

ఘనమో యల్పమొ తాను జేయు పని నిష్కామంబుగాఁ జేసి త్వ
ద్వనజాతాంఘ్రుల కప్పగించు నతఁడే ధన్యాత్ముఁ డన్నింట నీ
యునికిం గాంచెడి వాఁడె సాధువు; తపస్యాద్యోగముం దీవియున్
గనుగోల్మన్నగు నేవి లేనతఁడె నీ గారాము బిడ్డండుమా!

499

♦ అంతయు నీవె యంచును బ్రయత్నము మానుట తామసార్పణ
మ్మింత ఫలమ్ము లేనిది కదే; భవదాజ్ఞలు మీఱకుండ ని
శ్చింతత నిన్నుఁ గొల్వఁదగు; చేయుదు దప్పుడె జాఱకుండ; అ
డ్డింతయుఁ బెట్ట కీదుతల నిడ్డ ప్రదీపము నాఱిపోవదే.

500

నినుఁదప్పించి మఱొక్కవస్తు వెదియు న్లేదన్నచోఁ బ్రార్థన
మ్మును బ్రార్థ్యమ్మును నర్థి యొక్కటగుటే ముమ్మాఱు నిక్కమ్ము; గా
న నినున్ వేడను, చిత్రచిత్రమహిమోన్నద్ధమ్మ నీ సృష్టినె
ల్లను నీయాటదినుసున్నగా నడుపు లీలన్మెత్తు; లీలావతీ!

501

♦ అంతట నిన్నుఁగాంచు నతఁడన్యుల యొకటి కోర్కెలేఁడు; గో
రంత లభించినంతఁగనకాచల మబ్బినయట్లు పొంగు; కొం
డంతలు వచ్చినన్ నగుచు నారయు ధీరత; నిట్టివెల్ల సి
ద్ధాంతితలక్షణమ్ములు గదా పరతత్త్వవిదాళి, కీశ్వరీ!

502

♦ కోరిక దేహకారణము; కోరిక లేని మనస్సె దేహముం
గోరదు; కోర్కె రూపఱుటకున్, వెలి లోపల నాటలాడు ని
న్నారసి 'నేనదే' యను యథార్థముఁ గైకొను నాఁడె, కోర్కెతోఁ
దీఱును మేతగుల్; మఱొక తెన్నది తోఁచదు; మోక్షదాయినీ!

503

♦ నీ పదభక్తి పేరి తరుణీమణితో ననపాయియై, హృషీ
కోపధి లేని జ్ఞానతనయు న్ననువాఁడె సపుత్త్రుఁ; డాసుతుం
డే పితృమోక్షకారి యను నిక్కువ చక్క నెఱుంగు సాధకుం
డే పడిపోఁడు; వానికె యొడిం దలమిత్తువు పిల్చి, ముక్తిదా!

504

♦ దినుసులు, వాని పన్నగడ తీరును, బిడ్డలమైన మాదు కా
మనకగుటే నిజంబగు; సమస్తమునందునఁదిండి నూపిరిన్
మనువున నిన్నె చూడక ప్రమాదముతోఁడిది భోగమైన, నా
తనయులటన్న ప్రేమ విడి, తాళము పట్టుదువే; చండికా!

505

◆ భవదాఖ్యాసుమమాలలోనిది 'శివా' ప్రఖ్యాతపుష్పంబె, యీ
భవదుగ్రాసన మాపునట్టిదని, శశ్వచ్ఛ్రద్ధాధార్యమ్ముఁ జే
యు విశేషజ్ఞుఁ డిహమ్మునందు శివధుర్యుండై శివాకారుఁడై
శివసాయుజ్యమునొంది రాఁడు భువికిన్, శ్రీరాజరాజేశ్వరీ!

506

◆ ఆతఁడలజ్జుఁడంటకు నఘాత్ముఁడు దైవకృపాసుదూరుఁడం
టే తగు నర్థమౌను; జగదీశ్వరి! వాఁడు సలజ్జుఁడంటకున్
బాతకి కాఁడు, నీకృపకుఁ బాత్రుఁడు, నాఁదగుఁగాననే, నిన్నున్
భూతములందు లజ్జవయి పొల్చెద వందురు పండితోత్తముల్.

507

◆ కనుగొన ముట్ట నేవయగు కంబళిపుర్వు, స్వరూపసంస్మృతిం
గొని, యొక గూడు పన్ని యటఁగొన్ని దినాలు నిను న్జపించి దా
గినఁగనుపందు వౌ భ్రమరకీటముగా, మఱి మార్చు నీకృపన్
జనుఁడు గణించి నిన్గొలువ సత్కృతుఁడౌటొక వింతయా? శివా!

508

◆ ధనరూపమ్మునఁ గొందరున్ సుతుల వాత్సల్యమ్ముతోఁ బ్రోతు, వై
నను వారల్సుఖులంచు నెంచ; నెవరి న్వాగ్రూపవై ప్రోతు, వా
ఘనులే నీకు నదూరులై, విమలులై, జ్ఞానప్రదానాఢ్యులై
నిను సేవించుచు సార్వభౌమపదవిన్ గ్రేణింత్రు; రాజేశ్వరీ!

509

◆ నీపరశక్తి లోనలరి నిర్మలుఁడౌ తఱి సాధకుండు తా
లోపము చేయఁడే నతనిలో వెలుఁగొందుదు వొక్కతీరుగా;
దీపము గాజుకుప్పియను దేజరిలం బొగపోవు దారి తా
నాపిన దీపమాఱి తమమందు మునింగి కలంగఁడే, శివా!

510

♦ కనుఁగొన రాని స్వర్గనరకమ్ములఁ గూర్చిన రిక్తచింతతో
మనుగడ పుచ్చ లేక, పరమంబగు శక్తికి లోఁగె నీజగ
త్తని, కన నద్ది నీవె యని, యర్చన చేయుటె స్వర్గ; మా దెసన్
గన కొరకుంటె ఘోరనరకమ్మని యెంచి భజింతు, శాంభవీ!

511

♦ జననీ! నీ గరిమమ్ము నెన్నిన మనఃసంకోచభావమ్ము తీ
ఱును; గర్వోన్నతి బత్తిసడ్డలుగ మాఱున్; జిన్న చూపెందునున్
గన; దీ యైహికతుచ్ఛరూపరసగంధప్రీతి మాలుం దనం
తన; నీవే మిగు లాదటే మిగులు కాదా; తల్లి! నీబిడ్డకున్.

512

♦ తలుపులు బిగ్గ మూసికొని, తల్పమున న్గదిలోఁ బడున్నచో
వెలుఁగును గాలి లేమిఁ దనివిం గొన వీలగు? అట్లె నీదు సే
వల సడిసన్న చేసెడి యభాగ్యశిఖామణి భుక్తిముక్తులన్
బొలయఁగలాఁడె? జ్ఞానసుఖభూతికి దూరుఁడు కాఁడె? శ్రీకరీ!

513

చేరునె వానకోయిలలు చెర్వుల నేఱుల? దప్పిగొన్న నా
నీరముఁ గ్రోలునే? వలచు నీరదనీరకణమ్ము; లట్టులే
సారభవత్కృపాగుణరసమ్ము నెఱింగిన మాతృదేవుఁడౌ
ధీరుఁడు నిన్నె చేరఁగను దేశముఁ గాలముఁ జూచి; అంబికా!

514

♦ 'ఉమ' యన శాక్తమా ప్రణవ; మోంకృతిమాత్రలు మూడు దానిలో
నమరఁగఁ దారకప్రణవ మంచును బెద్దలమాట; యీరహ
స్యము కమలాదిశక్తినిచయాత్మను నిన్ భజియించు భక్తస
ఙ్ఘమునకె తెల్ల; మన్యుల మనమ్ములకెక్కునె? ఓంపదాకృతీ!

515

♦ ధనిభవనంబు డంబుఁగని తన్వి గొనంగనె జోగి తుత్తు మా
యునె? తన క్రిందిపిల్పునకు, 'ఓ'యని యాధని పాపమిద్ది యా
ర్తనినదమంచు వచ్చినఁగదా; అటె సాధకుఁడు స్మరార్తితో
నినుఁగరఁగించు నాఁడె జననీ! దయఁజూతువు, పాతువంగదల్.

516

♦ ఆయువుఁబన్ను పైఁబడు భయమ్మునఁబెట్టుబడిన్ గొఱంత తాఁ
జేయఁగ లాభమందుఁగొఱ చెందఁడె కోమటి? యట్లె త్వత్కృపా
దాయినయత్నమందుఁగొఱఁతంబడు సాధకు సిద్ధి గొఱతతోఁ
కే యయిపోయి, పోదతనికి న్భవబంధము, బంధమోచనీ!

517

♦ ధనము గడించు శక్తి ధనదా! భవదర్పణ మాచరించినన్
ధనగకళంక మంటదు; ధనవ్యయవేళను సందియమ్మును
న్మనమునఁజంచలత్వముఁగనంబడనే నది, జీవి లోపబం
ధనములకొచ్చు, నెన్నఁడుఁదుదంగన వాతని బంధజాలముల్.

518

అరిగి శివాలయమ్మునకు నందుఁగనంబడు బోడి రాతిఁ, బెన్
దిఱుగటి డిమ్మఁబోలి యది నిల్చెడి పీఠము, బోడి రాత ము
త్తిఱుగుల నున్న సీద్రమును, దెల్వడిఁగాంచిన, శక్తిశక్తిమ
త్పరమరహస్యబోధమయి, ధన్యత నొందు జనుండు; శాంకరీ!

519

ఈ మా దర్శన మాధిభౌతికముగానే సాగు నన్నాళ్ళు, దే
వీ! మాకెన్నఁడు బుద్ధియోగమను నావిత్తమ్ము చేకూఱు? స
మ్మా! మా దర్శన మెన్నఁడేసరిలునో యాధ్యాత్మికమ్మౌచు, మా
కామూర్తమ్మున మాత్మలాభపరధన్యత్వమ్ము; చిద్రూపిణీ!

520

అమ్మా! నీయుబు పాత్మఁదగ్రైడి తీణాంబదెల్లఁబాపంబుఁబు
ణ్యమ్ముల్గా గ్లానియు సౌఖ్యదుఃఖములు మున్నౌనా వాని, నీచింత-ధ
ర్మమ్ముల్మాని నివేదనమ్ము చలుపన్, దద్భక్తునం దేదొ గు
ప్తమ్మౌ శక్తివికాస మొంది యతనిన్ బారమ్ముఁ జేర్చుంగదే.

521

నినుఁగొనియాడు నాస్యమును, నీకె యొరంగు శిరమ్ము, నీదు ప
ద్వనజసమర్పితంబయిన ప్రాణము, నీకిడు మంత్రపుష్పమౌ
మనసును, నిర్మలాత్మయును, మర్త్యులకెల్లర కబ్బునే? తపో
ఘనధనశాలియౌ సుకృతగంధికె యబ్బునుగాని, శాంభవీ!

522

'నేనే యిచ్చెద బుద్ధియోగ' మనుచున్ శ్రీకృష్ణరూపమ్ముతో
నానాఁడన్నది చెల్లినంత విడు బ్రహ్మగ్రంథి; జీవుండు తా
నానాఁడంతయుపాధుల న్మనిఁగి, నే నాయైదు కోశమ్ములున్
గానే, వానికిఁబై నిఁబోల్తునని యానందింపఁడే? శాంభవీ!

523

జననీ! యెల్లెడ జాగతంబగు సమస్తంబందు సత్యప్రతి
ష్ఠను జేయంగలవాడెపో గురువుగా సర్వమ్ము భావించి, "న
న్నను శాసింపుము శ్రీగురూ! ననుఁబ్రపన్నున్ దల్లి" యంచేడ్చి యీ
మనుజత్వమ్మను గొందినుండి విడిపోమార్గమ్ముఁ జూచున్ శివా!

524

తొలి మెట్టైనది సత్ప్రతిష్ఠ; యటఁ గాల్ తోరమ్ముగా నిల్పినన్
మలిమెట్టై తగు చిత్ప్రతిష్ఠను బదన్యాసం బనాయస్తమై,
నలువౌ మూడవ మెట్టు నావెలయు నానందప్రతిష్ఠన్ సుని
శ్చలుఁడౌ జీవుఁడు; నిత్యముక్తదశ యీ సౌభాగ్యమే; శాంభవీ!

525

కోరక నీవు కన్పడవు; కోరిన యంత సుఖస్వరూపవై
చేరవు; సాధకుండవు విశేషముగాఁదన సర్వముఁ గురు
శ్రీరమణీయపాదముల చెంతనుఁబెట్టి, గురుండె సేవగా
మారును; నేనె కర్త నను మాట తొలంగుఁగ్రమమ్ముగా, నుమా

526

నినుఁగను నిచ్చతో-గురుఁడు నీవను బుద్ధి, గురుండు నేనయై
చనుటయు, వాని యంఘ్రులకె సర్వము నచ్చుట, కర్త నేను గా
ననెడి నిరూఢి, శ్రీగురుఁడు నాత్మయు నొక్కటెయన్న నిశ్చయం
బనునవె మెట్లు, నీ కరుణహర్మ్యము నెక్కెడి వేళ; శ్రీగురూ!

527

గురుఁ, డాధ్యాత్మికశక్తి, మంత్రమును నిక్కాటమ్ముదెంతో పర
స్పరసంబంధియు, నేకమంట యతిరస్కార్యంబటంచుఁ, మహే
శ్వరభావమ్మతె యాశ్రయంబనెడి విశ్వాసమ్ముతో సాధకుం
డురు వేగమ్మున సాధనాగ్రియుఁడుగా నొప్పారఁడే? శాంభవీ!

528

అమ్మా! సర్వమునందు నిన్నుఁగను నభ్యాసమ్ము లేనట్టి ప్రా
జ్ఞమ్మన్యుల్ నినుఁ బార్థివాభ్యుదయవేషంగాని మన్నించి, క
ష్టమ్ముల్ కుడ్చుచు నీయమర్షమయవర్షమ్మే కనుంగొంద్రు, సౌ
మ్యామ్మా నీదు ప్రసన్నమూర్తిఁగనఁగా నర్హత్వముంగాంతురే?

529

ఆత్రైగుణ్యమె భోగలాలసముగా నాభావమే యాసురం;
బాత్రైగుణ్యమె మోక్షలాలసముగా నా దేవభావమ్ము; ఈ
నైతాంతాసురదేవయుద్ధమున కంతమ్మైన నాఁడే గుణా
తీతుండై యపవర్గబంధముల భ్రాంతిం జీవుఁడొందం, డుమా!

530

కన నధికమ్ము చేష్టయుఁ, బ్రకాశమలంతియు నైన, దుఃఖసం
జ్ఞ నలరు; చేష్ట యల్ప, మదనమ్ము ప్రకాశము నైనచో సుఖ
మ్మనఁబడుఁ; అసుఖమ్ము నెఱి యద్దు తమమ్మధికమ్మె యైనచోఁ
దనరును మోహసంజ్ఞ; నిది తప్పయినన్ సరిదిద్దు, శాంభవీ!

531

ధనధాన్యాదికలక్ష్మివి, వదె యసద్భావ; మ్మదే రాత్రిః చి
ద్ఘనతేజోమయలక్ష్మివి; వదియె సద్భావ; మ్మదే చెప్ప నొ
ప్పునహస్సంచు; నసత్తునే కనెడి జీవుండే దివాంధమ్ము, వా
సిన ప్రేమింపఁగ ఘూకవాహనవుఁగా నిన్నెంత్రు, మోహాత్మికా!

532

నన్ను న్నెఱుఁగంగఁ జేసెడి ప్రయత్నాల్ పెక్కులాచున్న, నీ
కెన్నో నాళ్ళెడమాట తప్ప; దపుడీవే వచ్చి, లో నిల్చి, "యీ
నిన్న న్నన్నుగ నెన్నకున్న నిదునే నీద్వైతభావమ్ము? నా
కున్నా!" యంచును గన్ను విప్పునపుడే గోడుల్తొలంగున్, శివా!

533

నీ యస్తిత్వము నమ్మి, మా పనులలో నీసన్నిధిన్ నమ్మినన్
మా యారంభములందు దిగ్గయద మీమార్గం; బదే యబ్బదేన్
మాయాగ్రంథిసి విప్పుకోఁదగిన సన్మార్గంబు లే; దందు దీ
రాయాసమ్మొకటే సశేషమగు మాకంతే కదా; శాంభవీ!

534

తన బ్రహ్మమ్మును నీకొసంగఁగల విద్వద్వర్యుఁడౌ వాని కే
తెనుముందు ల్గనకీవు నీవరునె యర్పింతంచు, గాయత్రి వం
చు నిషేవించి సుసిద్ధినొందిన మహర్షుల్ ప్రేమతో మాకుఁజూ
పిన దారిం జనఁగల్గు విప్రవరు లస్వోష్యల్గదా; నేఁడుమా!

535

ఉన్నదయే యసత్తనుచు నొక్క? దఖండమునన్ బహుత్వలీ
లోన్నతి రేఁగునప్పు డదె యొప్పు సత్తని; సద్విరోధిగా
నెన్నక యానఘర్థమున కీషదటన్నను జిక్కు లేదు; సన్
నిన్ను నెఱుంగ నౌననుచు నీవె వచింపుము బిడ్డ, కంబికా!

536

భావమె నామరూపములు; భావమె నీరవమైన శబ్ద; మా
భావము లూఱుటన్ మనసు వాగుచు నుండును దిక్కుపోలికన్
రేవగ; లాత్మబోధము ఘనీకృతమైనపుడే, సశబ్దభా
వావళి యాఱిపోయి స్థిరమౌ నొక సత్తను నిల్చు; శాంభవీ!

537

భావముతోడిదే సుమీ యుపాసనమౌటను, దొల్త నీ జగ
ద్భావములెల్ల నేనె, యను భావముతో రసికుండవైనచో
భావుకతన్ గడించుకొని, భావము మీఱిన నాస్వరూపమం
దీవు చొఱంగఁజాలుదని, యీవె తనూజున కమ్మ, శాంభవీ!

538

ఏకవు నద్వితీయవును నీశ్వరివౌ నిను నొంద, నేను నే
కాకినె కావలెన్; గహనకాననమందు వసింప నౌదు నే?
నీకును నాకభేదమని నిన్గని, నన్మఱవంగ నౌదు నే
కాకినె; యప్పు డేకతనుఁగన్గొను సాక్షి యెవండొ? శాంభవీ!

539

అమ్మా! నిర్మలబుద్ధితత్త్వమది ప్రజ్ఞాఖ్యంబగున్; దత్ప్రకా
శమ్మా నాఁడె భవత్స్వరూప మెఱుఁగన్ శక్తుండు జీవుం; డభా
వమ్ముల్ భీతులు తోఁప వప్పు; డది లుప్తంబైన యానాఁడె, సూ
త్నమ్మా లేములు భావనమ్ము లతనిని దావమ్ములై కాల్పవే?

540

పరమానందమయాత్మసత్తయెడ విశ్వాసంబు హేమాద్రిసు
స్థిరతం బొందినచో, హృషీకసుఖముల్ చేదై, బహుత్వంబునన్
విరసంబై, తొలి శత్రువైన మనసే నీయంకముం జేర్పఁగా
వెరవుం జూపెడి మిత్రుఁడై నిలువదే? విద్యా! మనోరూపిణీ!

541

జననీ! శ్రద్ధయు భక్తియుం దొలఁగు శుష్కస్వాంతవర్గంబు, నీ
యనుకంపాసుధదీర్ఘకావిరతకల్యార్ద్రింబు గాకున్న, ని
ర్ధనమై పోయి, హతాశమై చెడి, పునర్ధన్యంబు కానోపునే?
నిను గుర్తింపని వారి దుర్గతు లివే నిక్కంబుః రాజేశ్వరీ!

542

అమ్మా! చిన్మయి! నన్ను నేనెఱుఁగనం చౌరాం! యాత్మస్వరూ
పమ్మం గన్గొన స్వేచ్ఛ నుల్కడు నా భావమ్మె, యా చంచల
త్వమ్మే, యెన్న రజోగుణమ్మనుచు నిర్ధారించి; రా బుద్ధియో
గ మ్మార్యర్షుల కెవ్వరిచ్చిరని టంకారమ్ము గున్; శాంభవీ!

543

ప్రాణమ్మే హరి యంచుఁ బల్కె శ్రుతి; యా వాక్యమ్ము నే నమ్మి, స్వ
ప్రాణమ్మున్ హరి పేరి ప్రాణమునఁ జేర్పన్ లేని జీవుండు, ని
స్త్రాణుండే యయి, శ్రీహరీ! యనుచు మిన్ వ్రయ్యంగ ఘోషించినన్
బ్రాణమ్మందుఁ బ్రతిష్ఠ కల్గ; దమరత్వమ్మబ్బునే? శ్రీమతీ!

544

నిను గుర్తించితి భావరాశిమయి! నానేనా! వడిన్ రావె, నా
జననీ! వేగమ రావె రూపమయి! ఓశబ్దాత్మికా! వచ్చితే?
యని సర్వస్వము నాత్మఁగాఁగనెడి ధన్యాత్మున్ సమీపించి, నా
శనముల్ దామయి కోరికొందు రసుకుల్ సర్వేశి! సర్వాత్మికా!

545

గమనరి భావరాశి యుబుకం గని, రూపమయీ! యిటే కడున్
వడి నది దెమ్మ శబ్దమయి! స్పర్శమయీ! వెస రమ్మ; మాటుమో
మిడఁ కనుచిట్లు భావతతి నెల్లను నిన్నుఁగఁ జూఁచువాఁడు, లోఁ
బడక జయింపఁడే యసురభావములన్ శ్రమ లేక? శాంభవీ!

546

చెడు కలఁగాంచు వేళ, ననుఁజింతన చేసెడి వేదమంత్రమం
దడుగున నున్న నీదు పరమార్థ మెఱింగిన వాఁడు, దానినే
విడక యహర్నిశల్ నెమరు వేయుచు, గోతనుఁడైన నందికే
శుఁడువలెఁ దల్లి! నిన్ను గిరిశున్ వహియించుచు, గట్టు చేరఁడే?

547

అమ్మా! నీదగు స్థూలదేహమై జగత్తంచెన్ని, యద్దానినే
యమ్మంగాఁగన లేని వాఁడెటులు లోకాతీతమౌ సూక్ష్మరూ
పమ్మున్ గేవలశుద్ధచిన్మయసురూపమ్మంగనంజాలు? వ్య
ర్థమ్మై యాతని సాధనల్, తుదకు జింతంగూరఁడే? శాంభవీ!

548

మైతో నిల్చి యవిద్య మాపఁగల సామర్థ్యంబుతో సానుకం
పాలుత్వమున నొప్పు సూక్ష్మమొకటే వంద్యంబనన్ జెల్లునా?
సాలగ్రామము నుంచు పీఁటయునుఁబూజ్యంబై నటుల్ శ్రీగురు
స్థూలమ్ముం బరిపూజ్యమంచెఱుఁగు శిష్యుండే ఘనుండంబికా!

549

మమతాపంకిలవేషమా! శుభము; కామాకల్పమా! రమ్మ; స్వ
ర్ణమయాకారమ! స్వాగతమ్మనుచు, సర్వమ్మమ్మయే యంచు, ని
న్నమలాత్మన్ గుఱికించి మ్రొక్కునపు డమ్మా! మళ్లి క్షుద్రత్వరూ
పముతో రా మొగమోడకుందె? యిదె విశ్వాసమ్ము, రాజేశ్వరీ!

550

♦ నేనను వస్తువున్నదను నిక్కపుఁదెల్వి రవంత విస్మృత
మ్మైననె, మృత్యువన్నను భయంపడు మర్త్యుఁడు; నేను మర్త్యుఁడన్
గానను తెల్వియే నిలువఁగా, నది నీవె యటన్న తెల్వి లో
లోన నెసంగునప్పుడె, విలుప్తభయుండగు, నాత్మరూపిణీ!

551

♦ పతి తన తృప్తికే సతిని, పత్నియు నట్లె పతిన్, కుమారుఁడున్
బితయుఁ బరస్పరంబెలమిఁ బెంచుట యాత్మను దన్పుటే, యటం
చతికిన తెల్వి లోనమరు నాతఁడె, సత్యమునందు సుప్రతి
ష్ఠితుఁడయి చిత్సుఖాత్మకవిశిష్టపదంబును జేరు; శాంభవీ!

552

సారజ్ఞానులు సర్వశక్తిమయి మా సర్వాంబయే, యిట్లు సం
సారాకారముతోడ నిత్యమును ముస్తాబౌచు మోహాఖ్యదు
ర్వారావర్తములోన జీవుఁడను పేరన్ దూఁకునం చచ్చమా
దారిందప్పరు, గాన వారలకు బంధంబుండునే? శాంభవీ!

553

ఏకాలమ్మున నుండియో తనయ! మేనే చుట్టమై పోయె; నీ
నీకు న్నాకగు నిత్యబాంధవము నే నిక్కమ్ముగా నెన్నితే
నేకాకిత్వము మానుమున్ జతనమిం కేలే లేక నీకబ్బు, భా
షాకార్యంబటె, శాన్తిఁ గల్గు ననుచున్ సాయింపు మీవే; శివా!

554

ఆనాఁడీవు కిరీటికూఁదిన రహస్యంబిద్దియే, శ్రీగురు
స్థానంబందున నిల్చి; వైషయికతృష్ణల్ వీడి నీరాగుఁడై
యే నేనై పరశాంతియుక్తుఁడయి యుండుటే యాత్మసంధానమౌ
నీ నీవాదము నాటి తేలుటది మా కేనాఁడగున్? శాంభవీ!

555

♦ అపగతతంద్రుఁడై శ్రితుఁడనావిలభక్తిని గొల్చి నీదు గా
ఢపరిచయమ్ము నొందఁ, నొక డంబగు శక్తియె దారి చూపుటన్
కృపమెయిఁ వాని కార్యములు నీవె యొనర్చుటయుఁ గ్రహించి, పు
ణ్యపరిణతిన్ సమస్తము మదంబదె యంచుఁ దరించు; నీశ్వరీ!

556

♦ తడి గల చల్లగాలి నరు దప్పిని దీర్పదు గాని, నీరము
న్నడకె నిగాను లాగునటు, లీడ్యగురూత్తమబోధతోడ నీ
కడకను చూడ్కి చేర, నొకకష్టమె నిన్ను భజించి కాంచి, నీ
యడుగులయందు మున్గి భవయాతన లేక సుఖించుటంబికా!

557

♦ 'ఉన్నది యొక్క నేనె' యనుచుండును కృష్ణుఁడు గీతలం; దటే
యున్నది యొక్క నేనె యనుచుందువు నీవు; ననంతశబ్దసం
పన్నత నెక్కమే యనెడి మాట నెఱింగెడివారు, పూరుషుం
డన్నను నారి యన్న నెడ యంచుఁ దలంపక కొల్తు, రంబికా!

558

♦ పర మొదలైన నాలుగగు వాక్కులు నిక్కము నీవ యాచు వి
స్ఫురణమునొంద, స్తోతయును స్తుత్యమునుఁ స్తుతి యన్న భేదమే
పరఁగక, నీవొకర్తవె యుపాధియు జ్యోతియు నాదమైతి వం
చరసి నిరంతరమ్ము సుగమందెద సాంజలినై పరాంబికా!

559

♦ నమ్మిక మేడ యెక్కుటకు, నద్వాడి మెట్టులు చూచి నీప్రసా
దమ్మునఁ దెల్వికోల కయిదండగఁ దాల్చిన నాఁడె మాకు సా
ధ్యమ్మగుఁ; నీపదాబ్జములె ధ్యానము చేయుచు, వానియందు నే
మమ్ముఁ బెట్టికొన్నపుడె, మాచెయి యూఁతగ నిల్తు, వంబికా!

560

ఏమైమేము గడించుకోఁదగినదా యీజన్మరాహిత్య? మీ
పేమున్నొక్కపు డిచ్చగించితికదా యీసర్జనోల్లీల; య
ట్లేమైనన్నఁడు దీని శారతిని నీవిచ్చింతొ, యండాఁక, మా
బాముల్ సావులుఁ దప్పునంచెటులు విశ్వాసంబగున్? శాంభవీ!

561

♦ దీపము లేని వేశ్మమునఁదిర్గుట దుస్తర, మట్లె త్వత్కృపా
దీపము లేక యున్న జగతీతతి యెల్లను జీఁకటిల్లు కా
దే? పరశక్తి పేరి బలుదీపశిఖన్ నినుఁగొన్నవాఁడె, తా
నేపనినైనఁ జేయఁగలఁ; డియ్యదె చాటును వేదవాక్కులున్.

562

♦ 'అవ-అవ' నాక, యర్చనరహస్య మెఱుంగక, నీపదాబ్జమం
దవనతి లేక, చేయు వివిధాచరణమ్ములు, సాహసించి నే
ల విడిచి చేయు సాములును, లాభము లేని వణిక్ప్రవృత్తులై
యవటములోన దించు చెడు నావటముల్గదె; చక్రవర్తినీ!

563

ప్రేమమె నీస్వరూపమఁట; ప్రేమమె నానిరపాయభక్తి; యీ
ప్రేమలు క్షీరశర్కరల రీతి నొకండయి, నవ్యమాధురీ
స్తోమము పుట్టుటన్నదియె చూ పరమైక్యత; దాని నొందుటే
కోమలభాష, 'ముక్తి' యను కోవిదవాక్యమె రూఢమంబికా!

564

♦ తలఁపటి మైక్యతన్ దనివి తీర్కొను వేళ కృతంబు; సర్వవ
స్తుల నిను కాంచి యన్య మెది తోఁపని వేళయె త్రేత; నీదు పూ
జల నొనరించి నీకె యిడి సర్వముఁ గుల్కెడి వేళ ద్వాపరం;
బల కలియన్న నీస్మరణ మాగక చేయుట కాదె, కాళికా!

565

♦ తొలి దుష్కర్మఫలమ్ముకై కలఁచు నాదుఃఖమ్ములన్ నీదు దా
పలి చై నా తొలిపున్నెపున్ ఫలముగా భాసిల్లు కల్పద్రుమకో
మలశాఖంబలె నెంచికొంచు జగదంబా! ధీరతంబొల్చి బె
గ్గలముం జెందను; పాదభక్తజనరక్షాదక్షా! రాజేశ్వరీ!

566

♦ ఇంటను జిన్న దివ్వియు నొకింతగ సందడి యున్న, దొంగ లే
వెంటను దూర లేరొ, యటు విశ్వజనిత్రిమహత్త్వబోధ నా
లోఁకంటయు శుద్ధచింతలును గూడిన చిత్తగృహంబుఁగల్మషం
బంటదటంచుఁ జిన్నటనె యార్యులు నీమనువిచ్చు టంబికా!

567

♦ తన యాత్మార్పణశక్తిఁ బట్టియును స్వార్థత్యాగముం బట్టి, భ
ర్తనిలో నీశ్వరశక్తి పాలు, నతఁడొందు న్నవ్యమోదంబొగిన్;
గనిలో నేర్చిన జాయి శాణతలసంఘర్షమ్మునన్ బల్కు ని
గ్గినయంగాంచిన శిల్పిఁబోలి, యదె తాయీ! నీకృపావీక్షయా.

568

♦ అమ్మా! శోధనకాఁగి, దార్ఢ్యయుతమై, యత్యంతసంతోషపూ
ర్వమ్మానట్టి విధేయతాగరిమ స్వార్థచ్ఛాయ లేకుండి ని
త్యమ్ముం జూపెడి వాఁడె యాత్మనిడఁగా సర్వాండగున్, నీదు పా
దమ్ముం జేరును; కాని నాఁడతఁడు వ్యర్థప్రక్రియుం డే కదా.

569

♦ అహమిక లేని శ్రద్ధగల యాత్మసమర్పణమున్న, నీ యను
గ్రహమును రక్షయుంగలుగు; కాని యెడన్ భ్రమతోడి యాసయే
బహుగతి నొంచు; మెట్లు బిగి వాసిన నిచ్చెన నమ్మి యెక్కినన్
మహిఁబడి యంగభంగమయి, మన్నడ దుఃఖద మౌను శాంభవీ!

570

♦ శరణము నేను, త్యాగమును జల్పుమటంచును దండ్రి తెల్ప, నే
శరణము, భోగమూలముగఁజల్పుము త్యాగమటందు వీవు; మీ
స్మరణము రెండు బోధల సమానము, ముఖ్యము గాన, బోధలం
దిరవగు త్యాగభోగముల కేకతయే ఘటియిల్లు నంబికా!

571

♦ ఇరువది నాల్గు తత్త్వములు నీవని, వానికి సాక్షినైన నే
నరయఁగ జీవనామకుఁడనై యలరారు శివుండ నన్న సు
స్థిరమతి, తల్లిఁగొల్వశయె చేకురదంచును, వేదసారమై
పరఁగెడి శ్రీమహామనువె పట్టుగ వద్దునఁదెల్పి రమ్మికా!

572

♦అమ్మది మాది యంచుఁదనయుల్ కొనిపోయెద రింతొ యంతొ రొ
క్కః మ్మది యంతతో సెలవు కాని, కుమారుని వంతు వచ్చుని
త్యమ్మగు నమ్మ సేవనగు తన్విసుకమ్ములె చెల్ల; వందుచే
నమ్మ కుమారరత్య్య యగునంచుని కట్టడ చేసి రమ్మరో!

573

♦ పువ్వులనవ్వుతో జగముః మో మరవిచ్చెడి వేఁగుబోటిపై
నవ్వుల కీవు రువ్విన ఘనంబగు మూఁదుపసిండి బంతి య
ట్లువ్విన మింటికెక్కు నొక యుత్తమవస్తువునందు నిల్పినీ
నవ్వుమొగంబు నెన్న, గగనమ్మె? యనామయసిద్ధి, శాంభవీ!

574

♦ నీరూపంబు మనస్సు, నీమనువును న్నీరూపు నిక్కంబు, తా
నీరూపే యని కొల్చు జన్మికిలలో నీరూపలా శక్తు లా
ధారంబై సుగమిచ్చు చంతమున నిత్యమ్మైన తావిచ్చు నం
చేరాశమ్ము మహార్షులన్న నుడులే, యీశాని మాఁప్రామదుల్.

575

♦ నిను సేవించి వశంవదుండగుచుఁ దన్నే నీకు నర్పింప మా
ని, నినుఁ లోఁగొనఁ జూచు స్వార్థపరుఁడౌ నీచుండు, సర్వేశ్వరీ!
తనుఁ గష్టంపడి పెంచి సర్వమిడి వాత్సల్యంబుఁ జిల్కించు తం
డ్రిని స్వాధీనుఁ గఁ జుల్కఁ గాఁగనెడి యెద్దంబోలి వ్యర్థుండగున్.

576

కులము నశింపఁ జేయుమని కోరఁ డెవండును, నేను గోరెదన్;
కులములతోడి లంకె విడఁగొట్టుము; నన్నకులమ్ముఁ జేర్పు; మీ
యలజడి మాయెడన్ గుపితవైనపుడే యగునమ్మ! దుఃఖస
మ్మిళితసుఖానుభూతి విరమింపఁగఁ జేయు మమర్షమూర్తితో.

577

ఊడిచి నాయహంమమత, లోఁపిన యంతగఁ జూచికోఁగ, జి
డ్డూడదు మూలముట్ట; మిగులున్న రవంతయు నూడ్చి, విప్పవా
మూడవ గ్రంథి? నాదు బలముం జలమున్ సరిపోక కాదె, యీ
యేడుపు? చేయి చేసికొనవే నిఁక నాగతి యేమి? శాంభవీ!

578

కడమగు నాల్గు జన్మముల కర్మఫలాలు కుదించి యిప్పుడే
కుడిపి, మఱొక్క తల్లి చనుగ్రోలెడి గోడడలింతు, నిన్ను నా
యొడి నిదురొందు నుమ్మలిక మొందకు బిడ్డడ! యన్న నెయ్యపు
న్నుడి మఱువంగ రాదిఁక, జనుర్మృతిపీడ సహింపలేః నుమా!

579

అతిహితు నట్ల యుండి, కుశలాహతికే గుఱిచేసి నన్ను, స్వ
స్థత కెడఁబాపి, నీదరికిఁ జేరెడి నాయుడుగాడనీని యు
స్మిత, మమతాద్వితీయుఁడయి, చేసెడి భంగముఁ జూచియున్ గృపా
చ్యుత వగుదే? నిశుంభయుతశుంభునిఁ గూల్పవె వేగ చండికా!

580

ఇంచుక యాత్మసంయమన మెట్టులో యుబ్బినయంత నే, జగ
ద్వంచకబుద్ధిఁ దుచ్ఛధనదంబగు గారడి విద్దె గాఁగ జె
ల్లించుచు, నాట సాగ నవలేశము పెంచి చరించు బిడ్డలన్
గాంచి, సుఖించెదో, కరము గాసిలెదో, కనఁజాల; నంబికా!

581

తన మేజిక్ పనులెల్ల సిద్ధులనుచున్, దాపించె రాజేశ్వరీ
ఘనకారుణ్యము చేతనంచు, భవదాఖ్యన్ దాలుగాఁ జేయు వం
చవసిద్ధున్ దొలఁగింప కాత్మసుముఖున్ గావింపనే తల్లి! యె
ట్లును నీపేరె కదా ముఖమ్మునఁబొకాలున్ మంచికో చెడ్డకో.

582

నీవపవర్గదాత్రివను నిక్క మెఱింగిన బిడ్డ, లమ్మయే
కావలెనంద్రు; తుచ్ఛధనకాంక్షులు తోఁచెను లమ్మసొమ్ములే
కావలెనంద్రు; బిడ్డ నయగారము నీవనియైన, వారి మో
హావిలతన్ దొలంచుటయు నమ్మ పనే కద; చూడు మంబికా!

583

ఇతరము లేల? మాఱు నుడి యిమ్మొక దానికిఁదల్లి! నీదు సం
తతులనె నిన్నెఱుంగని విధమ్మునఁ జేసితి; నిన్నెఱుంగు మా
జతనమె తండ్రినిం దెలుపు సాధనమాటయె కాక, మీ యభి
న్నత నెఱింగింపదో? తెలిపి మాయురియాటల మాన్పుమంబికా!

584

అలసత లేకె కొల్చితిఁగులాంగనగా నొక కొన్ని నాళ్ళు; ల
వ్వాల భజియించినాఁడఁగులపాలిని వోటను గొన్నినాళ్ళు; త
త్ఫల మనుభూతమయ్యె, నిఁక వాంఛిత మీకులనాకనమ్మ; నా
వలసినదంతె; నా కళులవైభవ మీయవె వేగఁజండికా!

585

♦ ధనముం గూర్ప, యశమ్ముం గైకొనంగ నిత్యంబేను బడ్డట్టి యా
తనతో నిన్నును గ్లేశపెట్టితిని గాదా, నాఁటి చుట్టాలు కా
మన మున్నా బడవాలు కన్నొంజంగ నిత్తైపోయె నాబుద్ధి, చే
సిన నేరమ్ములు నొప్పుకొంటి, నిఁక నీ చిత్తమ్ము నా భాగ్యమా.

586

♦ కాకుల కొంటెబుద్ధి, పులి క్రౌర్యము, నల్లుల దొంగ యెత్తు, జం
బూకపు జిత్తులు న్వాలయుం బుట్టిన మానిసులెల్ల నీకృపా
లోకము లేక కాదె బువిలో నిటులాట, జగజ్జనిత్రి! స
ల్లోకము వారి బాధలకు లోనయి కుందుట నీకు ముచ్చటా?

587

♦ ధనము భవత్స్వరూపము కదా, మఱి దానికె సేవ చేసి పెం
పొనరుచు వారి నీదు కరుణోన్నతి కర్హులుగా నొనర్పకే
నిను మఱపించు వస్తువుగ, నీచమదాంధ్యముఁ గూర్చు దానిఁగాఁ
బొనరుతు వెందుకింత పనిపూనుట లీలయొ? వారి కర్మమో?

588

♦ ధనము గడించె నీయఁడని తండ్రిని చావునె కోరు బిడ్డ; పె
ట్టని కొడుకంచునుం జెడఁబడన్ శపియించును దండ్రి; ఆస్తివం
తనుచును బుత్రపంచుగుల నన్నలుఁ దమ్ములుఁ గుందుచుండ్రహా!
ధనతనువూని నీవు నరుఁదార్చెడి సౌఖ్యమిదా? హరిప్రియా!

589

♦ జనకుంబోలిన పుత్రునీయ వశటా! జాంపత్యమం దేడనో
యనుకూలత్వముఁ గూర్తు; రూపమున రమ్యత్వమ్ముతో సద్గుణ
మ్మెనయం జూడవు; నీదు సర్జనవిధం బీలాగుదా? వింత! నీ
గొనము ల్తిన్నన గామిరో; కరుణ లేకో, పన్నుది ట్లంబికా!

590

అనఘతపస్వివంశజని నందియు నీమహిమామృతాబ్ధిలో
మునుఁగను, దత్కౄణానురసముం జవి చూడను, వాంఛలేని దు
ర్జనములు, మున్ను దేవపితౄశాపవశమ్మున నీయెడన్మొఁగ
మ్మును చెడఁద్రిప్పినారలన మోసము దోసము లేదు; వాసవీ!

591

జ్ఞానవిశిష్టజన్తువుగఁ జల్పితి మానిసిఁ; గొంతమంది క
జ్ఞానకృతజ్ఞతాఫలదసాధనమే నదికా కజాగళ
స్థానపయోధరద్వితయసన్నిభ మాటది పాపమో? నిన్గ
గానని లోపమో? బుధుల గాటపు శాపమొ? పాపనాశినీ!

592

ఎగదిగఁజూచి యంకెలు గుణించెడి వారల పల్కులేల న
మ్మగ? గ్రహతారకాళిని ఖమార్గమునందునఁ ద్రిప్పు నీవు; మ
న్నఁగలవు పెక్కు లేఁడులు కృపన్నను; లోకసుఖప్రదక్రియల్
నెగడఁగఁ జేయు యంత్రమిది నీది చిరస్థముఁ జేయవా? శివా!

593

కొడుకుల్ సద్గతులిత్తురంచు నవివేకుల్ సువ్రతక్లేశముల్
పడి, యాసంతతి దుష్టమాచు మనఁగాఁ బాతిత్యమే పంటగాఁ
జెడరే యెందరొ? స్వర్గమోక్షదము నీ శ్రీపాదమే యంచు నిన్
విడకుంటే సుగతిప్రదంబు తనయాపేక్షన్ గనన్ శాంభవీ!

594

జననీ! నీకుఁ బ్రసిద్ధమైనది కృతజ్ఞానామ, మాశ్లేషమా
గానమే భక్తిగ మాఱు, నీసుతులలో గోరంత లోపైనచో
జనులెన్నత్తిన భక్తుఁడౌనె? పయి వేసాలెన్నియే న్వేసినన్
జనపూజార్హుఁడు కాఁడు; పామరజనుల్ఛ్రక్కార్తి యుందప్పునే?

595

♦ అన్నిట సామరస్యమును నందము నెన్నుచు, స్వార్థతాగ్రహా
భ్యున్నతినైచ్యముల్, కినుక, మోటుతనమ్మును లేని చోట్ల, సం
పన్నదయారసంబొలుక భాగ్యముల న్గడియింతు; వట్లు కా
కన్నమె మైన, వేచి యడుగంటఁగఁజేయు టెఱుంగనా? రమా!

596

♦ కులసతి నేడిపించినను, గోవుల మేపక తాను దిన్నఁ బా
పలఁ బ్రహరించినన్ మదిరపానము చేసినఁ జేసినట్టి మే
ల్దలఁపక యున్న, వంద్యపదుల న్గనినన్ దలవంచకున్న, వా
రల సిరి లేవఁదీయుదు వరాతులు గాఁగని, కిన్కతో నుమా!

597

♦ ఆస, యసూయ, గబ్బు, దురహంకృతి, స్వార్థపరత్వముఖ్యముల్
మాసిన భక్తహృత్కమలమందిరమందె యథేచ్ఛ నీవనా
యాసముగాఁజరింతువు; విహారవనమ్మున గాబు నిండిపోఁ
గా, సుకుమారు లందు దిగఁగాలిడ నేర్వరుగా; గుణాలయా!

598

పైకము నీదు రూప మది పార్థివభోగదమంచు గొప్పగాఁ
బ్రోక యొనర్పఁబాడి విడి పూను దురాశుఁడు నీదు దివ్యమా
శ్రీకరరూపముంగన పరింపఁడు; చిత్రము! నాఁడె తుచ్ఛమా
పైకము పైకమట్లు పయిపై కెగురుంద్రుటిలోనె; శ్రీరమా!

599

మనసున నొక్క టుంచుకొని మా టొకరీతిని వెల్లడించు దు
ర్మనుజుల చిత్తవృత్తివయి రంజిలు దంతియె గాని, సాదులౌ
తనయుల కెంత రట్టటి కతంబగునో, యది యెన్నకుంట, మా
మనసుఁబరీక్ష చేయు నెపమా? యది స్వార్థమ? వృత్తిరూపిణీ!

600

తనుఁదనియింపనే మదియు దాఁకశ్రమింపదు తల్లిదండ్రులన్
దనుపఁగ నింత యొల్లని కృతఘ్నసుతుల్, గయిపెత్తినట్టు లె
వ్వనిఁదనియింపనే వివిధభావములం బదునెత్తు దట్టినిన్
దనుపఁగలేని జీవునకుఁదార్చు గతు ల్వినిపింపు మంబికా!

601

♦ కొడుకుంగోడలు మన్మలున్హితులు నాకుంగూర్చు చుట్టాలుఁగ
ల్గెడలింపంగల వారు కారు; ఋణమెట్లో చెల్లు పెట్టించుకో
బడగారమ్మను జూపువారె; జగదంబా! వీరి యప్పింతతోఁ
గడముట్టింపనె నీదు పాదవికసత్కంజాతముల్పట్టితిన్.

602

♦ నా సంకల్పము, మాట, పూన్కి, పనియు, న్నానిశ్చయం బీవమై
భాసిల్లన్ బరబాధకమ్ము లగునా? భక్తార్తికృతీ! భక్తివి
శ్వాసముల్ కొఱవడ్డ నెమ్మదులకే వ్యత్యస్తమై తోఁచు, న
మ్మా! సైరించి వివేకదీప మిడుమా, యాచీఁకటిండ్లన్, శివా!

603

♦"దాసుని తప్పులన్నియును దండముతో సరి" కాదె; యిందు నా
వ్రాసిన తప్పులన్ సయిపు, వందనముల్; మఱి వైఖరీగతిన్
భాసిలి లోననుండి వెలువడ్డది నీవె కదా, మదంబ! యీ
దాసుని మాటకుంగినియుదా? కనెదా కృపతో సరస్వతీ!

604

♦ జననిరో! నీవె ముచ్చటల చాదున నన్నవి గాని, గొప్పకే
ననినవి కావు; కావున మహాస్థఁబఠించెడి సాధకవ్రజ
మ్మునకు ముదావహమ్ములగుఁబో; మఱి వీని రహస్యముల్ గ్రహిం
చిన యతఁడీ స శర్మగతిఁజెందక యుండునె? శర్మదాయినీ!

పద్యముల వరుసను కొన్నిమాటల కర్థములు.

1. తాలాంక=బలరాముఁడు, ఇక్క=స్థానము.
8. విందులు = అతిథులు, చుట్టాలు.
ఒజ్జబంతి = వ్రాత నేర్చుటకై ఉపాధ్యాయుఁడు వ్రాసిపెట్టు మొదటిపంక్తి.
9. మన్నట్టి=జీవించినట్టి.
12. గురువులువాఱు=శోభించు, రవడి=అప్పు.
13. కావ్యాహారాంతార్చనము=శుక్రవార సాయంకాలపూజ.
17. కందువమ్ము=రహస్యము.
22. పుట్టునిక్కచ్చి=జన్మవ్యాధి, ముచ్చట=ప్రేమము.
25. అటమటబుద్ధి=మోసగించుబుద్ధి.
26. నిప్పచ్చరము=దారిద్ర్యము, ఒచ్చెము=నింద.
27. తేట=తెలివి, రెక్కోల్క=బయల్పడక.
31. నిలువు=శరీరము, సూరులు=పండితులు.
32. తలఁకు=శక్యము.
34. ఒడయండ్రు = ధనాఢ్యులు.
35. గేహేవీరుఁడు=ఇంట బీరములు పల్కువాఁడు.
ఆలపుఁదఱి=యుద్ధవేళ.
37. తలవాకిట=నోరు.
41. వాతెఱ=పెదవి.
42. ఆనినాడను=త్రాగినాడను.
43. రిమ్మ, పిచ్చి, పిచ్చు, తిక్క, ఉన్మాదము = వెఱ్ఱి.
వెజ్జు = వైద్యుఁడు.

46. రెచ్చి = హెచ్చి, అచ్చునర్తా = విధమున,
నచ్చు = దుఃఖము, ఒచ్చెము = నింద.

47. జానుగులు = చెవులు.

49. బోర = వక్షము.
అక్షుస్రక్కు = పూసలపేరు. 'అ' మొదలు 'క్ష' వఱకు
గల మాతృకార్ణముల మాల.

50. పంచదశీ త్రికూటములు = (1) ఐం, క, ఏ, ఈ, ల, హ్రీం
(2) క్లీం, హ, స, క, హ, ల, హ్రీం
(3) సౌః, స, క, ల, హ్రీం—
చాల్పు = వరుసపేర్పు, జనులు = జన్మములు.

52. మహాసరోజము = సహస్రారము.

53. మెయి = శరీరము.

54. షడధ్వములు = వర్ణము, కళ, పదము, తత్త్వము,
మంత్రము, భువనము.

55. కసెపుంజీరెలు = కాషాయవస్త్రములు.

56. పులుకుటీరము = గడ్డిగుడిసె.

57. సద్దు = ధ్వని.

58. నిక్కము = సత్యము, వాలకము = విధము.

61. సామయి = సమయాచారతత్పరుడు.

64. ఆజ్ఞ = కనుబొమ్మలయు ముక్కువీరాదికొనయు సంధిస్థలము
(ఆజ్ఞాచక్రము)

70. తేఁకువ = నిలుకడ, కన్కలి = చూపు.

71. గాలుల్ రెండు = ప్రాణాపాన వాయువులు.
లాగు = వెలివు, విధము.

72. ఆయాతు=వచ్చుగాక, సందెవార్చు=సంధ్యావందనము.

73. ముద్దాక్షరముల్=సంతోషమునిచ్చు నక్షరములు.

75. ఎన=సాటి, పద్య=మార్గము.

76. ముడులు = బ్రహ్మ విష్ణు రుద్ర గ్రంథులు, చిక్కుబడిన దారములందలి ముడులు.

గాలినిగట్టుట = వాయువును నిరోధించుట.

దివ్యనేత్రము=మనోహరమైనవస్త్రము, అమానుషదృష్టి.

83. మొగమ్మున=ఎదుట.

85. సాహం = (బ్రహ్మస్వరూపిణియైన) ఆమెయే నేను.

ఆజ్ఞనునిల్చి=ఆనమీరక, ఆజ్ఞాచక్రమందు నిల్చి.

88. హార్దికతమస్సు=ఇంద్రియములవల్లనైన అజ్ఞానము.

కుహూవులు=అమావాస్యలు.

91. లాతి = ఇతరుఁడు.

93. గదులు = రోగులు.

95. భవరుజ్నన్మాతృమంత్రము=సంసారరోగమును పోగొట్టు శ్రీ మాతృ మంత్రము.

96. అగదంకారుఁడు = చికిత్సకుఁడు.

101. శ్రేపు = దూడ

103. మనువు = మంత్రము.

104. ముడి = సందేహము

105. జని = జన్మము. విష్ణుపదము=ఆకాశము. సర్వవ్యాపక పరమాత్మపాదము.

మహాకవీందుఁడు = మహాకవిశ్రేష్ఠుఁడు, కాళిదాసుఁడు.

చిద్గగనచంద్రిక = జ్ఞానాకాశమందలి వెన్నెల. చిద్గగన చంద్రిక మహాకవి కాళిదాసుని రచనములందు మిన్న.

106. నిల్వరము=మిగులు,

109. షట్సరోజములనాళము=సుషుమ్నామార్గము.

110. దాత్రము=చేసఁగోసికొను కొడవలి.

115. తదనూద్భవుఁడు = ఆమె తమ్ముఁడు.

116. సాయించువారు=చెప్పెడివారు.

117. మంత్రి=రాజుల కాలోచనము చెప్పెడివాఁడు, మంత్రము జపించువాఁడు.

పురము = పట్టణము, దేహము.

జనములు = ప్రజలు, ఇంద్రియములు.

పెనుదారి = రాచబాట, మోక్షమార్గము.

గాయత్రి = తన్ను గానముసేయువారిని రక్షించునది, గాయమును (ప్రాణమును) రక్షించునది అనగా దీర్ఘాయురారోగ్యములను నిచ్చునది.

119. అమవసచూడ్కి=పూర్తిగా రెప్పలుమూసి చూచుట.

పున్నమచూపు=బాగుగా కనులువిప్పి చూచుట.

పాడ్యమికనుబాటు=అరమోడ్పుగనులతోఁ జూచుట.

121. పద్మవని = సుషుమ్నామార్గము.

కల్పవని = సహస్రారము.

శుక్లరక్తచరణములు = ప్రకాశచరణము, విమర్శచరణము (గురుముఖవేద్యము).

ఎరఁగుట = మ్రొక్కుట.

123. వలి = గాలి.

125. మందరి=వైద్యుఁడు. నలక=వ్యాధి.

126. ఎట్టిజుట్టుపుంజు=కోడిపుంజు.

130. అపర్ణుఁడు=ఆకైనను దిననివాఁడు, అప్పుతీరినవాఁడు.

133. మన్కి=జీవనము, విత్రపము=సిగ్గుమాలినది.

134. తోకములు = బిడ్డలు.

141. అలవడి=వశమయి. తెక్కలి=ప్రమాదము.

142. ఎడ = స్థానము.

144. అక్షరక్షణము = ఇంద్రియ పరిపాలనము.
అక్షర+క్షణము=నాశరహిత పరమాత్మవస్తువు నందలి వేడుక.

164. ఇవము = మంచు.

166. ఉవ్వెత్తుగ = ఒక్కసారిగ.

167. మేతాల్పు = దేహధారణము.

169. గాములు = గ్రహములు.

171. వాగులు=ప్రవాహములు, పడఁకులు=కొండలు, నీటితిట్టు=సముద్రము, లావర్లు=బలవంతులు.

175. గాసి = ఆయాసము.

176. అగ్గంబగు = లోఁబడు.

178. నవనాథాగ్ర్యశరీర = అమ్మ తన తత్త్వమును జగములఁ బ్రవచించుటకై నాథసంజ్ఞతోఁ దొమ్మండ్రను సృష్టించెను. శ్రీచక్రమందు అమ్మసమీపమందే వారికి స్థానము. వారు దేవీస్వరూపులే.
నవయజ్ఞము = కృషికుఁడు ఆశ్వీజ శుద్ధ పూర్ణిమకుఁ గ్రొత్తపంటను గౌరీదేవి కర్పించుట.

183. నీఱు=బూడిద, ముదల=ఆజ్ఞ.

184. చిప్ప = అల్పము, ఖండము.

188. మేసాము = దేహమందలి సగము.

195. విద్యారాజము = పంచదశాక్షరీ విద్య.

198. వృత్తులు = సమాసములు.

199. అనంతము = ఆకాశము.

201. తూరల్=తుంపురులు, కళుకులు=కిరణములు.

203. కాతరుఁడు = భయభీతుఁడు.

204. రసరూపము = ఆనందస్వరూపము.

205. నెలవెలుఁగు = చంద్రకాంతి.

210. ఎడ = దూరము.

211. ముమ్మూర్తులు = బ్రహ్మ విష్ణు రుద్ర గ్రంథులు.
ఇవే ఆగామిసంచిత ప్రారబ్ధకర్మములు.

219. మానిసిపుఱ్ఱ పేరు = నరరుండమాల.

226. కన్మోడుఁగించు = మోసపుచ్చు.

228. అబ్బుర = మెడ.

233. ఒబ్బిడి = నాశము, వైనము = కారణము.

235. కొసరు = అతిశయించు.
చొక్కణము = మంజులము, అందము.

236. తడికాన్కలు = జలములతోడి యర్ఘ్యములు.
లలి = ప్రేమము.

242. నా వ్రాసిన శ్రీసూక్త రహస్యార్థ మను గ్రంథమును జదువునది.

243. దక్షిణకాళి = ఆశ్రితులయెడఁ బ్రేమముఁజూపు కాళి.

247. ఓగిరము = ఆహారము.

258. మాతృకార్ణనిచయాకృతి=ఆదిక్షాంతములైన వర్ణముల సముదాయమనెడి యాకారము.
రాయిడి = ఒత్తిడి, అల్లరి.

265. నెమ్మియాట = నెమలి నృత్యము.

268. దరియు = సమీపించు.

270. కాకవి = కాకి.

271. ఉద్వాసము = చంపుట.

273. కనుకలులు = చూపులు.

ఎల్ల = హద్దు.

275. సౌధమ్ము = అమృతమయము.

జనుశ్చక్రిక = జన్మమనెడి తిరుగలి.

281. లగ్గు = మేలు.

289. కక్కసపెట్టు = బాధపెట్టు.

290. నిరాగసుఁడు = పాపరహితుఁడు.

రాసవిలాసుఁడు = ఆనందవిలాసము గలవాఁడు.

292. ఇలి = మెతుకు, అన్నకణము.

విపద్ఘనములు = ఆపదలనెడి మేఘములు.

296. ఉరువు = రూపము.

300. అగడు = తొట్రుపాటు.

309. తిగమైలను = (స్థూల సూక్ష్మ కారణముల నెడి) మూఁడు శరీరములందు.

311. ఆడరే = నిందింపరే.

315. దగ = దప్పి.

317. తెల్విచిచ్చు = జ్ఞానాగ్ని.

319. అరయు = పరీక్షించు.

వంతు = పంతము.

321. ఆమెత, కట్టడము = అన్నము, వస్త్రము.

పాపతమి = వాత్సల్యము.

322. బాములు = కష్టములు, జన్మములు; లోఁబాము = కుండలిని, సబాము=స్వభావము, మదిఁబామునిరులు= మనసున్నాగ్రమ్మిన చీఁకటులు, ములుచ = మూర్ఖుఁడు, టప్పాలు = డాబులు అను నర్థమిచ్చు వ్యావహారిక గ్రామ్యము.

326. ఉదాసీనత్వము=ఎత్తైనచోటఁ గూర్చుండుట, జోక్యము లేకుండుట.

329. శిలోచ్చయపుత్రి = కొండకూఁతురు.

330. శవతతియాసనము = అమ్మ. పంచప్రేతమంచాధిశాయిని. బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వరులు నాలుగు మంచ పాదములు. సదాశివుఁడు పై ఫలకముగానున్న మంచము అమ్మ యాసనము. అనఁగా సృష్టి స్థితి లయ తిరోధానానుగ్రహము లనెడి శక్తులు వీరివి. అవి సర్వశక్తిమయియైన అమ్మవే కాఁగా వీరు ప్రేతలుగా భావింపఁబడిరి.

శ్మశానము = సుషుమ్నా మార్గము.

దెసల్ వసనము = దిక్కులే వస్త్రము. అనఁగా దిగంత వ్యాప్తమగు విశ్వవిరాట్ జగత్తు అమ్మ స్థూల ముగ నెన్నఁబడినపుడు ఆ దేహము నకు దిక్కులే వస్త్రములు.

ఉత్పథలోల = ఉన్మార్గగామిని. మూలాధారమునుండి సహస్రారమువరకు నైన మార్గమందు సంచ రించునది.

333. నీడము = పక్షిగూఁడు.

334 విడుపుబాట = మోక్షమార్గము.

త్రిపురాంతకుఁడు = పురములరూపున గూఢచరిత్రులైన ముగ్గురు దైత్యుల జంపినవాఁడు, భక్తుల స్థూల సూక్ష్మ కారణము లనెడి మూఁడు శరీరముల నశింపజేయువాఁడు.

దణి = మగఁడు.

త్రైపురమనువు = ఐం, క్లీం, సౌః అనెడి మూఁడువర్ణముల మంత్రము.

340. వామాచారులు = అందమైన యాచారము గలవారు, శ్రుతివిరుద్ధమైన యాచారముగలవారు.

మద్వయము = 'మమ' అనుమాట.

వామాత్రయాకారిణి = మూఁడు శక్తులు రూపముగాఁ గలది.

341. అంబరనీరసంచరములు=ఆకసమందుఁ దిరుగు పక్షులు, నీటదిరుగు చేఁపలు మున్నగునవి.

347. కనలు = కోపము. కన్కలి = చూపు.

349. పూటము = భారము.

356. రసమూర్తి = ఆనందమే విగ్రహముగాఁ గలది.

360. నమస్య = మ్రొక్కు.

367. వరివస్య = ఉపాసనము.

376. బురడాలు = అసత్యములు, మోసములు.

అంబేదలు = తిండికిలేని పేదలు.

శర్మరూప = ఆనందస్వరూప.

380. అగదరత్నము = ఔషధశ్రేష్ఠము.

384. చివ్వపనిముట్లు = యుద్ధసాధనములు.

392. దవ్వుచూపు = దూరదృష్టి.
399. స్తనయిత్న్వంతరగుప్తచంచలలు = మేఘములలో నిమిడి యున్న మెఱపులు.
402. వైషయికక్ష్వేళనిగారకారణ = విషయసంబంధమైన విషమును మ్రింగుటవలని తీవ్రయాతన.
405. రసాయనము = ముసలితనమనెడి వ్యాధినిమాన్చు బలవర్ధకౌషధము.
407. కసగుడ్డలు = కాషాయవస్త్రములు.
409. కుంభసంభవుఁడు = ప్రాణాయామ కుంభక (వాయువును నిరోధించు) క్రియయందుఁ జక్కఁగా నిల్వఁగలవాఁడు.
412. విశ్వాసి = నమ్మకముగలవాఁడు, శ్వాసము నిరోధించినవాఁడు.
416. కట్టనాల్ విరియంజేయు = స్థూల సూక్ష్మ కారణములనెడి త్రిపురములను నశింపజేయు.
425. ఆలము = ఉపేక్ష.
438. జీర్వాఱు = తొలఁగు, అపసరిల్లు.
443. కేరఁడే = పరిహసింపఁడే.
444. ముచ్చట = ప్రేమము.
447. శర్మజలరాశి = ఆనందసముద్రము.
452. నిడుసెకయూర్పులు = వేడినిట్టూర్పులు.
462. అగ్గించు = కొనియాడు.
474. ఆగూ = జ్ఞానము.
477. ఈపద్యమందలి విషయమునుగూర్చి నా దేవీసూక్తపరమార్థమందలి సోఽహం, సమాధి భాగమును జూచువది
478. వాసోరచనమ్ము = వస్త్రనిర్మాణము.

485. అక్షశరీర = ఆదిక్షాంతములైన మాతృకావర్ణముల మాల శరీరముగాఁ గలది.

488. అరవాయి = సంకోచము.

490. సర్జనము = సృష్టి.

493. ఎరియుచు = పరితపించుచు.

494. క్రించు = అల్పుఁడు.

495. తతిచేటు = కాలవ్యర్థత.

499. ఈఁదు = గాలి.

503. హృషీకోపధి = ఇంద్రియముల కపటము.

511. ఆదట = తృప్తి.

518. ముత్తికుగులు = మూఁడుచుట్లు. సీద్రము = పాము.

532. కున్నా = ఖిడ్గా.

534. బ్రహ్మామ్మ = తపస్సు.

542. టంకారము = ఆశ్చర్యము.

560. ఏమైఁ = ఏవిధమున.

562. అవటము = గొయ్యి, నేలకన్నము.

566. వెంట = విధము.

576. కులము = సముదాయము. ఇచట విషయ సమూహా మనెడి ఖండఖండజ్ఞానము.

అకులము = అఖండజ్ఞానము.

580. అవలేపము = గర్వము. డౌలు = మదింపు.

583. ఉఱియాట = ఆందోళనము, చాంచల్యము.

584. కులనాశనము - చూడు (576)

598. పైకము = ధనము, చిలుక పిల్ల.

599. రట్టడి = ఉపద్రవము.

తప్పొప్పుల పట్టిక.

పద్య సంఖ్య	తప్పు	ఒప్పు
8	నడ్వది	నడ్వడి
20	త్రక్షర	త్ర్యక్షర
35	సంకటపెట్టి	సంకటపెట్ట
49	అక్షయపల	అక్షయఫల
58	భ్రమశ్చిత	భ్రమనిశ్చిత
77	సంగాదము	సంగానము
98	అంతయునిలుప	అంతయున్నిలుప
129	కాపుదింత	కాపురింత
132	మహాత్ముడంచు	మహాత్ముడటంచు
168	వేములను	లేములను
182	హేతతౌను	హేతుతౌను
191	కాఁదగదు	కాఁదగుదు
231	ఎన్నికోటులు	ఎన్నొకోటులు
284	హృషిక	హృషీక
287	నిన్నుంగని	నిన్నుంగను
	285 వ పద్యమే పొరపాటున 287 గా పునర్ముద్రితమైనది.	
304	ఎఱుగు	ఎఱుంగు
306	దరితంబు	దురితంబు
320	శ్రయమ్ము	శ్రమమ్ము
327	శాకరీ	శాంకరీ
341	నిలు	నిను
345	సిద్ధిచు	సిద్ధించు
357	సుధాళికిణ	సుధాళిణ
359	జనద్దుఃఖ	జనుద్దుఃఖ
365	ఝాముడి	ఈముడి

పద్య సంఖ్య	తప్పు	ఒప్పు
368	దృశ్యము	దృశ్యమ్ము
370	మ్మునెఱి	మ్మున్నెఱి
398	అలఁది	అలఁతి
411	టతయున్	టంతయున్
424	విది	విడి
430	యుల్లే	యెల్లే
433	సుతులెంతో	సుతులెంతో
476	ప్రణీత	ప్రణిత
477	కొందలకె	కొందలకు
	ఱది	రది
483	వీదె	వీడ
499	ఈదు	ఈఁదు
520	క్షణంబదెల్ల	క్షణంబందెల్ల
521	శరమ్ము	శిరమ్ము
526	నిచ్చతో	నిచ్చతో
527	ఆధ్యాత్మక	ఆధ్యాత్మిక
530	సంజ	సంజ్ఞ
532	నిడునే	విడునే
533	దీరాయాస	దీర్ఘాయాస
539	లతనిని	లతనిన్
548	సూలమ్ము	స్థూలమ్ము
565	ఫలమ్మకై	ఫలమ్మలై
581	దొలు	డొలు
590	చెడ	బెడ
599	రట్టతి	రట్టడి
602	నెమ్మములకె	నెమ్మదులకే

సాధన గ్రంథ మండలి, తెనాలి.

స్థాపితము : 1945

కర్మ, భక్తి, జ్ఞాన, వైరాగ్య, నీతి, చారిత్రక ప్రబోధములైన ఉత్తమ ఆధ్యాత్మిక గ్రంథములు వెలువరించు సంస్థ.

చందా : మహారాజపోషకులు (శాశ్వతము) రు 116/- లు.
రాజపోషకులు ,, రు 58/- లు.
సభ్యులు (ప్రతి సంవత్సరము) రు 10/- లు.

ఈ మూడుతరగతులవారి పేర్లు ప్రతిగ్రంథమున ప్రకటించి గ్రంథములు ఉచితముగా పంపబడును. పోస్టుఖర్చులు మేమే భరింతుము. మండలిలో చందాదారులుగాచేరి మా కృషిని ప్రోత్సహింప ప్రార్థన.

1	భగవత్ప్రాప్తి-ఉపాయములు	0-4-0
2	నరసదాసు కీర్తనలు	0-10-0
3	హరినామమహిమశతకం	0-4-0
4	సప్తమహావ్రతములు	0-6-0
5	ఈశ్వరసాక్షాత్కారము	0-3-0
6	శ్రీ సీతారామశతకము	0-2-0
7	గీతాప్రతిభ	0-12-0
8	భాగవతకథ 1, 2, 3, 4, 5 భా. భా 1కి	2-0-0
	6, 7 భా. భా 1కి	2-8-0
9	శ్రీ త్రిపురాంతకేశ్వర శతకము	0-4-0
10	శ్రీ త్యాగరాజచరిత్ర	0-4-0
11	పరమసాధన	0-12-0
12	కాళహస్తీశ్వరశతకం	0-8-0
13	ఆశ్వినమాహాత్మ్యము	2-0-0
14	భారతీయతత్త్వశాస్త్రం	2-0-0
15	శ్రీరామపూజావిధానము	0-4-0
16	బదరీయాత్ర	1-0-0
17	కల్యాణకుంజము	1-4-0
18	సిద్ధాంతకల్పవల్లి	1-0-0
19	మానవధర్మము	1-0-0
20	అష్టాదశశ్లోకగీత	0-12-0
21	భక్తితత్త్వము	0-12-0
22	ముక్తిగీత	0-6-0
23	గురుశిష్యులు	1-0-0
24	సంకీర్తన మీమాంస	1-0-0
25	పరమార్థతత్త్వము	0-12-0
26	శ్రీ శుకుడు	0-12-0

27 శ్రీరామనామప్రభావము 0-6-0

28 హిందూకోడ్ బిల్లుసమీక్ష 1-0-0

29 రాధారహస్యము 1-4-0

30 జడభరతుడు 0-12-0

31 పద్మపురాణము
బ్రహ్మఖండము 1-0-0

32 ,, ఆదిమఖండము 1-8-0

33 ,, భూమిఖండము 2-0-0

34 మహాత్మాఉపాసనీబాబా 1-8-0

35 అర్థపంచకము 0-12-0

36 గోవిందదామోదర
స్తోత్రం 0-8-0

37 భక్తిరసాయనము 2-0-0

38 గీతాకదంబము 1 భా 1-4-0

39 ,, 2 భా 1-4-0

40 శంకరగ్రంథరత్నావళి 3-0-0

41 భారతీయదర్శనము 1-8-0

42 సుందరభారతయాత్ర (770 పైగా పేజీలు 280 చిత్రములు) 4-0-0

43 తులసీ-గోపూజ 0-3-0

44 ధ్యానపద్ధతి 0-8-0

45 ఉపన్యాసరామాయణం 0-4-0

46 శివతాండవము 1-0-0

47 శ్రీతులసీమహిమామృతం 1-8-0

48 శ్రీకనకదుర్గానందలహరి 0-4-0

49 భగవద్గీత (మూలం) 0-6-0

50 భగవన్నామసంకీర్తన 0-4-0

51 అష్టాదశశ్లోకగీత 0-2-0

52 నేపాలయాత్ర 1-4-0
(చిత్రములు-మ్యాపుతో)

53 శ్రీదేవీసూక్తపరమార్థం 0-12-0

54 భీమేశ్వరనుతి 0-8-0

55 నే నెవరు? 0-12-0

56 దేవపూజారహస్యము 1-12-0

57 శాస్త్రసాధనము 0-8-0

58 హరినామమహిమ 0-4-0

59 మహాసౌర మంత్రపాఠము
(సస్వరము, ఆంధ్రపద్య,ఆంగ్ల గద్యానువాదములతో) 0-12-0

షరా:- రు 1-0-0 కు లోపు వి.పి. లేదు. రు 5-0-0 లకు మించిన ఆర్డరుకు రు 1-0-0 కి రు 0-3-0 లు, రు 25-0-0 లకు మించిన ఆర్డరుకు రు 1-0-0 కు రు 0-4-0 లు కమీషను యివ్వబడును. రు 100/- లకు 33-0-0 లు కమీషను యివ్వబడును.